The real founder of the Muslim Empire in India was Muiz-ud-din Muhammad-bin-Sam, popularly known as Shihab-ud-Din, Muhammad Ghori, or Muhammad of Ghur. It is true that Muhammad bin Qasim was the first Muslim invader of India, but he failed to carve out a Muslim empire in India on account of his premature death. Mahammad of Ghazini also failed to set up a Muslim empire in India. Muhammad Ghori also failed to build up a Muslim empire in India.

After the fall of Ghazni Muhammad, Ala-ud-din Hussain was completely destroyed the city of Ghazni in 1155 A.D. He conquered Bemain, Turkistan, Jerun, Bast, Gharjistan, and Herat. He was succeeded by Saif-ud-din, who in turn was succeeded by Ghiyas-ud-din. He reclaimed Ghazni and entrusted it to his brother Muhammad Ghori.Ghori enjoyed complete independence in Ghazni until 1206 C.E . He carried out many

3. మంగోలులు క్వారజాన్ రాజైన అల్లావుద్దీన్ మహమ్మద్ రాజ్యాన్ని నాశనం చేసాడు. ఈ సమయంలో అల్లాఉద్దీన్ మహమ్మద్ కుమారుడు జలాలుద్దీన్ మంగబార్ని పారిపోయి ఇల్టుట్‌మిష్ శరణుకోరాడు. అయితే ఇల్టుట్‌మిష్ అతనికి ఆశ్రమివ్వలేదు. మంగోలులు భారత్‌పైకి రాకుండా ఇల్టుట్‌మిష్ తెలివిగా వ్యవహరించాడు. మంగబార్ని కబాచాను ఓడించిన సందర్భాన్ని అవకాశంగా తీసుకున్న ఇల్టుట్‌మిష్ సుల్తాన్, ఉబిల నుంచి కబాచాను తరిమివేసి ఢిల్లీలో వాటిని కలిపివేసాడు. బెంగాల్ పాలకుడు బల్కా ఖిల్జీ కూడా తిరుగుబాటు చేసాడు. ఇతనిని కూడా ఇల్టుట్‌మిస్ అణచివేసాడు. దానితో బెంగాల్, బీహారులు ఢిల్లీ సుల్తానుల పాలన కిందకు వచ్చాయి. రాజపుత్రులపై దాడిచేశాడు.

అతడు మరణించేనాటికి ఢిల్లీ రాజ్యాధికారాన్ని సుస్థిరపచడంలో దాదాపు విజయుడయ్యాడని చెప్పవచ్చు. కుతుబుద్దీన్ చేయవలసిన పనులన్నీ పూర్తి చేయగలిగాడు. మంగోలులల దండయాత్రల నుంచి బాల్యదశలో ఉన్న ఢిల్లీ రాజ్యాన్ని తన తెలివితేటలతో కాపాడాడు. ఇతని అధికారాన్ని ఖలీఫా గుర్తించడం జరిగింది. విశ్వాసపాత్రుడైన సైనికాధికారిగా ఖలీఫా నుంచి బిరుదు పొందాడు. అందుచేతనే ఇతనిని ఢిల్లీ సల్తనత్ నిజమైన స్థాపకుడని అంటారు. ఇతడు సంప్రదాయ ముస్లిం. కుతుబ్‌మీనార్‌ను పూర్తిచేసాడు. ఇతడు 'నసీర్ అమీర్ ఉల్ మొమ్మిన్' (విశ్వసనీయుని ఉపనాయకుడు) బిరుదు పొందాడు. రాజ్యాన్ని ' ఇక్తాలు'గా (సైనిక రాష్ట్రాలుగా) విభజించాడు. వాటికి 'ముక్తి'లు అనే పాలకులను నియమించాడు. టంకా (వెండినాణెం), జిటాల్ అనే రాగినాణెం ముద్రించాడు. తన నాణెలపై ఖలీఫా పేరునుఅరబ్బీ భాషలో ముద్రించాడు. ఇతడు ధర్మగంటను నెలకొల్పి పాలనచేశాడని 'ఇబన్ బటూట' పేర్కొన్నాడు. కుతుబ్‌మీనార్ నిర్మాణాన్ని బాగ్దాద్‌లోని 'క్వాజా కుతుబుద్దీన్' అనే మతగురువు పేరున నిర్మించి పూర్తిచేశాడు.

**రజియా సుల్తానా :** ( సా.శ. 1236-1240) భారతదేశాన్ని పరిపాలించిన తొలి మహిళా పరిపాలకురాలు రజియా సుల్తానా. ఈమె ఇల్టుట్‌మిష్ కుమార్తె. ఆమెకున్న అర్హతలను బట్టి తన తరువాత ఢిల్లీ సింహాసనానికి వారసురాలిగా ప్రకటించాడు. అయితే ఢిల్లీ సర్దారులు స్త్రీగా ఈమె వారసత్వాన్ని ఆమోదించలేదు. వారు ఇల్టుట్‌మిష్ కుమారుడు రుక్నుద్దీన్ షా ఫిరోజ్‌షాను పాలకునిగా ప్రకటించారు. అయితే అతనికి పాలన మీద ఆసక్తి లేదు. అతని తల్లి షాతుర్కన్ మహాక్రూరురాలు. అధికారమంతా చేతిలో పెట్టుకొని ఇష్టానుసారం పాలించసాగింది. ఆమె పరిపాలనా లోపాల కారణంగా తిరుగుబాట్లు చెలరేగాయి. ఈ పరిస్థితులను ఆసరాగా తీసుకొని తిరుగుబాటుదారులతో చేతులు కలిపిన రజియా షాటర్కన్, ఫిరోజ్‌షాలను తొలగించి సింహాసనం ఆక్రమించింది. ఢిల్లీ సింహాసనం అధిష్టించిన మొట్టమొదటి స్త్రీ రజియా సుల్తానా.

**రజియా తన అధికార సుస్థిరత కొరకు తీసుకున్న చర్యలు :**

1. మొదటగా వజీర్ జునాయిడి కుట్రల నుండి విముక్తి పొందుటకు అతనిని పదవి నుంచి తొలగించింది.

2. రెండవ ప్రమాదకరమైన శత్రువు చిహల్‌గని. దీనిలో 40 మంది మతపెద్దలు ఉంటారు. సాధారణంగా వీరే మతవిధానాలు నిర్ణయిస్తారు. ఈ చిహల్‌గని ఈమెను రాణిగా గుర్తించలేదు. చిహల్‌గని ప్రాబల్యం తగ్గించడానికి ఆమె ఉన్నత పదవులలో తురుష్కేతరులను నియమించింది. గుర్రాలశాఖ యజమానియైన జమాలుద్దీన్ యాకూబ్‌ను అమీర్-ఇ-అఖార్' (అశ్వశాలాధిపతి)గా నియమించింది. దీనితో చిహల్‌గనికి యాకుబ్ అధికారాలపై తీవ్రస్పర్థ మొదలైంది. యాకుబ్ అబిసీనియాకు చెందిన నీగ్రో జాతీయుడు.



Razia Sultana

Source: https://learn.culturalindia.net/razia-sultana.html

**అల్తూనియా, ఐతిజిన్ తిరుగుబాట్లు :-** భటిండాలో మాలిక్ అల్తూనియా తిరుగుబాటు చేసాడు. ఈ తిరుగుబాటు అణచడానికి వెళ్లిన రజియా సైన్యం చావు దెబ్బతింది. యాకుబ్ యుద్ధంలో మరణించాడు. రజియా బందీగా చిక్కింది. అల్తూనియా ఇల్టుట్‌మిష్ మూడవ కుమారుడైన మెయినుద్దీన్ బెహ్రామ్‌ను ఢిల్లీపై కూర్చుండపెట్టాడు. అయితే అల్తూనియా కంటే ఐతిజిక్‌కు బెహ్రాం ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈలోపు రజియా అల్తూనియాను వివాహమాడి బెహ్రాంపై దండెత్తింది. అయితే బెహ్రాం సైన్యాలు అల్తూనియా, రజియాలను ఓడించాయి. రజియా, అల్తూనియాలు భటిండాకు తిరిగి వెళ్ళిపోయారు. కానీ చివరికి తియావాల్ వద్ద 1240లో వీరిరువురిని దొంగలు హతమార్చారు. రజియా మంచి ధైర్యసాహసాలు కలది. ఢిల్లీపై చాలా కొద్ది కాలమే పాలించినప్పటికీ ఢిల్లీ సుల్తానుల ప్రతిష్టను ఇనుమడింపజేసింది. చిహల్‌గనిని అణచివేసే ప్రయత్నం చేసింది. కేవలం స్త్రీ అనే కారణంగా ఈమెను పాలనలో కొనసాగనివ్వలేదు. రజియా సుల్తానా గొప్పరాణి, తెలివిగల స్త్రీ, విద్యావంతులరు పోషించి, న్యాయంగా పాలించింది. ధైర్యసాహసాలు, రాజుకు ఉండాల్సిన అర్హతలు రజియాకు ఉన్నాయని 'మిన్‌హజ్ ఉస్‌సిరాజ్' వంటి చరిత్రకారులు వ్యాఖ్యానించారు. ఈమె పురుషవేషం ధరించి యుద్ధాల్లో పాల్గనింది.

invasions of India only as his brother's associate and opened the way for the establishment of the Delhi Sultanate.

## 1.11 India's Political Situation during the Ghori Invasion:

The political situation in India on the eve of Muhmmud Ghori's invasion was that the country was divided into many small kingdoms that were engaged in mutual jealousy and conflict. We can divide the states of the time into the following three parts:

- ✓ Muslim Kingdom
- ✓ Rajput Kingdoms
- ✓ States of South India

**Muslim Kingdom:** The Gaznavids were ruling over Punjab, and their capital was Lahore. Multan was ruled by Ismailiya, and Sind was under the Sumras.

**Rajput Kingdoms:** Include the Chauhans of Delhi and Ajmer, as well as the Chalukyas of Gujarat and Kathiawad. Kanauj ruled by Gahadwalas or Rathors, Bundelkhand ruled by Chandelas, Pala Kingdom of North Bengal (Modern Bihar), and Bengal ruled by Senas., etc.

**South India:** Devagiri ruled the Yadavas, the Kakatiyas in Warangal, and the Hoyasalas in Dwarasamudra, the Cheras in Kerala, and the Pandyas in Madura during Muhammad Ghori's invasions. All the kingdoms of the south were mutually jealous of each other.

## 1.12 Muhammad Ghori's Invasion of India

Ghori Muhammad carried out many invasions of India only as his brother's associate and opened the way for the establishment of the Delhi Sultanate. His aim was to spread Islam in India and establish Muslim rule in that country.

### Invasions of Ghori:

1. In 1175 C.E , the first invasion by Muhamamd Ghori was against Multan. He captured Multan, appointed an orthodox governor, and then he marched to Uch in Upper Sindh.
2. Multan and Uch were occupied. In 1182 C.E , he conquered the lower Sindh and forced its ruler to submit.

సుల్తానా రజియా తరువాత 1240-66 మధ్య బహరాంషా, మసూద్‌షా, నాసిర్ ఉద్దిన్ మహమ్మద్ ఢిల్లీని పాలించారు. బహరాంషా కాలంలో 'మంగూ' నాయకత్వంలో మంగోళులు దండెత్తారు. నాసిరుద్దీన్ 'మివాటీలు' అనే దారిదోపిడి దొంగలను అణచాడు.

**బాల్బన్ :** ( సా.శ. 1266-1286) బాల్బన్ ఢిల్లీ సుల్తానుగా సింహాసనానికి రావడం ఢిల్లీ పాలనలో నూతన శకారంభమని చెప్పవచ్చు. బానిస వంశపాలకులలో ఇతడు గొప్పవాడు. ఢిల్లీ సుల్తానుగా మొత్తం 40 సం॥లు పనిచేసాడు. ఇతని పాలనలో ప్రజలకు శాంతిభద్రతలు లభించాయి.

బహుద్దీన్ అసలు పేరు. మంగోలులకు బందీగా చిక్కి బస్రాలో జమాలుద్దీన్‌కు బానిసగా అమ్మివేయబడ్డాడు. తరువాత ఇతనిని ఇల్టుట్‌మిష్ కొన్నాడు. ఇల్టుట్‌మిష్ ఇతని ప్రతిభను గమనించి వ్యక్తిగత కాపలాదారునిగా నియమించుకున్నాడు. తరువాత కుమార్తెనిచ్చి వివాహం కూడా చేసాడు. తరువాత బాల్బన్ చిహల్‌గని సభ్యుడయ్యాడు. తరువాత బహరాంషా నసీరుద్దీన్ మహమ్మద్‌ను ఢిల్లీ సంపాదకునిగా ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. నసీరుద్దీన్‌ను వజీరుగా (ప్రధానిగా) నియమించబడ్డాడు. నసీరుద్దీన్ మరణానంతరం ఢిల్లీకి పాలకునిగా ప్రకటించుకున్నాడు. అంటే బాల్బన్ 20 సం॥లు వజీర్‌గాను, 20 సం॥లు పాలకునిగాను పనిచేసాడు. సింహాసనం అధిష్టించిన తరువాత 'ఘియాస్‌ఉద్దీన్' అనే బిరుదుపొందాడు.

**బాల్బన్ సుల్తానుగా ఎదుర్కొన్న సమస్యలు :**

1. చిహల్‌గని స్వార్థపూరితమై సుల్తానుగా బాల్బన్‌ను వ్యతిరేకించింది. సర్దారుల్లో సుల్తాన్‌పట్ల గౌరవం క్షీణించింది.

2. తిరిగి భారత్‌పై మంగోలుల దాడులు ప్రారంభమయ్యాయి. ధనాగారం ఖాళీ అయింది. రాష్ట్రపాలకులు స్వతంత్రులయ్యారు.

3. దేశమంతా చాలా తిరుగుబాట్లు చెలరేగాయి.

**సుల్తానుగా బాల్బన్ చర్యలు :**

మొదట చిహల్‌గనిని అణచివేసాడు. తురుష్క యువకులను ఉన్నత పదవులలో నియమించాడు. వీరిని చిహల్‌గనికి ప్రత్యామ్నాయంగా చేసాడు. చిహల్‌గని సభ్యులపై నేరారోపణలు చేసి అతిక్రూరంగా వారిని చంపించాడు. న్యాయవ్యవస్థలో నిష్పక్షపాతంగా వ్యవహరించాడు. బెంగాల్ తిరుగుబాటుకు కారణమైన టుగ్రిల్‌ఖాన్‌ను చంపించాడు.

**పాలనాపరమైన చర్యలు :**

పరిపాలనలో అవకతవకలను సహించలేదు. గూఢాచారులను నియమించి అవినీతిపరులను శిక్షించాడు. ఉద్యోగులు లంచగొండులు కాకుండుటకు అధిక మొత్తంలో జీతాలు ఏర్పాటుచేసాడు. విధులు సక్రమంగా నిర్వహించని ఉద్యోగులను, గూఢాచారులను కూడా కఠినంగా శిక్షించాడు. 'మియోలనే' దారిదోపిడీ దొంగలను అణచాడు.

**సైనిక శక్తి :-** బాల్బన్ సైన్యాన్ని పటిష్ట పరిచాడు. ప్రత్యేక సైనిక మంత్రిని నియమించాడు. కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకున్నాడు. వీటితో తన రాజ్యపరిపాలనను విజయవంతం చేసుకున్నాడు.

**పెరిగిన రాజరికం ప్రతిష్ట :**

బాల్బన్ రాజరికం యొక్క ప్రతిష్టను పెంచాడు. రాజరికం దైవదత్తాధికారమని నమ్మాడు. తనను తాను 'జిల్లి అల్లా'గా ప్రకటించుకున్నాడు. అనగా భగవంతుని నీడు. బాల్బన్ నిరంకుశ విధానాన్ని విశ్వసించాడు.



**Ghiyasuddin Balban**

*Source: https://www.quora.com/Who-is-balban*

తురుష్క ఇతిహాస నాయకుడు అఫ్రసియాబ్‌ను ఆదర్శంగా తీసుకొని రాజరిక ప్రతిష్టను ఇనుమడింపజేసాడు. రాజు పాదాలు ముద్దు పెట్టుకొనుట (పైబోస్), సాష్టాంగ దండప్రమాణం (సజ్దా) వంటి పర్షియన్ ఆచారాలను దర్బారులో ప్రవేశపెట్టాడు. నౌరజ్ పండుగ ఉత్సవాలు నిర్వహించాడు. దర్బారులో రాజదుస్తుల్లోనే కనిపించేవాడు. నవ్వడం, దు:ఖించడం మానివేసాడు. ఎవరిని తన దర్బారులో నవ్వనివ్వలేదు. తన అధికారులతో తప్ప ప్రైవేటు వ్యక్తులతో మాట్లాడలేదు. హీనవర్గాల వారిని అసహ్యించుకోవడమే కాక, వారిని ఉన్నత పదవులలో నియమించలేదు. మత్తు పానీయాలు, జూదాలు మానివేసాడు. అంతేకాక వీటిని దేశమంతా నిషేధించాడు. పారశీక సాంప్రదాయాలు పాటించాడు. ఇతని పాలన సగం సివిల్, సగం సైనికపాలన అని ఈశ్వరీప్రసాద్ వ్యాఖ్యానించాడు.

3. Anhilwada in Gujarat was attacked, but its ruler, Bhima II, brutally drove the Ghori away. Ghori did not expect Gujarat to give such a response. According to Prof. Habibullah, Muhammad Ghori was lucky to escape with his beaten army.

4. With this, Ghori felt that Gujarat was not the right way to enter India, and to conquer India through Sindh and Multan, he chose Punjab. He attacked and captured Punjab and Peshawar in 1179 AD.

5. In 1181 C.E , he proceeded against Khusru Malik, but Khusru sent costly gifts and his own son as a hostage.

6. In 1185 C.E Ghori attacked Punjab again and plundered; he also captured Sialkot fort and garrisoned it with his own troops. Khusrau entered into an alliance with the Khokhars. Khusrau besieged Sialkot but did not succeed. Ghori attacked Punjab again in 1186 C.E and besieged the Fort of Lahore, imprisoning its ruler Khusrau. With this, he established his authority over the Punjab and established the flexibility to penetrate into India.

## 1.13 First Battle of Tarain (1191):

Muhammad Ghori had become the master of the Punjab, Multan, and Sindh. The Bathinda defeat drew a response from the Delhi army. Prithviraj Chauhan gathered his allies and led his army against Mohammed Ghori. In the wake of a series of attacks by Ghori, Prithviraj Chauhan, the ruler of Ajmer, formed a confederation of Rajput kingdoms to counter Gori. However, due to the looming danger of Ghori, the ruler of Kanauj Jayachandra, Lakshmana Sena, the ruler of Bengal, and Bhima II, the ruler of Anhilvada, cooperated with Prithviraj. But Ghori first occupied the fort of Bhatinda in Punjab. Later in 1191, Ghori attacked Prithviraj Chauhan's armies. The battle took place in a village called Tarain, a village 14 miles away from Thaneswar. Therefore, it was called the first Tarain war, and another name for this war was the Thaneswar war in the history of India. Ghori was severely wounded, and he was about to fall off his horse. A Khilji soldier, however, assisted and carried him off the battlefield. Bhatinda was also reoccupied by the Chauhans. Ghori went back to Ghazni.

## 1.14 Second Battle of Tarain (1192)

Minhas-Us-Siraj has given the account of the second battle of Tarain: "Next year the sultan assembled another army and advanced to Hindustan, to avenge his defeat." The defeat in Ghori intensified the vengeance. In the meantime, the federation was broken up by fellow Rajput kings who were jealous of Prithviraj, who had won the Battle of Tarain-I. Knowing this, Ghori attacked Ajmer again in 1192.

**తిరుగుబాట్ల అణచివేత :** బాల్బన్ కొత్తగా యుద్ధాలు చేసి జయించిన భూభాగాలు లేవు గాని అంతర్గత తిరుగుబాట్లను క్రూరంగా అణచివేసాడు. శాంతిభద్రతల పరిరక్షణకు విశేష ప్రాధాన్యతనిచ్చాడు. ఢిల్లీతో పాటు ఔద్, దోబ్ ప్రాంతాలలోని దొంగల బెడదను, దోపిడీగాళ్ళను క్రూరంగా అణచివేసాడు. ఢిల్లీలోని దొంగలను అణిచేపనిలో బాల్బన్ ఉండగా రోహిల్‌కండ్‌లో తిరుబాటు జరిగింది. అక్కడి హిందూ తిరుగుబాటుదారులను క్రూరంగా అణచివేసాడు. బెంగాల్ గవర్నర్ టుగ్రిల్‌ఖాన్ తిరుగుబాటు చేసి స్వతంత్ర్యాన్ని ప్రకటించుకుని తన పేరు మీదుగా నాణాలు కూడా విడుదల చేసాడు. దీనిని అణచడానికి బాల్బన్ చేసిన ప్రయత్నాలు మొదల విఫలమయ్యాయి. రెండవ సారి తానే స్వయంగా తన రెండవ కుమారుడు బుగ్రాఖాన్ సహాయంతో 2 లక్షల సైన్యం తీసుకొని బెంగాల్‌పై దండెత్తాడు. టుగ్రిల్‌ఖాన్ భయపడి పారిపోగా వెంటాడి పట్టుకుని గంగానదిలోకి త్రోసి చంపాడు. బెంగాల్‌కు బుగ్రాఖాన్‌ను గవర్నర్ గా బాల్బన్ నియమించాడు. ఇమాద్ ఉల్ ముల్క్‌ను సైనిక పర్యవేక్షణాధికారిగా నియమించాడు.

**మంగోలుల దండయాత్రలు :** మంగోలుల దండయాత్రలను ఎదుర్కోవడానికి బాల్బన్ చాలా చర్యలు తీసుకున్నాడు. మంగోలుల దాడి నుంచి ఇల్టుట్‌మిష్ కాలం నాటి నుంచి ఆందోళన ఉంది. అందుకుగాను బాల్బన్ సమర్థులైన వారిని సైన్యంలోకి తీసుకుని వారిని సరిహద్దు ప్రాంతంలో గస్తీ ఏర్పాటు చేసాడు. సరిహద్దు కోటలను పటిష్టం చేసాడు. కొత్తకోటలను నిర్మించాడు. వాయువ్య రాష్ట్రాన్ని రెండుగా విభజించి ఇద్దరు గవర్నర్లను నియమించి పటిష్టమైన సైన్యం వారి వద్ద ఉంచాడు. ముల్తాన్, సుమన్‌లలో తన పెద్దకుమారుడు మహమ్మద్‌ను, రెండవ కుమారుడు బుగ్రాఖాన్‌లను నియమించాడు. చాలా వరకు మంగోలులకు అడ్డుపడి భారత్‌వైపు వారిని రాకుండా చేయగలిగాడు. కానీ 1286లో జరిగిన మంగోలుల దండయాత్రలో తన పెద్దకుమారుడు మహమ్మద్ మరణించాడు. ఇది బాల్బన్‌ను చాలా కలవరపరిచింది. ఈ దిగులుతోనే 1286లో బాల్బన్ మరణించాడు.

**బాల్బన్ ఘనత :** లేన్‌పూల్ చరిత్రకారుడు ' ఒక సామాన్య బానిస జీవితం నుంచి హిందుస్తాన్‌కు సుల్తాన్ అయ్యాడని' వ్యాఖ్యానించాడు. బాల్బన్ కవిపో షకుడు. ఇతని ఆస్థానంలో అమీర్ ఖుస్రూ, అమీర్ హసన్ లాంటి కవులున్నారు. ప్రతి రోజూ ఇటువంటి పండితుల సరసన కూర్చుని బాల్బన్ భోజనం చేసేవాడని ప్రతీతి.

బాల్బన్ 40 సంవత్సరాలు దేశాన్ని పాలించినప్పటికీ, జీవితమంతా పోరాటమేనని చెప్పాలి. అయితే రాజరిక ప్రతిష్టను పెంచాడు. చిహల్‌గనిని అణచివేసాడు. ఢిల్లీ సింహాసనాన్ని స్థిరపరిచాడు. భవిష్యత్తులో ఒక మహా సామ్రాజ్యాన్ని ఏర్పరచడానికి అల్లాఉద్దీన్ ఖిల్జీకి సానుకూల పరిస్థితులు కల్పించాడని చెప్పవచ్చు. తన తరువాత ఢిల్లీ సింహాసనాన్ని మొదట బుగ్రాఖాన్‌ను బాల్బన్ ప్రకటించాడు. కానీ అతడు ఈ ప్రతిపాదన అంగీకరించలేదు. తరువాత పెద్ద కుమారుడు మహమ్మద్ కుమారుడైన కైకుస్రూను వారసునిగా ప్రకటించాడు. అయితే బాల్బన్ తరువాత కైకుస్రూ, కైకుబాద్, షామ్సుద్దీన్ కైమార్స్‌లు మూడు సంవత్సరాలు ఢిల్లీని పాలించారు. చివరికి కైకుబాద్‌ను 1290లో ఖిల్జీల నాయకుడైన జలాలుద్దీన్ ఫిరోజ్‌ఖిల్జి హత్య చేసి ఢిల్లీ సింహాసనాన్ని ఆక్రమించాడు.

## ఖిల్జి వంశం ( సా.శ. 1290 –1320) :

**1. జలాలుద్దీన్ ఫిరోజ్‌షా ఖిల్జి :** ( సా.శ. 1290–96) బానిస వంశం అంతమైన తరువాత జలాలుద్దీన్ ఫిరోజ్‌షా ఖిల్జి సా.శ. 1290లో ఢిల్లీ సింహాసనం అధిష్టించుటతో ఖిల్జీల పాలన ప్రారంభమైంది. ఆఫ్ఘనిస్తాన్‌లోని హెూలోమండ్ ప్రాంతం ఖిల్జీ ప్రాంతమని నాటి రచయిత ఫకృద్దీన్ వ్రాసాడు. ఈ ప్రాంతానికి చెందిన వారగుట చేత వీరికి ఆ పేరు వచ్చిందని అభిప్రాయపడుతున్నారు. బ్రతుకుతెరువు కోసం ఆఫ్ఘనిస్తాన్ నుంచి వలస వచ్చిన ఖిల్జీ కుటుంబం బాల్బన్ కొలువులో చేరి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర గవర్నరుగా నియమించబడ్డాడు. అప్పటికీ ఫిరోజ్‌షా వృద్ధుడు. 70 సంవత్సరాల వయసులో 1290లో పట్టాభిషేకం కిలోకారి కోటలో చేసుకున్నాడు. ఇతడు ఉదారవాది. రాజ్య విస్తరణ జోలికి పోకుండా శాంతిభద్రతలు కాపాడాలనుకున్నాడు. ఇతని దగ్గర సమర్థులైన అధికారులు మాలిక్ ఫకృద్దీన్, సిరాజుద్దీన్ వంటి వారున్నారు. ఇతనికి బ్యాజాఖతీర్ వజీర్‌గా పనిచేసాడు. 1290లో జలాలుద్దీన్‌పై కారా రాష్ట్ర గవర్నరు తిరుగుబాటు చేసాడు. ఫిరోజ్‌షా అతనిని అణచివేసి కారా రాష్ట్రానికి అల్లాఉద్దీన్ ఖిల్జీని గవర్నరుగా చేసాడు. 1292లో మంగోలులు దాడిచేయగా ఫిరోజ్ వారిని తరిమివేసాడు. మంగోలుల దండయాత్రలో ఫిరోజ్‌షాకు పట్టుబడినవారి చేత ఇస్లాం స్వీకరింపచేసాడు. వీరినే నయా ముస్లిమ్‌లుగా పిలుస్తారు. వీరి నాయకడుఉ ఉలుగ్‌కు తన కుమార్తెనిచ్చి వివాహం చేసాడు. 'థగ్గులు' అనే దారిదోపిడి దొంగలను బంధించి బెంగాల్‌లో విడచిపెట్టాడు. సిద్ధిమౌళా అనే అతన్ని సుల్తాన్‌కు వ్యతిరేకంగా కుట్రపన్నుతున్నాడని అతన్ని ఏనుగుల చేత త్రొక్కించి చంపాడు. ఫిరోజ్‌షా ఖిల్జీ కాలంలో ఢిల్లీ సైన్యాలు చారిత్రాత్మకమైన విజయాలు సాధించాయని చెప్పాలి. వాటిలో బిల్సా, దేవగిరి దాడులు ముఖ్యమైనవి. వీటిని నిర్వహించిన కారా రాష్ట్ర గవర్నరు అల్లాఉద్దీన్ ఖిల్జీ పేరు రాజ్యమంతా ప్రచారం పొందింది. దేవగిరిపై అల్లాఉద్దీన్ విజయాన్ని అభినందిస్తూ ఎదురు వెళ్లగా పథకం ప్రకారం ఫిరోజ్‌షా ఖిల్జీని అల్లాఉద్దీన్ హత్యచేసాడు. తనను ఢిల్లీకి సుల్తానుగా ప్రకటించుకున్నాడు. జలాలుద్దీన్‌ను 'దయాగుణాల' రాజుగా ఎస్.ఆర్. శర్మ వర్ణించాడు.

Prithvi Raj Chauhan



Source: https://www.amarujala.com/photo-gallery/bizarre-news/facts-of-prithviraj-chauhan-samrat-prithviraj-chauhan-know-his-history-death-love-story

The two armies again clashed at Tarain. This is known as the Second Battle of Tarain. In this battle, Prithviraj was defeated. Delhi and Ajmer were occupied by Ghori. Qutub-ud-din Aibak was appointed as his representative in Delhi. Ajmer was handed over to Prithviraj's son, Govindaraju, who collected the taxes. In 1195-96, Ghori occupied Bayana and Gwalior. In 1205, he attacked the "Khokhors" and enslaved them.

According to Minhas-us-Siraj, Prithvi Raj was captured and sent to hell. According to Hassan Nizami, Prithviraj was taken to Ajmer and later put to death as he was found guilty of treason. According to Chand Bardai, Prithvi Raj was taken to Ghazni and executed there. K.A. Nizami says "Tarain was a major disaster for Rajputs."

## 1.15 Battle of Chandwara: (1194)

Ghori marched against the largest territory of Kanauj in 1194 C.E the ruler of Kanauj was Jai Chandra. In this war, the slaughter of the Hindus was immense. Jai Chadra was struck in the eye by a fatal arrow, and he fell dead from the elephant. The Rajputs were demoralized, and they ran away from the battle field. Asni fort was captured and plundered, and then Ghori moved to Banaras, where a few temples were destroyed. Ghori rode 14,000 camels to Ghazni with treasure. According to R.S. Sharma, "***the fall of Jai Chnadra of Chandawar made Muhammad the master of the political as well as the religious capitals of Hindustan, Kanauj, and Banaras.***" After a few years, Gahadwaras reoccupied Kanauj.

## 1.16 Other Invasions:

- In 1195-96, Muhammad Ghori invaded India and defeated the Jadon Bhatti Rajputs. He also advanced to Bihar and occupied a portion of it. Over the next few years, Ghori was busy fighting the Turks in central Asia. In his absence, Qutub-ud-din Aibak his representative attacked Ajmer and Anhilwara. Raja Bhima Deva was defeated.
- In 1197-98 AD, Aibak conquered Badaun from a Rastrakuta Rajput. He also reoccupied Banaras, Chandwara, and Kanauj.
- In 1202-03 AD, Aibak invaded Kalinjar, which was the military capital of Paramardi deva, the Chandela Ruler of Bundelkhand. Finally, the water supply was cut off to the fort. Thus Kalinjar, Mahoba, and Khajuraho were occupied.

**అల్లాఉద్దీన్ ఖిల్జీ :** సా.శ. 1296-1316) మధ్యయుగ భారతదేశ చరిత్రలో గొప్పవానిగా అల్లాఉద్దీన్ ఖిల్జీని చెప్పవచ్చు. గొప్ప యోధుడు, సమర్థుడైన పాలకుడు, తెలివిగలవాడు. ఢిల్లీ సుల్తానులకు మంచి పాలనా విధానమును అందించినవాడు. ఇతడు ఢిల్లీ చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభించాడు. ఢిల్లీ సార్వభౌమాధికారాన్ని ఉత్తరం నుంచి దక్షిణానికి విస్తరించాడు.

అలెగ్జాండరు వలె ప్రపంచ విజేత కావాలనే కోరిక గలవాడు. తనపై ఉలేమాల ఆధిపత్యం లేకుండా చేయాలని తలంచాడు. ఇతనికి ఖాజీ ఉల్‌ముల్క్ సహాయకారిగా ఉన్నాడు. అతని పర్యవేక్షణలో దేశీయ, విదేశాంగ విధానాలు నిర్వహించాడు. ఘనవిజయాలు సాధించాడు. ఉల్లుఖాన్, నస్రత్‌ఖాన్, అల్తాఫ్‌ఖాన్, జాఫర్‌ఖాన్, మాలిక్-ఉల్-ముల్క్, మాలిక్ ఫకృద్దీన్, మాలిక్ అల్‌గారి వంటి సమర్థులైన సైన్యాధికారులు అతని చేతిలో ఉన్నారు. అల్లాఉద్దీన్ మతాన్ని రాజకీయాల నుంచి వేరు చేయాలనుకున్నాడు. హిందువులను కఠినంగా శిక్షించాడు. పన్నుల భారాన్ని పెంచాడు. రాజు దైవంశ సంభూతుడని నమ్మాడు. సుల్తాన్ న్యాయమూర్తి అని, భగవంతుని ప్రతినిధియని విశ్వసించాడు. 'రెండ అలెగ్జాండర్' అని బిరుదు వహించాడు. ఇతడు నిరంకుశవాది. అల్లాఉద్దీన్ ఖిల్జీ జలాలుద్దీన్ కుటుంబాన్ని అంతమొందించాడు. జలాలుద్దీన్ భార్య మాలిక్ జహన్‌ని ఖైదుచేయగా, ఆమె కుమారులు ఇబ్రహీం, అర్కలీని గ్రుడ్డివారిగా చేశాడు. వ్యతిరేకులైనవారిని శిక్షించాడు. సర్దారులు, అమీరులను తొలగించాడు అని జియాఉద్దీన్ బరౌని పేర్కొన్నాడు.

ఒక నూతన మతాన్ని స్థాపించి ఖ్యాతి పొందాలని ఆశించాడు. తన పేరు శాశ్వతంగా నిలవడానికి ఏదైనా మహత్తర కార్యం చేయాలని కాంక్షించాడు. ఖాజీ ఉల్ ముల్క్ అతనికి భారతదేశాన్ని జయించమని సలహా ఇచ్చాడు. ఉలేమాలను అనుసరించాడు. ఇస్లాం రక్షకుడిగా పేరుపొందాడు. ఇతడు యామిన్ ఉల్ ఖిలాఫత్ నాసిర్, అమీర్ ఉల్ మూమ్నాని, సికిందర్ -ఇ- సని (రెండ అలెగ్జాండర్) అనే బిరుదులు పొందాడు.

**అల్లాఉద్దీన్ సైనిక విజయాలు :-** అల్లావుద్దీన్ తన సామ్రాజ్య కాంక్షను నెరవేర్చుకోవడానికి అనేక యుద్ధాలు చేశాడు. ఇతని దండయాత్రలను రెండు భాగాలుగా విడదీయవచ్చు.

## 1) ఉత్తర భారతదేశ దండయాత్రలు

**గుజరాత్‌పై దండయాత్ర ( సా.శ. 1297) :** సా.శ. 1297లో అల్లావుద్దీన్ తన సేనానులైన ఉల్లుఖాన్, నస్రత్‌ఖాన్‌లను గుజరాత్‌పైకి పంపాడు. గుజరాత్ పాలకుడు వాఘేల కర్ణదేవుడు. ఈ యుద్ధంలో కర్ణదేవుడు ఓడిపోయాడు. కర్ణదేవుడి భార్య కమలాదేవిని, సంపదను అల్లాఉద్దీన్ ఖిల్జీకి అప్పగించాయి. కమలాదేవిని అల్లాఉద్దీన్ భార్యగా చేసుకున్నాడు. కర్ణదేవుడు, అతని కుమార్తె దేవలదేవి పారిపోయి దేవగిరిలో ఆశ్రయం పొందారు. గుజరాత్ ఆక్రమణ తరువాత ఖిల్జీ సైన్యాలు సోమనాథ్ ఆలయాన్ని దోచుకొని ఢిల్లీకి తిరిగి వెళ్లాయి. ఈ దండయాత్రలో మాలిక్ కపూర్ అనే బానిసను కాంబే మార్కెట్టులో నస్రత్‌ఖాన్ కొనుగోలు చేసి తన యజమానికి బహుమానంగా ఇచ్చాడు. మాలిక్ కపూర్ గొప్ప యోధుడిగా ఎదిగి తరువాత కాలంలో అల్లాఉద్దీన్ ఖిల్జీ తరపున అనేక యుద్ధాలు చేసాడు.

**రణతంబోర్‌పై దండయాత్ర :** ( సా.శ. 1299-1301) రణతంబోర్ పాలకుడు రాజపుత్రుడు హంవీరదేవుడు. సా.శ. 1298 అల్లాఉద్దీన్ సేనానులు ఉల్లూఖాన్, నస్రత్‌ఖాన్‌లు రణతంబోర్‌పై యుద్ధం చేశాడు. అయితే హంవీరదేవుడు వీరి సైన్యాలను బలంగానే ఎదిరించాడు. సంవత్సరం పాటు ఖిల్జీ సైన్యాలు రణతంబోర్ కోటను ఛేదించలేకపోయాయి. అయితే హంవీరదేవుని సేనాని రణమల్లుని ధనంతో లంగదీసుకొని ఈ యుద్ధంలో ఖిల్జీ సైన్యాలు విజయం పొందాయి. అయితే ఈ యద్ధంలో ఖిల్జీ సేనాని నస్రత్‌ఖాన్, రణతంబోర్ పాలకుడు హంవీరదేవుడు ఇరువురు మరణించారు. గుజరాత్‌లో జరిగిన పరాభవం చూచిన రణతంబోర్ రాజపుత్ర స్త్రీలు ఖిల్జీ సైన్యాలకు చిక్కకుండా జోహార్‌కు పాల్పడ్డారు.

**చిత్తోడ్‌పై దండయాత్ర :** (మేవార్, సా.శ. 1303) సా.శ. 1303లో అల్లాఉద్దీన్ సైన్యాలు రాజపుత్ర రాజ్యాలలో బలమైన చిత్తోడ్‌పై దాడులు నిర్వహించాయి. చిత్తోడ్ పాలకుడు రాణారతన్‌సింగ్ ఏడు నెలలపాటు కోటను శత్రువుల బారి నుండి కాపాడాడు. చివరికి ఖిల్జీ సైన్యాలు 1303 ఆగస్టులో చిత్తోడ్‌ను ఆక్రమించుకున్నాయి. రాణారతన్‌సింగ్ మరణించాడు. అతని భార్య రాణిపద్మిని అతిలోకసుందరిగా పేరుగాంచింది. ఆమెపై మోజు పెంచుకున్న ఖిల్జీ ఆమెను ఎత్తుకుపోతాడనే భయంతో అంత:పుర స్త్రీలతో కలిసి రాణి పద్మిని జోహార్ నిర్వహించి ప్రాణత్యాగం చేసింది. చిత్తోడ్‌ను ఖిల్జీ ఆక్రమించుకుని దానికి "ఖిజీరాబాద్"గా పేరు మార్చి తన కుమారుడు ఖజీర్‌ఖాన్‌ను గవర్నర్‌గా నియమించాడు. రాణి పద్మిని గురించి మాలిక్ మహమ్మద్ జైసీ తన గ్రంథమైన 'పద్మావత్'లో ఆమె అందచందాలను వర్ణించాడు. ఇది చదివిన ఖిల్జీ ఆమెను ఎత్తుకు రావడానికే ఈ దండయాత్ర నిర్వహించాడని అతడు వ్రాసాడు. కానీ ఇది కల్పితమని పెక్కుమంది అభిప్రాయం.

**ఇతర దండయాత్రలు :** అల్లావుద్దీన్ సైన్యాలు 1305లో మాల్వా రాజైన మహాలక్ష్మీదేవుని (మహలకదేవుడు) ఓడించిన ఉజ్జయినీ, ధార్,చందేరి ప్రాంతాలను ఆక్రమించుకున్నాయి. వీటికి గవర్నరుగా ఐన్‌ఉల్-ముల్క్‌ను ఖిల్జీ నియమించాడు. సా.శ. 1308లో పారమార రాజపుత్ర

- Another commander of Ghori, named Iktiyar-ud-Din-Muhammad-bin-Baktiyar-Khalji, occupied Bihar and Bengal. He attacked Bihar in 1197 C.E  Odantapuri, the capital of Bihar, was looted and plundered. Raja Indruman was forced to flee without a fight. The Buddhist monasteries in Bihar were destroyed. Bakhtiyar razed down the University of Nalanda on the way from Bengal to Bihar and destroyed the Vikramashila University. According to Minhas-us-Siraj-Baktiyar, the Afghans suddenly attacked Bihar and captured the forts. He also conquered some parts of Bengal; the ruler, Lakshmana Sena, was defeated. During the Kamrup expedition, Baktiyar fell seriously ill, and finally he was killed with his Amir, Ali Mardan. Khokhars revolted against Ghori and damaged his army. Ghori and Aibak failed to handle this. Again in 1205, Ghori and Aibak attacked Khokhars. A large number of Khokhars were slaughtered and killed.
- In 1206 C.E , Mahammad Ghori reached Lahore to go back to Ghazni, but unfortunately, he was assassinated on the banks of the Indus by some Shia rebels and Khokhars. The body was carried to Ghazni and buried in his capital.

## 1.17 Impact of Ghori Invasions:

A historian such as Ishwari Prasad says that the Second Battle of Tarain was a milestone in the history of India.

1. After the Second Tarain War, Muslim imperialism was established in India.
2. The supremacy of the Rajputs came to an end, which led to the beginning of Muslim rule in India.
3. Muslim rule in India was initiated. It must be said that this war was the reason why Muslims ruled India for nearly six and a half centuries.
4. While Kanuaj has played a major role in the politics of the North till now, that has now shifted to Delhi. Ghori made expeditions to consolidate his position. The Rajputs continued to try to drive out the Muslims from India.

## 1.18 The Reasons for the defeat of the Indians:

It is indeed surprising that the Turks of Afghanistan, which is equal to the desert and has no resources, conquered India, which was rich in abundance and had many resources. This is a matter of mystery. The military strength of the Indian rulers was many times greater than the military strength of the enemy. They were not defeated, but they were unable to mount a strong resistance in the end.

రాజ్యమైన సివాణుపై ఖిల్జీ సైన్యాలు దండెత్తాయి. దాని పాలకుడైన శివదేవుణ్ని ఓడించి రాజ్యాన్ని ఆక్రమించుకున్నాయి.

**2) దక్షిణదేశ దండయాత్రలు ( సా.శ. 1306-1312) :** ఉత్తర భారతదేశంలో సాధించిన ఘన విజయాలు ఖిల్జీని దక్షిణ భారతదేశంపై పురికొల్పాయి. ఇతనిలో రాజ్యకాంక్షను మరింత పెంచాయి. యావత్ భారతదేశంపై తన ఆధిపత్యాన్ని నెలకొల్పాలనే సంకల్పంతో దక్షిణాదిపై దండయాత్రలకు ఉపక్రమించాడు. దక్షిణాన యాదవ, హొయసల, కాకతీయ, పాండ్య వంటి రాజ్యాలున్నాయి. మాలిక్ కపూర్ నేతృత్వంలో ఈ రాజ్యాలపై దండయాత్రలు కొనసాగాయి. 4,75,000 వేల సైన్యంతో దక్షిణ భారతంపై దండెత్తాడు.

**దేవగిరిపై దండయాత్ర ( సా.శ. 1306) :** అల్లాఉద్దీన్ సైన్యాలు మాలిక్ కపూర్ నాయకత్వాన దక్షిణాదిలో మొదట దేవగిరిపై పడ్డాయి. దేవగిరి పాలకుడు రామచంద్ర దేవుడ్ని ఓడించాయి. ఢిల్లీ సుల్తాన్ అల్లాఉద్దీన్ ఖిల్జీ సార్వభౌమాధికారాన్ని అంగీకరించి రామచంద్ర దేవుడు సామంతునిగా కప్పం కట్టసాగాడు. అపార ధనరాసులు సుల్తానుకు పంపాడు. అయితే రామచంద్ర దేవుని కుమారుడు శంకరదేవుడు కప్పం చెల్లించడానికి నిరాకరించగా మాలిక్ కపూర్ 1313లో దేవగిరిపై రెండవసారి దండెత్తి శంకర దేవుడ్ని యుద్ధంలో వధించాడు. దీనితో దేవగిరి రాజ్యం ఖిల్జీ రాజ్యంలో కలిపివేయబడింది. గుజరాత్ రాజు కర్ణదేవునికి రామచంద్రుడు ఆశ్రయం ఇవ్వడం కూడా దాడికి ప్రధాన కారణం. కర్ణదేవుని కుమార్తె దేవలదేవిని 'అల్లాఉద్దీన్' కుమారుడు ఖిజిర్‌ఖాన్ వివాహం చేసుకున్నాడు.

**కాకతీయ రాజ్యంపై దండయాత్ర ( సా.శ. 1310) :** కాకతీయ రాజ్యాన్ని రెండవ ప్రతాపరుద్రు పరిపాలిస్తున్నాడు. మాలిక్ కపూర్ ప్రతాపరుద్రునిపై దాడి చేసాడు. ప్రతాపరుద్రుడు పోరాడినప్పటికీ ఓటమి తప్పలేదు. సామంతునిగా ఉండుటకు అంగీకరించి కప్పం కట్టడానికి సిద్ధపడ్డాడు. మాలిక్ కపూర్ ఇతనికి సామంతరాజు హోదా ఇచ్చాడు. అల్లాఉద్దీన్ పాలన ముగిసే వరకు విశ్వాసపాత్రునిగా పనిచేసాడు. 300 ఏనుగులు, 700 గుర్రాలు ఖిల్జీకి ఇవ్వడమేగాక, ప్రతి సంవత్సరం అపారధనరాసులు కానుకలుగా ఇచ్చేవాడు.

**ద్వారసముద్రంపై దండయాత్ర ( సా.శ. 1311) :** ద్వారసముద్రం రాజ్యాన్ని హొయసాల రాజ్యమని కూడా అంటారు. దీనిని మూడవ బల్లాలుడు పరిపాలి స్తున్నాడు. మాలిక్ కపూర్ సైన్యాలు హొయసల రాజ్య రాజధాని దేవగిరిపై దండెత్తాయి. బల్లాలుడు యుద్ధంలో ఓడిపోయి మాలిక్ కపూర్‌తో సంధి చేసుకొన్నాడు. సుల్తాన్‌కు సామంతరాజుగా ఉండుటకు అంగీకరించాడు. క్రమం తప్పకుండా కప్పం చెల్లించాడు.

**మధురపై దండయాత్ర : ( సా.శ. 1311)** హొయసల రాజ్యాన్ని జయించిన మాలిక్ కపూర్ సైన్యాలను మధురపైకి మళ్ళించాడు. రాజ్య రాజధాని మధుర అప్పటికే పాండ్య రాజ్యంలో వారసత్వ తగువులున్నాయి. సింహాసనం కొరకు ఆశపడుతున్న సుందరపాండ్యుడు, వీరపాండ్యుడు ఇరువురు మాలిక్ కపూర్‌ను మధురపై దండయాత్రకు ఆహ్వానించారు. చివరికి సుందరపాండ్యుడు ఖిల్జీతో జరిగిన ఒప్పందం మేరకు మధుర పాలకుడయ్యాడు. సుల్తాన్‌కు సామంతునిగా, కప్పం చెల్లించే షరతుకు అంగీకరించాడు. అటు తరువాత మాలిక్ కపూర్ మధుర, శ్రీరంగం రామేశ్వరం ఆలయాలను దోచుకొని అపార ధనరాసులతో ఢిల్లీ చేరుకున్నాడు. రామేశ్వరంలో ఒక మసీదును నిర్మించాడు. 2750 పౌండ్ల బంగారాన్ని, 312 ఏనుగులను, 20 వేల గుర్రాలతో ఢిల్లీకి చేరుకొన్నాడు.

**3) మంగోళుల దండయాత్ర :** **మంగోళుల దండయాత్రలను** సా.శ. 1296-1308లో సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. మంగోళుల దండయాత్రల ఫలితంగా అనేక గ్రామాలు, పట్టణాలు దోచుకోబడ్డాయి. అనేక మంది గాయపడగా చాలా మంది మరణించారు. కాని సుల్తాన్ ప్రజలను కాపాడడం వల్ల సుల్తాన్‌పై ప్రజలకు గౌరవం పెరిగింది. ఖిల్జీ పన్నులు పెంచి సామ్రాజ్య విస్తరణ గావించాడు.

**4) అల్లాఉద్దీన్ ఖిల్జీ పరిపాలన సంస్కరణలు :**

అల్లాఉద్దీన్ ఖిల్జీ నిరక్ష్యరాస్యుడైనప్పటికీ అనేక పరిపాలన సంస్కరణలు ప్రవేశపెట్టాడు. సర్దారులు, అమీరులు, ప్రభువర్గాలతో చర్చించి పాలనలోని లోపాలను తొలగించి సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాడు. కఠినమైన నిర్ణయాలు తీసుకొని కఠిన చట్టాలను జారీచేశాడు. అనేక మంది ఉద్యోగులను నియమించి మంచి పరిపాలనా దక్షుడిగా పేరుపొందాడు.

**పరిపాలనా విధానం :**

**1. సుల్తాన్ :** పరిపాలనా విభాగానికి అధిపతి సుల్తాన్. అతడే సర్వసైన్యాధ్యక్షుడు, ఉన్నత న్యాయాధికారి, నిరంకుశ రాజరిక అధికారులను చెలాయించేవాడు. ముఖ్యమైన విషయాలలో తానే స్వయంగా నిర్ణయాలు తీసుకొనేవాడు. 'ఉలేమాలు' అనే ముస్లిం మతగురువుల యొక్క జోక్యాన్ని పాలనలో పూర్తిగా తగ్గించాడు. పరిపాలన సక్రమంగా జరగడానికి, సుల్తాన్‌కు సలహాలు ఇవ్వడానికి మంత్రిమండలి ఉండేది. ఇందులో సమర్థవంతులను, సుల్తాన్ క్షేమం కోరేవారిని, దగ్గరి బంధువులను నియమించేవాడు. మంత్రిమండలి సలహాలు పాటించడం, పాటించకపోవడం సుల్తాన్ ఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. ఖలీఫాకు ప్రాధాన్యత ఇవ్వలేదు. సుల్తాన్ దైవాంశ సంభూతుడు అని

1. The lack of unity among the Indian rulers is another reason. There is a lack of powerful, capable rulers, but they have failed to protect the country's borders. They do not even have the knowledge to put aside their quarrels and face the foreigners together at a time when north India is attacking itself as almost 15 smaller kingdoms. When Ghori defeated the King of Prithvi Raj, Jayachandra and Lakshmana Sena were happy, but they had forgotten that it would be a similar situation for them in the future. Ultimately, the two rulers became the victims of Ghori.

2. The military system was defective, and the new methods of warfare were not adopted. Discipline and a lack of leadership are the main drawbacks.

3. Many historians have stated that Muslims are physically strong and come from cold regions. At the same time, Indians are physically weak and have a tendency to get tired quickly.

4. According to C.V. Vaidya, a historian, the Indians, being vegetarians in their food habits, lacked the strength and courage required for war. Moreover, the Buddhist doctrine also instilled in the Indians a sense of peace and distanced them from war.

5. Another reason is that the kings of India are not in the habit of learning from their past experiences. After the Ghazni invasions, the local kings failed to understand the war strategies of Muslims and did not make proper arrangements, despite the duration of the period. According to Prof. Tarachand, the Battle of Tarain took place about 165 years after the attack on the Somnath temple by Ghazni, but in these wars, the Hindus did not show wisdom and did not learn any lessons from the Muslims in any way.

6. The Hindu kings could not comprehend the changes in the tactics of warfare. In the army of the Hindu kings, the elephants ran their own army rather than killing the enemy. Moreover, our soldiers had moral values, which the enemy did not have, and they were accustomed to deceiving them. This was well exploited by the Muslims against the Indians. On the other hand, the Turkish horses were active in the battle, and another reason was that they could not move the army fast.

7. The Hindus consider war a moral virtue and follow its rules and regulations. However, the Muslim soldiers practised many barbaric and vicious measures to exterminate the enemy. In this struggle, the Hindus were often divided.

విశ్వసించాడు.'ఏది ధర్మమో, ఏది అధర్మమో నాకు తెలియదు, పరిస్థితులకు అనుకూలంగా రాజ్యశ్రేయోభివృద్ధికి అవసరమైన శాసనాలను అమలు జరుపుతానని' ఖిల్జీ ప్రకటించాడు.

**2. మంత్రిమండలి :** సుల్తాన్ అన్ని శాఖలకు అధిపతి, అయితే కొన్ని అధికారాలను వికేంద్రీకరణ చేసి వివిధ మంత్రిత్వశాఖలకు మంత్రులను నియమించాడు. అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో ఈ క్రింది వారు పాలనలో ముఖ్యపాత్రను పోషించేవారు.

**వజీర్ :** ఇతడు ఆర్థికశాఖ మంత్రి. సుల్తాన్ తర్వాత సివిల్, సైనికాధికారి, ఇతర మంత్రులపై అజమాయిషీ చేస్తాడు. ప్రధానమంత్రి లాంటివాడు.

**ఖాజి ఉల్‌కజత్ :** ఇతడు న్యాయశాఖ మంత్రి.

**మీర్ అరీజ్ :** ఇతడు వినతిపత్రాల అధికారి

**దివానీ అ(శ్రఫ్ :** ఇతడు గణాంశాఖాధికారి

**ముస్తాఫి :** లెక్కలను తనిఖీ చేసే అధికారి

**అరిజ్ మమాలిక్ :** ఇతడు రక్షణమంత్రి

**ఒషీఫౌజ్ :** సైనికులకు వేతనాలు చెల్లించే అధికారి

**అమీర్ కోహి :** ఇతడు వ్యవసాయశాఖ మంత్రి

**షహనాయి మండి :** మార్కెటింగ్ శాఖాధిపతి. ఈ మార్కెటింగ్ శాఖకు దివాన్‌ఇషారియాసత్ అనే మరో అధికారి ఉండేవాడు.

**కోత్వాల్ :** ఇతడు శాంతిభద్రతలను కాపాడే పోలీస్ అధికారి.

వీరందరూ పాలనలో అల్లాఉద్దీన్ సహకరించేవారు. వీరే కాకుండా రాష్ట్రాల నుండి గ్రామాల వరకు అనేక మంది ఉద్యోగులు పాలనలో తోడ్పడేవారు. ప్రభువర్గంపై కఠిన ఆంక్షలు ఉండేవి.

**3. రాష్ట్ర పాలన :** పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని 'రాష్ట్రాలు' (ఇక్తా)గా విభజించి వాటికి రాష్ట్ర పాలకున్ని నియమించేవాడు. ఇతడు సుల్తాన్ క్రింద పనిచేస్తాడు. అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో 11 రాష్ట్రాలుండేవని జియాఉద్దీన్ బరని తెలిపాడు.

**4. న్యాయపాలన :** సుల్తాన్ అత్యున్నత న్యాయమూర్తి అయినప్పటికీ న్యాయశాఖ 'ఖాజీ ఉల్‌కజత్' అనే అధికారి ముఖ్యన్యాయాధిపతిగా ఉండేవాడు. రాష్ట్రాలలో రాష్ట్రపాలకుడు, ఖాజీ న్యాయ సమస్యలు పరిష్కరించగా, గ్రామాలలో గ్రామాధికారులు న్యాయవిచారణ చేసేవారు. చెడు అలవాట్లకు ఖాజీ దూరంగా ఉండాలి. మత్తుపానీయం సేవించిన ఖాజీకి అల్లాఉద్దీన్ ఖిల్జీ మరణశిక్ష విధించాడు. న్యాయం ముందర అందరూ సమానులే. అంగవిచ్ఛేదన సాధారణ శిక్షగా ఉండేది. శిక్షణ కఠినంగా అమలు జరిపేవాడు.

**5. పోలీస్ – గూఢాచారి విధానం :** 'కోత్వాల్' అనే అధికారి ప్రధానంగా శాంతిభద్రతలను పరిరక్షించేవాడు, ఇతని ఆధీనంలో అనేక మంది పోలీసులు కేంద్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉండేవారు. ఇవేగాక 'మున్హీలు' అనే గూఢాచారరులను నియమించి రాజ్యంలో జరిగే విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొనేవాడు. ఉన్నతవర్గాలు, అమీర్‌లు, సర్దారులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించేవాడు. ఇది పాలనలో ఎంతగానో ఉపయోగపడింది.

**6. రెవిన్యూ సంస్కరణలు :** అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో దాదాపు 5 లక్షలకు పైగా సైన్యం ఉండేది. ఇది సైనిక రాజ్యంగా ఉండేది, కాబట్టి సైన్యాన్ని పోషించడానికి, ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి అపారమైన ధనం అవసరమైంది. కావున అనేక రకాల పన్నులను ప్రజలపై వేశాడు. 'భూమిశిస్తు' ప్రధాన ఆదాయం కాబట్టి భూములను సర్వేచేయించి, పంట పొలాలపై ధనరూపంలో లేదా ధాన్యరూపంలో పన్నులు వసూలు చేశాడు. పంటదిగుబడిని బట్టి పన్ను నిర్ణయించడానికి. 'దివాని ముస్తాక్ రాజ్' అనే ఉన్నత ఉద్యోగిని నియమించాడు. పన్ను వసూలు అధికారులపై స్వయంగా పర్యవేక్షించేవాడు. అవినీతిపరులైన రెవిన్యూ అధికారులను కఠినంగా శిక్షించేవాడని బరౌని పేర్కొన్నాడు. ప్రభువర్గం అనుభవించే 'ఇనాము' భూములను రద్దుచేశాడు. 1/4 వంతు ముస్లింలు పన్ను చెల్లించేవారు. హిందువులు భూమిశిస్తుగా పంటలో సగభాగం చెల్లించేవాడు. పట్వారుల్లో అవినీతిని అంతమొందించడానికి కఠినమైన చర్యలు తీసుకొన్నాడు. భూమిశిస్తుతో పాటు ఇంటిపన్ను, పశువులపై పన్ను, జిజియాపన్ను (హిందువులపై), ఖామ్స్ (యుద్ధంలో దొరికిన దానిలో 4/5వ భాగం), జకాత్ (ముస్లింపై మతపరమైన పన్ను)లు విధించేవాడు. గర్హి (ఇంటిపన్ను), చరాయ్ (పచ్చిక జైళ్ల పైన పన్ను) విధించాడు.

8. Another drawback of the Hindus is that we make our faults known to the enemy. Where is the wealth? It is the habit of the maharajas and a few others to pass on information, such as where the enemy forts are weak, to the enemy with hatred.

9. The Hindu society was divided in the name of the caste system, and only the Kshatriyas should fight wars, and the rest of them were not involved in the wars.

10. The Turkish army worked with fanaticism to spread Islam. The Indian armies did not have such qualities; they were mercenary armies. According to Alberuni, Hindus practise divine worship and believe in the doctrine of karma.

11. According to K.A. Nizami and Habibullah, the lack of political unity and weak military organisation of the Rajputs

12. Another effect of the Turkish conquest of northern India was what is described by Prof. Mohd Habib as the "Urban Revolution." The old "caste cities" of the Rajput period were thrown open to all types of people.

13. The Hindu kings failed to understand the politics of the country, and on the whole, Muhammad Ghori realised his ambitions and established the Turkish Empire in India through his conquests. According to historians, Muhammad Ghori was a great conqueror and builder of a vast empire in the history of India. That is why he is regarded as the founder of the Muslim empire in India.

## 1.19 Essay Questions:

1. Describe the invasions of Muhammad Ghazini and their impact on Indian society?

2. Discuss the achievements and conquests of Muhammad Ghori.?

3. What are the reasons for the defeat of the Indian rulers? Discuss?

## 1.20 Short Questions:

1. Make a brief note about the Battle of Tarain's Wars?

2. Write a short note on the impact of the Ghazini and Ghori Muhammad invasions?

## Multiple Choice Questions:

**7. హిందువులపై కఠిన చర్యలు :** అల్లాఉద్దీన్ ఖిల్జీ హిందువుల పట్ల కఠినంగా వ్యవహరించి ఎక్కువ పన్నులు వారి నుండి వసూలు చేసాడు. ఇతని కాలంలో హిందువులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. పేదవారుగా చెలామణి అయ్యారు. 'చౌదరీలు, కూటులు, ముకద్దములు గుర్రపుస్వారి చేయరాదని, ఆయుధాలు చేపట్టరాదని, విలువైన దుస్తులు ధరించరాదని, తమలపాకులు నమలరాదని, హిందు భార్యలు పొరుగున గల ముస్లిం ఇండ్లలో పరిచారకులుగా పనిచేయాలని అల్లాఉద్దీన్ ఖిల్జీ ఆదేశించాడని 'జియా ఉద్దీన్ బరని' పేర్కొన్నాడు. కాని ఆర్.పి. త్రిపాఠి వంటి చరిత్రకారులు కేవలం హిందువులపై కొన్ని పన్నులు చేసి వారికిగల సదుపాయాలను మాత్రమే తొలగించాడని వ్యాఖ్యానించాడు.

**8. ప్రభువర్గంపై కఠినమైన చర్యలు :** రాజ్యంలో అశాంతి, అలజడికి, తిరుగుబాట్లకు ప్రధానకారణం ప్రభువర్గమే అని భావించి ప్రభువర్గం, సర్దారులు, ఉలేమాలు, అమీరులు మొదలైన వారిపై కఠినమైన ఆంక్షలు విధించాడు. జియాఉద్దీన్ బరని ప్రకారం అల్లాఉద్దీన్ నాలుగు కఠిన శాసనాలు జారీచేసాడు. 1. ప్రభువర్గం అనుభవించే భవనాలు, ఇనాము భూములు, వారసత్వ హక్కులను, ఒకరి ఒకరు కలుసుకోవడం, వారిలో వారే వివాహాలు చేసుకోవడం రద్దు చేశాడు.

2. ప్రభువర్గ ఆస్తులను జప్తుచేసి ప్రభుత్వపరం చేశాడు. గూఢాచారి విధానాన్ని పటిష్టం చేశాడు.

3. మత్తుపదార్థాలను నిషేధించాడు.

4. సుల్తాన్ అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించరాదని శాసించాడు. వీటిని ధిక్కరించిన వారిపై కఠిన చర్యలు తీసుకొన్నాడు. దీనివల్ల సుల్తాన్‌తో భక్తిగా వ్యవహరించేవారు.



**Alla-ud-din-Khilji**
Source: [https://starsunfolded.com/alauddin-khilji-life-story-history/](https://starsunfolded.com/alauddin-khilji-life-story-history/)

**9. సైనిక సంస్కరణలు :** అల్లాఉద్దీన్ ఖిల్జీ సైనిక రాజ్యాన్ని స్థాపించాడు. అల్లాఉద్దీన్ ఖిల్జీ సైన్యంలో 4,75,000 సిద్ధసైన్యం (స్టాండింగ్ ఆర్మీ) ఉండేదని పెరిష్టా రాశాడు. విశాల సామ్రాజ్యం స్థాపించాలన్నా, శాంతిభద్రతలు రక్షించాలన్న, దండయాత్రలు చేయాలన్న బలమైన సైనిక వ్యవస్థ అవసరం అని గుర్తించి అల్లాఉద్దీన్ ఖిల్జీ సైన్యాన్ని పటిష్టం చేశాడు. కీలకస్థానాల్లో కోటలు నిర్మించి, అర్హతల ఆధారంగా సైన్యంలో ఉద్యోగాలిచ్చాడు. అల్లాఉద్దీన్ సైన్యంలో అశ్వక, గజ, పదాతిదళం అనే మూడు భాగాలుండేవి. జాగీరులు కూడా సైన్యాన్ని పోషించేవారు, వీరు అవసరమైనపుడు సైనిక సాయం సుల్తానుకు చేసేవారు. 'ముక్తీలు' అనేవారు కూడా సైన్యసరఫరా చేసేవారు, కాని దీన్ని రద్దుచేశాడు. ఉత్తర, దక్షిణ, మంగోళుల దండయాత్రలను ఎదుర్కోవడంలో సైన్యం కీలక పాత్ర పోషించింది. సమర్థవంతమైన సైన్యాధికారులు అల్లాఉద్దీన్ ఖిల్జీకి ప్రధానబలం. యుద్ధవ్యూహాలు అమలుచేయడం, సైనిక నాయకత్వం, ధైర్యసాహసాలు ప్రదర్శించడంలో ఖిల్జీ దిట్ట. సైనికులకు జాగీరులిచ్చే పద్ధతిని రద్దుచేసి జీతాలిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాడు. సాధారణ అశ్విక సైనికులకు ఏడాదికి 234 టంకాల జీతం చెల్లించేవాడు. సైనికులకు వారి హోదా అనుసరించి జీతాలు చెల్లించేవారు.

సైనిక సంస్కరణల్లో ముఖ్యమైనవి 'డాగ్' అనగా గుర్రాలపై ముద్రలువేయడం మరియు 'చెహ్రా' అనగా సైనికుల వివరాలు, గుర్రాల వివరాలు పుస్తకంలో నమోదు చేయడం. దీనివల్ల సైనిక వ్యవస్థలోని మోసాలను అరికట్టగలిగాడు. ప్రతి సైనిక విభాగంలో గూఢాచారులను నియమించారు. సైన్యంలో క్రమశిక్షణలు తప్పనిసరి, ప్రతి రోజూ సైనిక వ్యవస్థపై నివేదికలు సుల్తాన్‌కు సమర్పించాలి. సైనికులకు తక్కువ జీతాలిచ్చినప్పటికీ ప్రజలు, సైనికులు సుఖశాంతులతో జీవించేవారు. ఎందుకనగా అల్లాఉద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన మార్కెట్ సంస్కరణల వల్ల తక్కువ దరకే అన్ని వస్తువులు లభించేవి.

**10. మార్కెట్ సంస్కరణలు లేదా ఆర్థిక సంస్కరణలు :** అల్లాఉద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన పరిపాలనా సంస్కరణల్లో అత్యంత ముఖ్యమైనది మార్కెటింగ్ సంస్కరణలు. మార్కెట్ ధరలను అదుపులో ఉంచడం ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యం. ఒక సాధారణ సైనికుడికి కావలసిన నిత్యావసర సరుకులు అన్నీ నిర్ణయించిన ధరలకే అమ్మాలి. కూరగాయలు, పండ్లు, చక్కెర, నూనెలు, వస్త్రాలు, పశువులు, గుర్రాలు, బానిసలు, టోపీలు, చెప్పులు, దువ్వెనలు, సూదులు, అలంకార వస్తువులు, గృహానికి, వ్యక్తికి కావలసిన అన్ని వస్తువులు నిర్ణయించిన ధరకు లభించేవి. ప్రభుత్వ ధాన్యాగారాలలో ధాన్యం నిలువ ఉండేది. నిర్ణయించిన ధరలను అమలుపరచడానికి యాకుబ్‌ను దివాన్-ఇ- రియాసత్ అధికారిగా నియమించాడు. ఇతని క్రింద 'షహనా-ఇ- మండి' (అధ్యక్షుడు) అనే అధికారి ధరల స్థిరీకరణను పర్యవేక్షించేవాడు.

1. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి వర్తకుడు ధరలను తెలియజేస్తూ ధరలపట్టిని వ్రేలాడదీయాలి.

2. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే వస్తువులను అమ్మాలి. ఉదా: బియ్యం 1 జిటాల్‌కు 10 కేజీలు వచ్చేవి.

1. In which year Muhammad Ghori raised to the throne of Gazini?

A) 1206

B) 1173

C) 1175

D) 1179

2. Who laid the foundation of an independent dynasty at Ghazni.?

A) Aloptagin

B) Abu Izhak

C) Biliktgin

D) Subuktgin

3. Who was the Successor after the death of Aloptagin?

A) Aloptagin

B) Abu Izhak

C) Biliktgin

D) Subuktgin

4. Who among the following attacked the Somanath Temple?

A) Muhammad Ghazni

B) Muhammad Ghori

C) Khaif-Ud-Din Muhamamd

D) Subuktgin

3. వర్తకులు తమ పేర్లను 'దఫ్తర్'లో నమోదుచేసుకొని, క్రమశిక్షణతో మెలుగుతామని హామీ ఇచ్చి సరుకులను బజారులో అమ్మాలి.

4. నిర్ణీత ధరలను అతిక్రమించినవారికి, మోసాలకు పాల్పడిన వారికి శిక్షలు కఠినంగా ఉండేవి.

5. తూకం తక్కువైతే సరిపడా వర్తకుని శరీరం నుంచి మాంసం కోసేవారని బరౌని పేర్కొన్నాడు.

6. మార్కెట్ అధ్యక్షుని ఆధ్వర్యంలో రైతులు పండించిన పొలంలోనే నిర్ణయించిన ధరకు అమ్మడం వల్ల సరుకు నేరుగా ఢిల్లీ మార్కెట్‌కు వచ్చేది.

7. కరువు కాటకాల సమయంలో ధాన్యం తక్కువైతే ప్రభుత్వ ధాన్యాగారాల నుండి తెచ్చి తక్కువ ధరకు అమ్మేవారు.

8. మార్కెట్ అధ్యక్షునికి అశ్వక, పదాతిదళం ఉండేది. ఇతని పోషణ నిమిత్తం జాగీరును సుల్తాన్ ఇచ్చేవాడు. ఇతని క్రింద బరీదు (గూఢాచారి), కార్కూన్ (ఏజెంట్) వంటి ఉద్యోగులు ఉండేవారు.

9. మార్కెట్ అధ్యక్షుడు, బరీద్ వేరువేరుగా ప్రతి రోజూ నివేదికలు సుల్తాన్‌కు పంపేవారు. ప్రతి రోజు మార్కెట్ ధరలను సుల్తాన్ పర్యవేక్షించేవాడు.

10. తూనికలు, కొలతలు ఖచ్చితంగా ఉండేవి. చీకటి వ్యాపారం, దళారులు లేరు. ఇతర రాష్ట్రాల వర్తకులు కూడా పేర్లను పట్టిలో నమోదు చేసుకోవాలి. దీని ద్వారా ఇతర ప్రాంతాల నుండి కూడా వస్తురవాణా జరిగేవి. దొంగల భయం లేదు.

11. అల్లాఉద్దీన్ ఖిల్జీ ఢిల్లీలో ' సరాయ్ ఆదిల్' అనే పేరుగల మార్కెట్లను స్థాపించాడు.

ఈ నిబంధనలను కఠినంగా అమలు జరపడం వల్ల ప్రజలు ఎటువంటి అంతరాయం, కష్టాలు లేకుండా సుఖజీవనం సాగించారు. అల్లాఉద్దీన్ మార్కెట్ సంస్కరణలు ప్రపంచ అద్భుతాల్లో ఒకటని 'జియాఉద్దీన్ బరౌని' అభినందింగా, కె.ఎస్.లాల్ వంటి చరిత్రకారుడు 'అల్లాఉద్దీన్' మార్కెట్ విధానాన్ని విమర్శించాడు. ఈ విధానం కేవలం సైనికులకు, ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో నివసించే వారికే మేలు జరిగిందని, గంగా- యమునా అంతర్వేది రైతులు, ఇతర రాష్ట్రాల రైతులు, వర్తకులు నష్టపోయారని విమర్శించాడు. ఏది ఏమైనా అల్లాఉ ద్దీన్ మార్కెట్ సంస్కరణలు భారతదేశ ఆర్థిక సంస్కరణల్లో ముఖ్యమైనది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**11. సాంఘిక సంస్కరణలు :** అల్లాఉద్దీన్ ప్రజాసంక్షేమం కోసం అనేక సామాజిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. మద్యం తయారీని, అమ్మటాన్ని నిషేధించాడు. జూదగృహాలను మూసివేసి, జూదరులను శిక్షించాడు. చేతబడి మాంత్రికులను రాళ్ళతో కొట్టి చంపించాడు. కల్తీని, వ్యభిచారాన్ని నిషేధించాడు. వ్యభిచార స్త్రీలకు మరణశిక్ష విధించాడు. పాలనలో మతాధికారుల జోక్యాన్ని నివారించాడు.

**12. సాహిత్యరా కళాపోషణ :** అల్లాఉద్దీన్ ఖిల్జీ నిరక్షరాస్యుడైనప్పటికి సారస్వతం, లలిత కళలను ప్రోత్సహించాడు. అనేక మంది కవులను, పండితులను ఆదరించాడు. ఇతని ఆస్థానంలో 'తారీఖీఇఅలై' రాసిన పారశీక కవి 'అమీర్ ఖుస్రూ' ఉండేవాడు. ఈ గ్రంథంలో అల్లాఉద్దీన్ ఖిల్జీ విజయాలున్నాయి. అమీర్ ఖుస్రూ 'తూతీఇహింద్' (భారతదేశ చిలుక) అనే బిరుదు పొందాడు. అల్లాఉద్దీన్ ఆస్థానంలో సుమారు 46 మంది పండితులుండేవారని జియాఉద్దీన్ బరౌని రాశాడు. అమీర్ అర్సలన్, అమీర్ హస్మన్, కోహి కబీరుద్దీన్, షేక్ నిజాముద్దీన్, షేక్ రుక్నుద్దీన్, ఖాజీ మొయినుద్దీన్ వంటి వారు ఇతని ఆస్థానంలో ఉన్నారు.

**13. కట్టడాలూా నిర్మాణాలు :** అల్లాఉద్దీన్ ఖిల్జీ భవన నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. అనేక దుర్గాలు, మసీదులు, సుందర భవనాలు,కోటలు నిర్మించాడు. ఇతడు భవన నిర్మాణాల కోసం 70 వేల మంది కార్మికులను నియమించాడని జియాఉద్దీన్ బరౌని పేర్కొన్నాడు. ఢిల్లీలో 'అలయ్ దర్వాజా' నిర్మించాడు. దీనికి 7 ద్వారాలున్నాయి. దీనిని 'కోశకొఇసిరి' అని కూడా అంటారు. శిథిలమైన మసీదులను పున:నిర్మించాడని అమీర్‌ఖుస్రూ పేర్కొన్నాడు. హజార్ సితూన్ (వేయిస్తంభాల భవనం) నిర్మించాడు. జమామసీదును కూడా ఇతడే నిర్మించాడు.

ఈ విధంగా భారతదేశంలో అనేక దండయాత్రలు చేసి, విశాల సామ్రాజ్యం స్థాపించి, గొప్ప యోధుడుగా, సైనికవేత్తగా, రెండవ అలెగ్జాండర్‌గా పేరుపొందాడు. ఎల్ఫిన్‌స్టోన్ అనే చరిత్రకారుడు మాలిక్ కఫూర్ ఇతనికి విషమిచ్చి చంపాడని పేర్కొన్నాడు. ఈ విధంగా చివరిదశలో ఒడిదుడుకులకు లోనైనాడు. అల్లాఉద్దీన్ ఖిల్జీ మరణం తర్వాత షహబుద్దీన్ ఉమర్, కుతుబుద్దీన్ ముబారక్‌షా, నసీరుద్దీన్ ఖుస్రూషా ఢిల్లీని పాలించారు. ఖిల్జీ వంశంలో చివరివాడు ఖుస్రూషా. ఖుస్రూ 'దేవలదేవిని' వివాహమాడాడు. ఇతడు మొదట హిందువు, తర్వాత ఇస్లాం మతాన్ని స్వీకరించాడు. చివరికి ఖుస్రూను 'ఘాజిమాలిక్' వధించి ఘియాజుద్దీన్ తుగ్లక్ పేరుతో తుగ్లక్ వంశాన్ని స్థాపించడంతో తుగ్లక్ వంశపాలన ప్రారంభమైంది.

5. When the First Tarain war was fought?

A) 1199

B) 1195

C) 1194

D) 1191

6. The Main object of the invasions of Muhammad of Ghazni to india was.?

A) Propagation of Islam

B) To build up a large empire

C) To capture india and rule

D) To acquire wealth of India

7. Which of the following came to India at the instance of Sultan Mahammad.?

A) Sulaiman

B) Alberuni

C) Al-Masudi

D) Ibn Battuta

8. Ghori Muhammad directed his first invasion against?

A) Sindh

B) Multan

C) Punjab

**తుగ్లక్ వంశం ( సా.శ. 1320-1414) :**

తుగ్లక్ వంశస్థులు టర్కీలోని కరౌనా తెగకు చెందినవారు. వీరు భారతదేశాన్ని 84 సం॥లు పాలించారు. ఈ వంశస్థాపకుడు ఘియాజుద్దీన్ తుగ్లక్. సా.శ. 1320లో ఖిల్జీ వంశాన్ని తుదముట్టించి తుగ్లక్ పాలనను ఢిల్లీలో ప్రారంభించాడు. ఇతని తల్లి జాట్ తెగకు చెందిన హిందూ స్త్రీ. తండ్రి ఘాజిమాలిక్ బాల్బన్ కొలువులో పనిచేసాడు. ఘియాజుద్దీన్ అల్లాఉద్దీన్ కొలువులో పనిచేసాడు. దీపాల్‌పూర్ గవర్నరుగా నియమించబడ్డాడు.

ఖిల్జీ కాలంలో దీపాల్‌పూర్ గవర్నర్‌గా ఉన్నప్పుడు మంగోలుల దండయాత్రలను సమర్థవంతంగా తిప్పికొట్టగలిగాడు. ఢిల్లీకి మంగోలుల తాకిడి ఎక్కువగా ఉన్నందున తుగ్లకాబాద్ పేరుతో నూతన నగరాన్ని నిర్మించి, రాజధానిగా ప్రకటించాడు.

**1. ఘియాజుద్దీన్ తుగ్లక్ ( సా.శ. 1320-25) :** అల్లాఉద్దీన్ వలెనే ఘియాజుద్దీన్ కూడా తన దండయాత్రల పరంపరను కొనసాగించాడు. 29 సార్లు మంగోళుల దండయాత్రలు ఎదుర్కొన్నాడు. తుగ్లకాబాద్ అనే పట్టణం నిర్మించి రాజధానిగా చేసుకొన్నాడు. ఘియాజుద్దీన్ తుగ్లక్ తపాలా విధానాన్ని పునరుద్ధరించాడు. అల్లాఉద్దీన్ కాలంలో రెండవ ప్రతాపరుద్రుడు ఓటమికి గురై కప్పం చెల్లించడం ఆపివేసాడు. దీంతో ఘియాజుద్దీన్ తన కుమారుడైన జునాఖాన్‌ను (మహమ్మద్‌బిన్ తుగ్లక్) కాకతీయ రాజ్యంపైకి పంపాడు. సా.శ. 1323లో జునాఖాన్ కాకతీయ రాజ్యంపై దండెత్తి, ప్రతాపరుద్రుని ఓడించి అతనిని అతని అనుచరగణాన్ని బందీలుగా ఢిల్లీకి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో నర్మదానదిలోకి ప్రతాపరుద్రుడు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. జునాఖాన్ వరంగల్ పేరును 'సుల్తాన్‌పూర్'గా మార్చి తన ప్రతినిధిని అక్కడ నియమించి అపార ధనరాసులతో ఢిల్లీ చేరుకున్నాడు. మార్గమధ్యలో ఒరిస్సా, బెంగాల్ మొదలైన ప్రాంతాలను జునాఖాన్ దోచుకున్నాడు. అయితే సా.శ. 1325లో జునాఖాన్ తన తండ్రిని చంపించి సింహాసనం ఆక్రమించాడని సమకాలీన చరిత్రకారులు ఇసామి, బదౌనీలు వ్రాసారు.

**2. మహమ్మద్‌బిన్ తుగ్లక్ సా.శ. 1325-1351):** ఇతడు అసమాన ప్రజ్ఞావంతుడు. తుర్కీ, పారశీకంలో పండితుడు. గణిత, ఖగోళ, తర్క, వైద్య, జాతక శాస్త్రాలను అధ్యయనం చేశాడు. చర్చావేదికల్లో పాల్గనేవాడు. కాని తొందరపాటు, ఇతరుల సలహాలు పాటించకపోవడం, ఏది మంచిదో, ఏది ఆచరించదగ్గదో, సాధ్యాసాధ్య విచక్షణ లేకపోవడం వల్ల ఇతని పాలనా సంస్కరణలు అన్ని విఫలమయ్యాయి. అందువల్లనే బరౌని ఇతన్ని 'సృష్టివైపరిత్యం' **(Wonder of Creation)** అన్నాడు. ఇతన్ని 'పిచ్చి సుల్తాన్' **(Capricious Sultan)** పురుద్ధగుణాల స్వభావుడిగా కూడా చరిత్రకారులు వ్యాఖ్యానించారు. తుగ్లక్ మధ్యయుగ భారతదేశ చరిత్రలో వివాదాస్పదమైన రాజు. ఇతనిని గురించి నాటి చరిత్రకారులు ఇసామి, బదాయినీలు అనేకాంశాలు ప్రస్తావించారు. సుల్తాన్ వ్యక్తిత్వం, పాలనా సంస్కరణలు వాటి వైఫల్యాలు గురించి వివరించారు. ఇతని పాలనా సంస్కరణల్లో రాజధాని మార్పిడి, రాగినాణేల సంస్కరణలు, రెవిన్యూ విధానాలు ప్రధానమైనవి. అయితే ఇవి విఫలం కావడంవల్ల ఇతనిని అసమర్థునిగా, పిచ్చివానిగా విరుద్ధ గుణాలు మూర్తిభవించిన వ్యక్తిగా అభివర్ణించడం జరిగింది.



**Muhammad-Bin-Tughlaq**

*Source: https://www.jagran.com/news/national-ncr-do-you-know-why-muhammad-bin-tughlaq-is-called-wise-fool-jagran-special-18622678.html*

**i) ఆశయాలు :** 1. భూగోళంలో 4వ భాగాన్ని జయించాలని,

2. సొలమాన్ రాజులాగా పాలించాలని,

3. మొత్తం ప్రపంచం పన్నులు కట్టాలని,

4. తన ఆజ్ఞకు అందరూ బద్ధులుగా ఉండాలన్న ఆశయాలు తుగ్లక్‌కు ఉన్నాయని బరౌని పేర్కొన్నాడు.

**మహమ్మద్‌బిన్ తుగ్లక్ పరిపాలనా సంస్కరణలు :** తుగ్లక్‌ది విశాలమైన సామ్రాజ్యం. దీనిని సమర్థవంతంగా పాలించాలనేది అతని లక్ష్యం. తుగ్లక్ విద్యావంతుడు. పర్షియా, అరబ్బీ, సంస్కృత గ్రంథాలను అధ్యయనం చేశాడు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించాలని భావించాడు. ఢిల్లీ కోశాగారాన్ని పటిష్టం చేయడానికి మొదట చర్యలు తీసుకున్నాడు. భారతదేశంలోనే సారవంతమైన భూములుగా పేరొందిన గంగా, యమునా నదీపరివాహక ప్రాంతంపై దృష్టి పెట్టాడు.

**ii) గంగా యమునా అంతర్వేదిలో పన్నులు పెంచడం :** ( సా.శ. 1326) సుల్తాన్ దిగ్విజయ యాత్రలకు, సైన్యసమీకరణకు, పాలనకు ధనం అవసరం అయింది. అందువల్ల గంగాయమునా అంతర్వేదిలో 10 నుంచి 20 రెట్లు శిస్తును పెంచాడని బరౌని పేర్కొనగా, కానీ

D) Chandawar

9. The Turkish Commandar who conquered Bihar and Bengal?

A) Ghazini Muhammad

B) Qutub-ud-din-Aibak

C) Bakhtiyar Khilji

D) Ikthiyar Muhammad

10. The Capital of Hindu Sagahiya Kingdom at the time of Muhammad's Invasions was?

A) Peshawar

B) Kabul

C) Punjab

D) Udabhandapuram or Und

**Answers:** 1) B

2) A

3) B

4) A

5) D

6) D

7) B

8) A

9) C

10) D

**Suggested Readings:**


1. A.B.M.Habibullah., Foundation of Muslim Rule in India

2. Ishwari Prasad., History of Medieval India from 647 to 1526 A.D

5-10% మాత్రమే పెంచాడని చరిత్రకారులు వ్యాఖ్యానించారు. అక్కడి రైతుల స్థితిగతులు అధ్యయనం చేసి వారికి కావాల్సిన వసతులు కల్పించాడు. కాలువలు పూడికలు తీయించాడు. నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరిచాడు. రైతులకు రుణసౌకర్యం కల్పించాడు. ఇక మంచి పంటలు పండుతాయని శిస్తు ఖచ్చితంగా వసూలు చేయమని అధికారులను ఆదేశించాడు.పన్ను వసూలులో కఠినంగా ఉండాలన్నాడు. అయితే నీటిపారుదల సౌకర్యాలు కల్పించినప్పటికీ వరదల తాకిడి ఎక్కువై పండిన పంటలు కొట్టుకుపోయి రైతులు నష్టపోయారు. ఈ పరిస్థితులు తుగ్లక్ దృష్టికి వెళ్లలేదు. అధికారులు తమకున్న ఆదేశాల మేరకు రైతులను పీడించి మరీ పన్నులు వసూలు చేసారు. తుగ్లక్ వ్యవసాయానికి చేసిన సహకారం, రైతుల పట్ల చూపిన ఉదారత ఎందుకూ కాకుండాపోయాయి. రైతులు సుల్తాన్‌ను తప్పు పట్టారు. ప్రభుత్వ వ్యతిరేకులుగా మారిపోయారు. రైతుల పరిస్థితి మెరుగుపర్చడానికి ఖర్చు అయితే అయ్యింది కానీ శిస్తు వసూలు ద్వారా పూడ్చుకుందామనుకున్నా లోటు పూడలేదు. ఈ పరిస్థితులు రాజ్యాన్ని ఆర్థికంగా దెబ్బతీసాయి. ఆ తరువాత వరుసగా అనావృష్టి పరిస్థితులు రాజ్యాన్ని కృంగదీసాయి. ఇవన్నీ తుగ్లక్ పాలన పట్ల వ్యతిరేకతను తీసుకువచ్చాయని చెప్పాలి. అయితే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి 'దివాన్‌ాకోహి'ని (వ్యవసాయశాఖ) ఏర్పాటు చేశాడు. వేలాది బంజరు భూములను సాగులోకి తెచ్చాడు. ఫలితంగా దాదాపు 60 వేల చదరపు మైళ్ళ విస్తీర్ణం గల భూమి సాగులోకి వచ్చింది, ఆదాయం పెరిగింది. కానీ రెవిన్యూ ఉద్యోగుల అవినీతి, స్వార్థం రైతులను వేధింపులకు గురిచేసింది. ఈ వేధింపులన్నీ సుల్తానుకు శాపంగా వర్తించాయి. అందువలన సుల్తాన్‌పై ప్రజలలో గౌరవం తగ్గింది. కొన్ని కోట్లు ఖర్చు చేసినా ప్రజల్లో అభిమానం లేకపోయింది.

**iii) రాజధాని మార్పిడి (1327-1335) :** 1206 నుండి భారతదేశానికి ఢిల్లీ రాజధాని, అయితే పలుమార్లు ఢిల్లీ విదేశీ దండయాత్రలకు గురవుతున్నది. ముఖ్యంగా మంగోలులు ఢిల్లీని దోపిడీ చేయడం పనిగా పెట్టుకున్నట్లు పలుమార్లు దాడుల పరంపర సాగుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో విదేశీయులకు అందుబాటులో లేని నగరం రాజధాని కావాలని తుగ్లక్ భావించి నూతన రాజధానిని దౌలతాబాద్‌కు (దేవగిరి) మార్చినట్లు ఫర్మానా విడుదల చేసాడు. ప్రభుత్వ కార్యాలయాలు, సిబ్బందితో పాటు ఢిల్లీ ప్రజలను కూడా దౌలతాబాద్ చేరుకోవాల్సి వచ్చింది. అయితే దారి పొడవునా వారికి ఆహారం, మంచినీళ్ళు, వసతి సౌకర్యాలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అంతేగాక దౌలతాబాద్ రాజధానిగా అంత సౌకర్యంగా లేదు. నూతన భవనాలు లేవు. ముఖ్యంగా వసతి, వాతావరణం నచ్చలేదు. మంచినీటి సమస్య జటిలమైంది. వేలాది మందికి నీటిసదుపాయాలు కల్పించడం సాధ్యపడదని తెలిసిన తుగ్లక్ రాజధానిని మరలా ఢిల్లీకి మార్చినట్లు ప్రకటించారు. దీనితో ప్రజల్లో విసుగు, అసహనం కలిగాయి. ప్రజలలో అసంతృప్తి చెలరేగింది. ఖజానా దివాలా తీసింది. సుల్తాన్ చర్యలను ప్రజలు అనుమానించడం ప్రారంభించారు. దౌలతాబాద్ వృధా ప్రయాసకు చిహ్నంగా మిగిలిందని 'లేన్‌పూల్' అనే చరిత్రకారుడు వ్యాఖ్యానించాడు. రాజధాని మార్పిడి ప్రయోగం విఫలమయింది.

**iv) రాగి నాణేల ముద్రణ ( సా.శ. 1329-30):** తుగ్లక్ సింహాసనం అధిష్టించే నాటికి బంగారం, వెండి లోహాల కొరత ఏర్పడింది. అప్పటికే ప్రపంచంలో కాగితపు కరెన్సీ అమలులోకి వచ్చింది. దానధర్మాలు, రాజధాని మార్పు, క్షామాలు, మంగోలుల దాడులు, సైనికఖర్చు పెరగడం వల్ల ఖజానాను నింపడానికి బంగారు, వెండి నాణేలకు బదులు 'రాగి నాణేలను' ముద్రించాడు. చైనాలో కుబ్లైఖాన్, పర్షియాలో కైటుఖాన్‌లు కాగితపు కరెన్సీని ప్రవేశపెట్టగా, దీని ప్రభావం తుగ్లక్‌పై పడింది. దీనార్ అనే కొత్త నాణేన్ని ప్రవేశపెట్టి బంగారు నాణేనికి గల విలువను ఇచ్చాడు. దీనివల్ల కోలుకోలేని దెబ్బతగిలింది. తుగ్లక్ స్వతహాగా విద్యావేత్త కావడం చేత ద్రవ్య విధానంలో నూతన పరిశోధనలకు అవకాశం కల్పించాడు. బంగారు, వెండి నాణాలకు బదులుగా రాగి నాణాలు ముద్రించి చలామణిలోకి తెస్తే బంగారం, వెండి కొరత తగ్గుతుందని భావించాడు. వెంటనే ఆచరణలో పెట్టాడు. అందుచేతనే ఆధునిక చరిత్రకరారులు ఇతనిని 'ప్రిన్స్ ఆఫ్ మనియర్స్' అని పొగిడారు. అయితే భారతదేశంలో ముద్రణ విధానం కుటీరపరిశ్రమగా ఉందని ప్రతి కంసాలి ఇల్లు టంకశాలగా మారుతుందని ఊహించలేకపోయాడు. దీనితో ద్రవ్యానికి చలామణి పోయింది. ధరలు పెరిగాయి. ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. ప్రభుత్వం దివాలా తీసింది. పరిస్థితిని చక్కదిద్దే ఉద్దేశంతో సుల్తాన్ రాగి నాణాలకు బదులు బంగారు నాణేలు చెల్లించే పని చేసాడు. దీనిని ప్రజలు మరింత వినియోగించుకొని తుగ్లక్‌ను, ప్రభుత్వాన్ని దోపిడీ చేసారు. కోశాగారం దివాలా తీసింది. అయితే ఈ విధానం తప్పుకాదు కానీ, అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోలేకపోవడం వలన ఈ విధానం విఫలమైంది. అందుకనే చరిత్రకారులు తొందరపడి 500 సంవత్సరాలు ముందు పుట్టేసిన ఆర్థిక సంస్కర్త తుగ్లక్ అని చమత్కరిస్తారు. ప్రభుత్వం తప్ప ఎవ్వరూ నాణేలు ముద్రించరాదని ఫర్మానా (ఆజ్ఞ) జారీచేయలేదు. దొంగనాణేలు ముద్రించిన వారిపై చర్యలు తీసుకోలేదు. దీనివల్ల ప్రతి ఇల్లు టంకశాలగా మారి కుప్పలు తెప్పలుగా రాగి నాణేలు ముద్రించారు. దీనివల్ల విలువ పడిపోయింది. వర్తక, వాణిజ్యం, విదేశీ వ్యాపారం దెబ్బతిన్నది. సుల్తాన్‌కు ముందుచూపు లేకపోవడం వల్ల ఈ సంస్కరణ పూర్తిగా విఫలం అయింది.

# Delhi Sultanate: Balban, Alla-ud-din-Khilji, Muhammad-bin-Tughlaq and Firuz Tughlaq

2.0 Objectives and Learning outcomes

2.1 Introduction

2.2 Qutb-ud-din-Aibak

2.2.1 As a Royal Representative

2.2.2 As a Sultan

2.3 Aram Shah

2.4 Iltutmish

2.4.1 Achievemnets of Iltutmish

2.5 Rukn-ud-din-Firuz Shah

2.6 Razia Sultana

2.6.1 Steps Taken by Razia Sultana

2.7 Baharam Shah

2.8 Alla-ud-din-Masud-Shah

2.9 Nasir-ud-din-Mohammad

**2.10 Ghiyas-ud-din-Balban**

2.10.1 Problems faced by Balban

2.10.2 Acts of Balban

2.10.3 Administrative Actions

**V) సాంఘిక - న్యాయ సంస్కరణలు :** పరమత సహనం పాటించాడు. 'హోళీ' పండుగలో పాల్గన్న మొదటి ఢిల్లీ సుల్తాన్. 'ఖలీఫా' పేరును నాణేలపై ముద్రించాడు. దివాన్‌ఇఖాజి వద్ద న్యాయవిచారణ చేశాడు. సదర్‌ఇజహాన్ అనే న్యాయమూర్తిని నియమించాడు. శిక్షలు కఠినంగా ఉండేవి. 'డాక్' చౌకీని (తపాల విధానం) కొనసాగించాడు.

**vi) దండయాత్రలు :** తుగ్లక్ ఖురసాన్, ఇరాక్ ఆక్రమణకు 3.75 లక్షల సైన్యానికి ముందుగా జీతం చెల్లించి తరువాత విరమించుకున్నాడు. సా.శ. 1337లో నాగర్‌కోట్‌ను ఆక్రమించి తిరిగి ఇచ్చివేశాడు. సా.శ. 1337-38లో 'కారాజల్' ప్రాంతంపై దాడిచేయగా విపరీత సైన్యనష్టం జరిగింది. చైనా, ఖోరసాన్‌పై దాడులు విఫలమయ్యాయి.

**vii) తిరుగుబాట్లు :** మహమ్మద్‌బీన్ తుగ్లక్ దక్షిణాదిలో తన సార్వభౌమాధికారాన్ని ఏర్పాటు చేసాడు. కానీ అతని పాలనాకాలంలోనే అనేక తిరుగుబాట్లు చోటు చేసుకున్నాయి. సుల్తాన్ మేనత్తకొడుకు బహాఉద్దీన్ గుర్షప్స్ (1326), కిష్లూఖాన్ (1327-28), జియాఉద్దీన్ హసన్‌షా (1335), ఫకృద్దీన్, ఐన్-ఉల్-ముల్క్ ముల్తానీ, కృష్ణనాయక (1343-44), కుతుబ్‌ఖాన్ మొదలగు వారు తిరుగుబాటు చేశారు. స్వతంత్ర్య రాజ్యాలు వెలిసాయి. సింద్, ముల్తాన్, మాచార్, ఓరుగల్లు, అయోధ్య, గుల్బర్గాలు స్వతంత్ర్య రాజ్యాలుగా ప్రకటించుకున్నాయి. గుజరాత్‌లో 1351లో ధాగి నాయకత్వంలో తిరుగుబాటు జరిగింది. దానిని అణచివేయడానికి సుల్తాన్ వెళ్లాడు. అక్కడే జబ్బుపడి క్రీ. 1351లో మరణించాడు. సుల్తాను మరణించాడని తెలిసి ఎవరూ చింతించలేదట. ప్రజల బాధలు అతనికి, అతని బాధలు ప్రజలకు తప్పాయని అతని మరణాన్ని గూర్చి లేన్‌పూల్ అనే చరిత్రకారుడు అభిప్రాయపడినాడు. తుగ్లక్ సద్గుణ సంపన్నుడు, ప్రతిభావంతుడు, బహుభాషా కోవిదుడు, జ్ఞానసంపన్నుడు. కాని విజ్ఞత, వివేకం ప్రదర్శించలేకపోవడంతో విఫలమయ్యాడు. బరౌని ఇతన్ని అరిస్టాటిల్‌తో పోల్చాడు.

**3. ఫిరోజ్‌షా తుగ్లక్ ( సా.శ. 1351-1388) :** మహమ్మద్‌బీన్ తుగ్లక్ మరణించిన తరువాత అతని పినతండ్రి కుమారుడు ఫిరోజ్‌షా తుగ్లక్ పాలకుడిగా వచ్చాడు. ఇతడు మహమ్మద్‌బీన్ తుగ్లక్ కొలువులో పనిచేసాడు. ఇతడు సింహాసనానికి రావడానికి ఢిల్లీ సర్దారుల సహకారం లభించింది. ఫిరోజ్‌షాకు ఇస్లాం పట్ల విధేయత, శాంతియుత విధానాల పట్ల గౌరవం కలవాడు. షరియత్ ప్రకారం రాజ్యపాలన చేస్తానని ప్రకటించాడు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాడు. ఖలీఫాను గౌరవించాడు. ఖలీఫా ఇతనిని నాయబ్‌ఇఅమీర్‌ఉల్ ఫిరోజ్ అనే బిరుదునిచ్చి సత్కరించాడు. ఇతనికి ప్రధానిగా ఖాన్‌ఇజహన్‌మక్బూల్ పనిచేసాడు.

ఫిరోజ్‌షా అధికారానికి రాగానే బెంగాల్ పాలకుడు హాబీ ఇలియాస్ తిరుగుబాటు చేశాడు. దానితో ఫిరోజ్‌షా 1353లోను, 1360 లోను దాడులు చేసిననూ తిరుగుబాటును అణచలేకపోయాడు. హిందువులపై జిజియా పన్ను విధించాడు. జాగీర్దారీ విధానాన్ని పునరుద్ధరించాడు. సైనికులకు జీతాలిచ్చే పద్ధతిని రద్దు చేసాడు. నీటిపారుదల అభివృద్ధి కొరకు యమునా నది నుంచి ఫిరోజాబాద్‌కు, సట్లెజ్ నది నుంచి మాంఘీర్ వరకు, మండవ నుంచి హిస్సార్ వరకు కాలువలు తవ్వించాడు. వ్యాపారాన్ని ప్రోత్సహించాడు. ఆదా, బిఖ్ అను నాణేలు వెండి, రాగి మిశ్రమంతో విడుదల చేసాడు. దివాన్-ఇ-ఖైరాత్ (దానధర్మాల శాఖ) అను శాఖను స్థాపించాడు. 200 సరాయిలు కట్టించాడు. సుందరమైన తోటలను ఏర్పాటు చేయించాడు. ఇతని పాలనా కాలంలో ఫిరోజాబాద్, హిస్సార్, జాన్‌పూర్ లాంటి నూతన నగరాలు వెలిసాయి. ఇతని పోషణలో లక్ష ఎనభై వేల మంది బానిసలుండేవారని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. ఫిరోజ్‌షా కవి, పండితుడు. తన ఆత్మకథను 'ఫతూహాత్-ఇ-ఫిరోజ్‌షాహి' పేరుతో తానే వ్రాసుకున్నాడు. ఇతని ఆస్థానంలో బరౌని, సిరాజ్, ఆసీఫ్ వంటి ప్రసిద్ధ చరిత్రకారులు ఉన్నారు. ఇతడు 'దివాన్-ఇ-బందగాన్' అనే బానిసశాఖ స్థాపించాడు. అశోకుని రెండు స్తంభాలను మీరట్, తోప్రాల నుంచి ఢిల్లీకి తెచ్చాడు. సరాయిలు అనే ధర్మశాలలు నిర్మించాడు.

సా.శ. 1388లో ఫిరోజ్‌షా మరణించిన తరువాత అసమర్థ వారసులు సా.శ. 1414 వరకు ఢిల్లీని పరిపాలించారు. అయితే 1398లో జరిగిన తైమూర్ దండయాత్రలు ఢిల్లీ రాజ్యానికి తీవ్ర నష్టం కలిగించాయి. ఖజీర్‌ఖాన్ - చిట్టచివరి తుగ్లక్ వంశ పాలకుడైన దౌలత్‌ఖాన్‌ను ఓడించి సయ్యద్ వంశ పాలనను ఢిల్లీలో ప్రారంభించాడు.

**సయ్యద్ వంశం ( సా.శ. 1414-1451):**

తుగ్లక్ వంశం అంతమైన తరువాత ఖజీర్‌ఖాన్‌తో సయ్యద్ వంశపాలన ప్రారంభమైంది. ఇతని అసమర్థత కారణంగా మాళ్వా, గుజరాత్, జాన్‌పూర్ పాలకులు స్వతంత్రత ప్రకటించుకున్నారు. సా.శ. 1421లో మేవార్‌పై దాడి చేసి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో అనారోగ్యంతో ఖజీర్‌ఖాన్ మరణించాడు. ఖజీర్‌ఖాన్ వారసులు ముబారక్‌షా ( సా.శ. 1421-1434) 'దయామయుడు'గా పేరుపొందాడు. 'ముబారకాబాద్' నిర్మించాడు. తరువాత మహమ్మద్‌బీన్ ఫరీద్ ( సా.శ. 1434-1441), అల్లాఉద్దీన్-ఆలమ్‌షా ( సా.శ. 1441-1451)లు పాలించారు. ఆలమ్‌షా సయ్యద్ వంశంలో చివరివాడు. వీరంతా అసమర్థులు. రాజకీయ అస్థిరతను అరికట్టలేకపోయారు. చివరికి సా.శ. 1451లో లాహోర్, సర్‌హింద్ రాష్ట్రాల గవర్నర్‌గా పనిచేసిన బహలాల్ లోడి అల్లాఉద్దీన్ ఆలంషాను ఓడించి ఢిల్లీ సింహాసనంపై లోడి వంశ అధికారాన్ని స్థాపించాడు.

2.10.4 Military Power

2.10.5 Royal Prestige

2.10.6 Rebellion Suppression

2.10.7 Mangol Invasions

2.10.8 Estmate of Balban

2.11 Kaikushrau

2.12 Kaiqubad

2.13 Khalji Dynasty: Jalal-ud-din-Khilji

**2.14 Alla-ud-din-Khilji**

2.14.1 Military Expedations

2.14.2 Invasions of North India

2.14.3 Conquest of Gujarath

2.14.4 Invasion of Ranthambor

2.14.5 Invasion of Mewar

2.14.6 Conquest of Malwa

2.14.7 Conquest of Jalor

2.14.8 Invasion of Sevana

2.14.9 Southern Invasions

2.14.10 Invasion of Devagiri

2.14.11 Invasion of the Kakatiya Kingdom

2.14.12 Invasion of Dwarasamudram

2.14.13 Conquest of Madura

2.14.14 Mongol Invasions

**లోడి వంశం ( సా.శ. 1451-1526):** వీరు ఆఫ్ఘన్ తెగకు చెందినవారు. లోడి వంశస్తులు ఢిల్లీని దాదాపు 76 సం॥లు పరిపాలించారు. ఢిల్లీ సుల్తానులలో లోడి వంశం చివరిది.

**1.బహలాల్ లోడి ( సా.శ. 1451–1489):** బహలాల్ లోడి, లోడి వంశంస్థాపకుడు. అప్పటికే వజీరుగా పనిచేస్తున్న హమీద్‌ఖాన్‌ను పదవి నుంచి తొలగించాడు. ఇతడు జాన్‌పూర్‌పై దాడిచేసి ఢిల్లీ సామ్రాజ్యంలో కలిపివేసాడు. దీని పాలకుడు హుస్సేన్‌షాను యుద్ధంలో ఓడించాడు. తరువాత గ్వాలియర్‌పై దండయాత్ర చేసి ఆక్రమించాడు. ఇతడు ప్రతిభావింతుడే అయినప్పటికీ తన పరిపాలనా కాలంలో ఢిల్లీ వైభవాన్ని తిరిగి తీసుకురాలేకపోయాడు.

**2. సికిందర్ లోడి ( సా.శ. 1489–1517):** బహలాల్ లోడి తరువాత అతని కుమారడు నిజామ్‌ఖాన్ సికిందర్ లోడి అనే బిరుదులో సింహాసనానికి వచ్చాడు. ఇతడు 'షరియత్' ప్రకారం పరిపాలించాడు. అసలు పేరు 'నిజాం ఖాన్'. ఇతను మహమ్మదీయ మతదురభిమాని. అనేక హిందూ దేవాలయాలను పడగొట్టాడు. మధుర, నాగర్‌కోట, చందేరిలలోని దేవాలయాలు ధ్వంసం చేసాడు. యమునా నదిలో స్నానాలు చేయుట నిషేధించాడు. హిందువుల గడ్డాలు తొలగించవద్దని మంగళ్ళను ఆదేశించాడు. ఇతడే ఆగ్రా నగరాన్ని 1504లో నిర్మించాడు.

**3. ఇబ్రహీం లోడి ( సా.శ. 1517-1526)** సికిందర్ లోడి కుమారుడు ఇబ్రహీం లోడి. తండ్రి తదనంతరం ఢిల్లీ సింహాసనమధిష్టించాడు. నిరంకుశంగా పాలించాడు. సుల్తానుకు ఇబ్బందులు కలిగించే ఢిల్లీ సర్దారుల పట్ల క్రూరంగా వ్యవహరించాడు. తన సోదరులు జాన్‌పూర్ గవర్నర్ జలాల్, గ్వాలియర్ గవర్నర్ ఆజమ్‌లను క్రూరంగా శిక్షించాడు. ఇతడు ముక్కోపి. ఇతని బంధువులు ఇతని ధోరణితో విసిగిపోయారు. మరో సోదరుడు దౌలత్‌ఖాన్ లోడి విదేశీయుడైన బాబరును భారతదేశంపైకి రావలసిందిగా ఆహ్వానించాడు. దీనితో బాబరు 1525లో ఢిల్లీవైపు తన సైన్యాలను నడిపించాడు. తరువాత 1526లో ఢిల్లీపై బాబరు దండెత్తి మొదటి పానిపట్టు యుద్ధంలో ఇబ్రహీం లోడిని ఓడించి చంపాడు. దీనితో ఢిల్లీపై లోడిల పాలన అంతం కావడమే కాకుండి ఢిల్లీ సుల్తానుల పాలన కూడా అంతమైపోయిందని చెప్పాలి. దీని స్థానంలో మొగల్ పాలన ప్రారంభమైంది.

ఢిల్లీని పాలించిన చివరి రెండు రాజవంశాలు సయ్యద్, లోడి వంశాల రాజులు బలహీనులు. ఢిల్లీ సామ్రాజ్యంలోని సామంతులు స్వతంత్ర్యాన్ని ప్రకటించుకుంటుంటే వాటిని వెనక్కి తెచ్చి సామ్రాజ్యంలో కలిపి పటిష్టం చేసే పనిచేయలేదు. వీరంతా వీలైనంత వరకు సమయమంతా తిరుగుబాట్లను అణచడానికి వెచ్చించారు. దీనితో ఢిల్లీ సామ్రాజ్యం పతనమైంది.

**2.15 Administrative Reforms of Alla-ud-din-Khilji**

2.15.1 Sultan

2.15.2 Council of Ministers

2.15.3 State Administration

2.15.4 Rule of Law

2.15.5 Police and Spy Network

2.15.6 Revenue Reforms

2.15.7 Strict on Hindus

2.15.8 The Aristocracy

2.15.9 Military Reforms

2.15.10 Market Reforms

2.15.11 Social Reforms

2.15.12 Literature Patronage

2.15.13 Patronage of Architecture

2.16 Qutb-ud-din-Mubarak-Shah

2.17 Nasir-ud-din-Kushrau-Shah

2.18 Tughlaq Dysnasty: Ghiyas-ud-din-Tughlaq

**2.19 Mohammad-bin-Tughlaq**

2.19.1 Sources of Mohammad-bin-Tuglaq

2.19.2 Mohammad-bin-Tughlaq Ambitions

2.19.3 Administrative Reforms of Mohammad-bin-Tughlaq

2.19.4 Domestic Policy

2.19.5 Taxes in Ganga-Yamuna Doab

# ఢిల్లీ సుల్తానుల పాలన

## సామాజిక, ఆర్థిక, మత, సాంస్కృతిక పరిస్థితులు

### పరిచయం

సా.శ. 1206లో ప్రారంభమైన ఢిల్లీ సుల్తానుల యుగం సా.శ. 1526 వరకు కొనసాగింది. దాదాపు 320 సంగలు ఢిల్లీ రాజధానిగా బానిస, ఖిల్జీ, తుగ్లక్, సయ్యద్ మరియు లోడి రాజవంశాలు పాలించాయి. బానిస వంశంలోని మొదటి సుల్తాన్ కుతుబుద్దీన్ ఐబక్ నుంచి లోడి వంశంలోని చివరివాడు ఇబ్రహీం లోడి వరకు అనేక మంది సుల్తాన్‌లు ఢిల్లీని పాలించారు. వీరి పరిపాలన అంతా చాలా వరకు ఏకరూపకత కలిగి ఉంది. పరిపాలనా సంస్కరణల్లో మాత్రం అనేక వ్యత్యాసాలున్నాయి. బాల్బన్, అల్లాఉద్దీన్ ఖిల్జీ, ఫిరోజ్‌షా తుగ్లక్ లాంటి వారు పాలనలో తమదైన ముద్రను వేశారు. కేంద్ర, రాష్ట్ర, స్థానిక పాలన మొదలగు అంశాలలో అందరూ ఒకేవిధమైన పాలనా విధానాన్ని అనుసరించారు. ఢిల్లీ సుల్తానుల యుగంలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా అనేక మార్పులు సంభవించాయి. ఢిల్లీని పాలించిన సుల్తానులందరు మతాధికార సామ్యంగా లేదా కేంద్రీకృత, నిరంకుశంగా పాలించారు. వీరి కాలంలో నిర్మించిన కట్టడాలు, నిర్మాణాలు ఆనాటి వాస్తు శిల్పకళాభివృద్ధిని తెలియజేస్తూ నేటికి భారతీయ వారసత్వ సంస్కృతికి ప్రతీకలుగా నిలిచాయి.

ఢిల్లీ సుల్తానుల పరిపాలన చరిత్ర తెలుసుకోవడానికి సాహిత్య, పురావస్తు ఆధారాలు తోడ్పడుతున్నాయి. చాచ్ నామ, అల్‌బేరూని 'తారిఖ్ – ఏ– హింద్, ఉద్బీ తారీఖ్–యామిని, బరని తారీక్–ఇ–ఫిరోజ్ షాహి, నిజామి తాజుల్ మాసీర్, అమీర్ ఖుస్రూ ఖాజా–యిన్–ఉల్–ఫుత్, తుగ్లక్ నామా, ఇంకా ఎంతో మంది రచయితలు రాసిన గ్రంథాలు ఢిల్లీ సుల్తానుల చరిత్రకు ప్రధాన ఆధారాలుగా పేర్కొనవచ్చు. ఇవి అన్ని పర్షియా, అరబిక్, ఉర్దూ, తుర్కీ భాషలలో ఉన్నాయి. పురావస్తు ఆధారాలలో ఢిల్లీ సుల్తానులు నిర్మించిన అన్ని రకాల కట్టడాలు నేటికి ఉన్నాయి. ఇవేగాక ఢిల్లీ సుల్తానులు విడుద**ల చేసిన ఫర్మాణాలు, నాణెలు ఢిల్లీ సుల్తానుల చరిత్రను తెలుసుకోవడానికి ప్రధాన ఆధారాలుగా పేర్కొనవచ్చు. విదేశీరచనలు కూడా** కొంత వరకు ఢిల్లీ చరిత్ర పున:నిర్మాణానికి తోడ్పడుతున్నాయి.

#### ఢిల్లీ సుల్తానుల పరిపాలనా విధానం :


Delhi Sultanate Court

*Source: https://www.indianetzone.com/46/society_delhi_sultanate.ht*

ఢిల్లీ సుల్తానుల సామ్రాజ్య పాలన సుమారు మూడు శతాబ్దాల వరకు కొనసాగింది. ఇస్లాం మతరపరమైన చట్టాలపైన పాలన ఆధారపడి ఉండేది. రాజ్యాన్ని ఖలీఫాల ద్వారా కాని లేక సుల్తానులు స్వతంత్రంగా కాని పరిపాలించేవారు. ఖలీఫాలు లేక సుల్తానులు కేవలం భగవంతునికి ప్రతినిధులు మాత్రమే. వారికి స్వతంత్ర ప్రతిపత్తి లేదు. ఇస్లాం చట్టంలో నిర్దేశించిన భగవంతుని కోరిక ప్రకారం వారు రాజ్యాన్ని పరిపాలించేవారు. ఢిల్లీ సుల్తానులు తురుష్క, పారశీక పరిపాలన విధానాన్ని, భారతీయ పరిపాలనలతో జోడించారు. హెచ్చు జీతాలు, అధికారంతో ఉన్నత ఉద్యోగాలు ముస్లింలకు కేటాయించేవారు. ఢిల్లీ సుల్తానులు తాము ఖలీఫాకు ప్రతినిధులమని, సహాయకులమని, ఉ ఫఖలీఫాలని చెప్పుకొనేవారు. కుతుబుద్దీన్ ఐబక్, అల్లాఉద్దీన్ ఖిల్జీ, ముబారక్‌లు తప్ప మిగిలిన

ఢిల్లీ సుల్తానులు ఖలీఫా నామమాత్రమైన అధికారాన్ని గుర్తించి

అతన్ని గౌరవించారు.

**1. కేంద్రం :** ఢిల్లీ సుల్తానులలో అల్లాఉద్దీన్ ఖిల్జీ, ఫిరోజ్‌షా తుగ్లక్, సికిందర్ లోడి లాంటి వారు సమర్ధవంతమైన పరిపాలనా విధానాన్ని నెలకొల్పారు.

**2. సుల్తాన్ :** ఢిల్లీ సామ్రాజ్యానికి అధినేత సుల్తాన్. సిద్ధాంతపరంగా సుల్తాన్ ఖురాన్ అనుసరించి పరిపాలించాడు. నిరంకుశుడుగా వ్యవహరించేవాడు. అన్ని అధికారాలు అతనిలో కేంద్రీకరించబడియుండేవి. అతడు రాజ్యాధినేత, సర్వసైన్యాధ్యక్షుడు. అతని ఇష్టమే చట్టం.

2.19.6 Transfer of Capital

2.19.7 Introduction of Token Currency

2.19.8 Liberal Administration

2.19.9 Social and Religious Reforms

2.19.10 Foreign Policy

2.19.11 Revolts

2.19.12 Conclusion

**2.20 Feruz-Shah-Tughlaq**

2.20.1 Enthronement

2.20.2 Invasions-Conquests

2.20.3 Administration of Firuz Shah Tughlaq

2.20.4 Economic Reforms

2.20.5 Agriculture Reforms

2.20.6 Judicial Reforms

2.20.7 Educational Reforms

2.20.8 Public Works

2.20.9 Patronage of Learning

2.20.10 Slave System

2.20.11 Coins

2.20.12 Religious and Welfare Measures

2.20.13 Estimate of Firuz-Tughlaq

2.21 Fall of Tughlaq Dysnasty

2.22 Timur Invasions

అతని ఆజ్ఞలను శిరసావహించటం ప్రతివారి కర్తవ్యం. దార్-ఉల్-హర్బను (ఇస్లామేతర ప్రాంతం) దార్-ఉల్-ఇస్లాం (ఇస్లాం ప్రాంతం)గా మార్చటం సుల్తాన్ లక్ష్యం. కొన్ని సందర్భాలలో ప్రభువర్గం వారు సుల్తాన్ అధికారంపై పరిమితి విధించేవారు. వీరిలో కొంత మంది కొన్ని శాఖలకు అధిపతులుగా ఉండేవారు. కాని కొందరు సుల్తాన్‌కు సమానులుగా భావించుకొని అధికారం కోసం ప్రాకులాడేవారు. సుల్తాన్ బలహీనుడైతే ప్రభువర్గం బలవంతులై అధికారం హస్తగతం చేసుకొనేవారు. సుల్తాన్ అధికారంపై ఉలేమాల, ప్రభువర్గం, సిద్ధసైన్యం యొక్క ప్రభావం కూడా ఉండేది. ఉలేమాలు నాడు రాజకీయ రంగంలో ముఖ్యమైన పాత్రను పోషించేవారు. ఆనాడు వారసత్వపు హక్కులేదు. బలవంతునిదే రాజ్యం అనే సూత్రంపై రాజ్యాధికారం ఆధారపడింది. దీనికి తోడు ప్రభువర్గం వారు సుల్తాన్ పదవీ నియామకంలో కీలకమైన పాత్ర వహించారు. సుల్తాన్ పరిపాలన అతని సైనిక శక్తిపైనే ఆధారపడియుండేది. ఢిల్లీ సుల్తానుల ఆస్థానం ఆడంబరంతో, వైభవోపేతంగా విలసిల్లి సుప్రసిద్ధమయ్యింది.

**3. మంత్రులు – అధికారాలు :** మంత్రులు సుల్తాన్‌కు సలహాలిచ్చి, పరిపాలనలో తోడ్పడేవారు. కాని వారి సలహాలను తప్పకుండా పాటించవలసిన అవసరం సుల్తాన్‌కు లేదు. ఆనాటి పరిపాలనలో ముఖ్య పాత్రవహించిన వారు ఈ క్రింద పేర్కొన్నవారు.

**1. వజీర్ :** ఇతడు ప్రధామంత్రి, ప్రజలకు సుల్తాన్‌కు మధ్య వారధి లాంటివాడు.

**2. దివాన్-ఇ-రిసాలత్ :** ఇతడు విదేశాంగ మంత్రి.

**3. సదర్-ఉస్-సదర్ :** సాధారణముగా సదర్-ఉస్-సదర్, దివాన్-ఇ-ఖాజా అనే రెండు ఉద్యోగాలను ఒకరికే ఇచ్చేవారు. సదర్-ఉస్-సదర్ ఇస్లాం నీతినియమాలను అమలుపరచాలి. దివాన్-ఇ-ఖాజాకు అధిపతి ఖాజీుఖామమాలిక్.

**4. దివాన్-ఇ-ఇన్‌షా :** ఇతడు రాచరిక ఉత్తరప్రత్యుత్తరాల మంత్రి. సుల్తాన్ ఉత్తర్వులను ఈ శాఖ తయారుచేసేది.

**5. దివాన్-ఇ-ఆరిజ్:** దీనిని యుద్ధమంత్రిత్వ శాఖ అని అంటారు. దీనికి అధిపతి ఆరిజ్-ఇ-మమాలిక్. ఇతడు సైనిక మంత్రి. యుద్ధనిర్వహణ, సైన్యసమీకరణ ఇతని విధులు.

**6.నాయిబ్-ఉల్-మమాలిక్ :** ప్రభువర్గంలోని వారిని ఈ ఉద్యోగంలో నియమించేవారు. సుల్తాన్ అనుసరించి ఈ ఉద్యోగి అధికారాలు మారేవి. సుల్తాన్ రాజధానిలో లేనప్పుడు ప్రతినిధిగా ఇతడు వ్యవహరించేవాడు.

**7. బరీద్-ఇ-మమాలిక్ :** ఇతడు వార్తా విభాగానికి అధిపతి. సామ్రాజ్యంలో జరిగే అన్ని విషయాలను సుల్తాన్‌కు నివేదించడం ఇతని విధి. ఇతనికి సహాయకంగా స్థానిక 'బరీదులు' ఆయా ప్రాంతాలలో ఉండేవారు.

**8. వకీల్-ఇ-దర్ :** అంత:పురంలో సుల్తాన్ పరిచారకుల వేతనాలను, అంత:పుర వ్యవహారాలను పర్యవేక్షించే అధికారి.

**9. సర్-ఇ-జందర్:** ఇతడు న్యాయస్థానానికి అనుబంధంగా ఉండేవాడు. సుల్తాన్ రక్షకభటులైన జందరులు ఇతని పర్యవేక్షణలో ఉండేవారు. సుల్తాన్‌ను కాపాడటం ఇతని విధి.

వీరు కాకుండా అమీర్‌ాఖాఅఖురా (అశ్వశాఖాధిపతి), శహనాహాఖాపిలాన్ (గజాధ్యక్షుడు), అమీర్‌ాఖాషికార్(వేట) అనే ఉద్యోగులుండేవారు.

**4. రాష్ట్రపరిపాలన :** రాష్ట్ర ప్రభుత్వాధిపతిని 'వలి' లేదా 'ముక్తి' అంటారు. రాష్ట్రానికి సైన్యాధిపతి, ఢిల్లీ సామ్రాజ్యం ప్రారంభంలో 'రాజ్యాన్ని' సైనిక విభాగాలుగా విభజించారు. కాని అల్లాఉద్దీన్ కాలంలో సామ్రాజ్యం పదకొండు రాష్ట్రాలుగా, మహమ్మద్‌బిన్ తుగ్లక్ కాలంలో ఇరువైమూడు రాష్ట్రాలుగా విభజించబడ్డాయి. ప్రతి రాష్ట్రానికి రాష్ట్ర పాలకుడు (గవర్నర్) అధిపతి. ఇతడు ఆ రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పి, రాచరిక ఆజ్ఞలను అమలుపరచేవాడు. సుల్తాన్‌కు సైనికంగా సహాయం చేసేవాడు. సుల్తాన్ గూఢాచారుల ద్వారా రాష్ట్రపాలకులను గురించి తెలుసుకొనేవాడు. అతడు సుల్తాన్‌కు మాత్రమే జవాబుదారీగా ఉండేవాడు.

**5. స్థానిక ప్రభుత్వం :** ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో స్థానిక ప్రభుత్వ వ్యవస్థ మొగల్ రాజులకాలంలో చెందినంత అభివృద్ధిని చెందలేదు. ప్రతి రాష్ట్రాన్ని కొన్ని 'షిక్'లుగా విభజించారు. 'షిక్' అనే విభాగానికి అధికారి 'షిక్‌దార్'. తన విభాగంలో శాంతిభద్రతలను పరిరక్షించడం 'షిక్‌దార్' ముఖ్యమైన బాధ్యత.

అనేక గ్రామాలను ఒక 'పరగణా'గా ఏర్పాటు చేయడం జరిగింది. 'పరగణా'కు 'కస్బా' అనే పేరు కూడా ఉంది. ఒక 'పరగణా'లో వంద గ్రామాలుండేవని ఇబన్‌బతూతా రాశాడు. 'అమీల్', 'ముస్రిఫ్', 'ఖజాన్‌దార్', 'ఖాజీ', 'పరగణా'లోని ముఖ్యమైన అధికారులు. 'అమీల్' రెవిన్యూ అధికారి. 'ముస్రిఫ్' ప్రభుత్వ జమాఖర్చు లెక్కలు వ్రాసే గణాంక అధికారి. 'ఖజాన్‌దార్', ప్రభుత్వ ఖజానా అధికారి. 'ఖాజీ' న్యాయాధిపతి. పరిపాలనా క్రమానుగత శ్రేణిలో చివరిది గ్రామం. గ్రామ వ్యవహారాలను చౌదరీ, పట్వారీలు నిర్వహించేవారు. గ్రామ

2.23 Sayyid Dynasty: Khizr Khan

2.24 Mubarak Shah

2.25 Muhammad Shah

2.26 Alam Shah

2.27 Lodi Dynasty

2.28 Bahalal Lodi

2.29 Sikinder Lodi

2.30 Ibrahim Lodi

2.31 Short Questions

2.32 Essay Questions

2.33 Multiple Choice Questions

2.34 Important Terms

2.35 Suggested Readings

**2.0 Objectives:** After completion of the chapter, the students will be able to:

- Explain the establishment of Delhis sultanate
- Analyse the role of different dysnasties and their administrative Reforms
- Understand the extent and fall of different dynasties in chronological order

**Learning Outcomes**:

After successful completion of this chapter, the student will be able to:

- ✓ Develop the better understanding of the foundation of Delhi sultanate
- ✓ Understand the Slave, Khalji, Tughlaq, Sayyid and Lodi Dysnasties and their rulers.
- ✓ Learn the Reformes of Balban, Alla-ud-din-Khilji, Mohammad-bin-Tughlaq and Firuz Shah Tughlaq.
- ✓ Evaluate the causes for downfall of dynasties and their consequences.

పంచాయితీలు పరిపాలన, న్యాయసంబంధమైన విషయాలను చూసేవి. సాధారణంగా రాజకీయ మార్పుల వలన గ్రామ పాలనలో ఎట్టి మార్పులేదు. ఆనాడు ప్రభుత్వ ఆదాయానికి మూలం గ్రామం. కాని దాని అభివృద్ధి నిర్లక్ష్యం చేయబడింది. స్థానిక ప్రభుత్వ యంత్రాంగంలో కొత్వాల్ కూడా ఒక ప్రముఖ అధికారి. అతడు పట్టణ పోలీస్ అధికారి. పట్టణంలో శాంతిభద్రతలను నెలకొల్పడం అతని ముఖ్యవిధి.

**6. ఇక్తా వ్యవస్థ :** ఢిల్లీ సుల్తానుల కాలంలో అభివృద్ధి చెందిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఈ 'ఇక్తా' వ్యవస్థ. యుద్ధంలో సుల్తాన్‌లు జయించిన విశాలమైన ప్రాంతాలను, ఆ ప్రాంతాలను జయించడానికి తమకు సహాయపడిన సామంతులకు, సుల్తాన్‌లు దానం చేసేవారు. ఆ 'ఇక్తా'లను గ్రహించిన వారినే 'ఇక్తాదారులనేవారు'. జయించిన ఆ ప్రాంతాల్లో 'ఇక్తాదారులు' తమ యాజమాన్యంలో పరిపాలన కొనసాగించేవారు. 'ఇక్తాదారులు', 'ఇక్తాలను' తమ వారసులకు సంక్రమింపజేసేవారు. ఈ వ్యవస్థ వలన భూస్వాములైన 'ఇక్తాదారులు' సంపన్నులు కాగలిగారు.

**7. న్యాయపాలన :** న్యాయవ్యవస్థలో అత్యున్నత అధికారి సుల్తాన్. న్యాయాధికారాలన్నీ ఇతర అధికారులకు సుల్తాన్ నుండే సంక్రమించేవి. సుల్తాన్ దర్బార్, రాజ్యంలోని అత్యున్నత న్యాయస్థానం. అన్ని రకాల కేసులను దర్బార్‌లో విచారించేవారు.

సుల్తాన్ తర్వాత, ముఖ్య 'ఖాజీ'. రాజ్యంలోని అత్యున్నత న్యాయాధికారి. రాష్ట్రాల్లో గవర్నర్లకు, 'ఖాజీ'లకు న్యాయాధికారాలుండేవి. ప్రతి పట్టణంలో ఒక 'ఖాజీ' ఉండేవాడు. న్యాయస్థానాల్లో మహమ్మదీయుల చట్టమైన ' షరియత్'ను పాటించేవారు. ఆ రోజుల్లో శిక్షాస్మృతి చాలా కఠినంగా ఉండేది. ఉరిశిక్ష, శారీరక చిత్రవధ వంటి కఠినమైన శిక్షలను తరచుగా విధించేవారు.

**8. సైనిక పాలన :** ఢిల్లీ సుల్తాన్‌ల ప్రభుత్వం ఎక్కువగా సైన్యంపై ఆధారపడింది. తమ అధికార పరిరక్షణకు రాజ్యాన్ని రక్షించడానికి ఆ రోజుల్లో సుల్తాన్‌లకు శక్తివంతమైన సైన్యం అవసరమైంది. అందువలన సుల్తాన్‌లు సైనిక వ్యవస్థపట్ల చాలా శ్రద్ధ వహించారు. ఢిల్లీ సుల్తాన్‌ల సైనిక వ్యవస్థ చాలా వరకు టర్కీ సైనికవ్యవస్థను పోలి వుండింది. అల్లాఉద్దీన్ ఖిల్జీ ప్రవేశపెట్టిన సంస్కరణల వల్ల సైనిక వ్యవస్థ కేంద్రీకృతమైంది. సుల్తాన్‌ల సైన్యంలో ముఖ్యమైన భాగం అశ్వికదళం. అశ్విక దళం బలం వల్లనే సుల్తాన్‌లు భారతీయ రాజులపై విజయాన్ని సాధించగలిగారు. అశ్విక దళం తర్వాత కాల్బలం సైన్యంలో ముఖ్యమైన భాగం. సైనికులకు, సైనిక సామాగ్రిని రవాణా చేయడానికి ఈ దళాన్ని ఉపయోగించేవారు. సైన్యానికి సుల్తానే సేనాధిపతిగా వ్యవహరించేవాడు. కానీ, దండయాత్రలు జరిగినపుడు సైన్యానికి ప్రత్యేకంగా సేనాధిపతిని నియమించేవారు. ఉదాహరణకు అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలోదక్షిణ భారతదేశ దండయాత్రలకు మాలిక్ కాఫూర్‌ను సేనాధిపతిగా నియమించడం జరిగింది.

ఢిల్లీ సుల్తాన్‌ల ప్రభుత్వ యంత్రాంగంలో లోపాలు ఉన్నప్పటికీ, ఆ వ్యవస్థ రాజులకు, ప్రజలకు చాలా వరకు సంతృప్తిని కలిగించింది. మొగల్ ప్రభుత్వ వ్యవస్థ కంటే తక్కువ సమర్థత కలిగినదైనప్పటికీ, ఢిల్లీ సుల్తాన్‌ల పరిపాలనా వ్యవస్థ ప్రభుత్వ నిర్వహణ సమర్ధవంతంగా జరగడానికి తోడ్పడింది. ఢిల్లీ సుల్తాన్‌ల పరిపాలన ఇంగ్లండ్‌ను పరిపాలించిన సాల్మన్ రాజుల పరిపాలనవలె న్యాయబద్ధంగాను, మానవతా దృక్పథంతోను జరిగిందనీ స్పెయిన్, నెదర్లాండ్స్‌ను పరిపాలించిన రెండో ఫిలిప్ పరిపాలన కంటే ఎంతో సహనంతో కూడినదని వూల్సీహేగ్ వ్యాఖ్యానించాడు.

**9. శిస్తు విధానం:** మహమ్మదీయ మత గ్రంథాల ఆదేశాల కనుగుణంగా సుల్తాన్‌లు 4 పన్నులను వసూలు చేసేవాళ్ళు. అవి 'జకాత్', 'కరజ్', 'ఖమ్స్', 'జిజియా'. మహమ్మదీయులు, తమ తోటి మహమ్మదీయుల సంక్షేమం కొరకు చెల్లించే మతపన్ను 'జకాత్'. ప్రతి మహమ్మదీయుడు తనకున్న ఆస్తి లేక ఆదాయంలో రెండున్న శాతాన్ని 'జకాత్'గా చెల్లించేవాడు.

భూమిశిస్తును 'ఖరజ్' అంటారు. ఉత్పత్తిలో 10 నుండి 50 శాతం వరకు భూమి శిస్తును వసూలు చేసేవాళ్ళు. ధనరూపంగా, ధాన్యరూపంగా కూడా భూమి శిస్తును చెల్లించేవారు. యుద్ధంలో స్వాధీనమైన సంపదలో ఐదో వంతు ప్రభుత్వవాటాగా వుండేది. దీనిని 'ఖామ్స్' అంటారు. కానీ అల్లాఉద్దీన్ ఖిల్జీ వంటి శక్తివంతులైన రాజులు, ఐదింట నాలుగో వంతు కూడా తమ వాటాగా స్వాధీనం చేసుకొనేవారు. 'జిజియా', హిందువులపైన విధించిన పన్ను.

## ఢిల్లీ సుల్తానుల కాలం నాటి పరిస్థితులు

**1.సాంఘిక పరిస్థితులు :** ప్రజలు ఎక్కువ మంది గ్రామాలలో నివసించేవారు. వ్యవసాయాభివృద్ధికి కావలసిన భూములుండేవి.పంటలు బాగా పండేవి. ఆహారధాన్యాలు సమృద్ధిగా, చౌకగా దొరికేవి. సంప్రదాయమైన వ్యవసాయ విధానం ఉండేది. గ్రామాలలో ఇళ్ళు మట్టితో కట్టుకొనేవారు. ఇళ్ళ నిర్మాణం సులభంగా ఉండేది. ఆనాడు గ్రామాలు స్వయంసమృద్ధిగా నుండేవి. గ్రామీణుల అవసరాలు స్థానికంగానే తీర్చుకొనేవారు. ప్రతి గ్రామంలో మంగలి, చర్మకారుడు, వ్యాపారి నివసించేవారు. ఆనాడు గ్రామాలలో భద్రత, సామాజిక ఐక్యత ఎక్కువగా ఉండేది. ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. గ్రామపంచాయితీలు వారి కలహాలను, సాధకబాధకాలను విచారించేవి. ప్రజలు హాయిగా, విశ్రాంతిగా కాలం గడిపేవారు. వినోదాలతో, మత, రుతుసంబంధమైన పండుగలతో సామూహిక నృత్యాలలో ప్రజలు కాలం వెళ్లబుచ్చేవారు. ఢిల్లీ,

- ✓ Visualise the Timur invasion and his impact on society.

## 2.1 Introduction:

After the death of Muhammad Ghori, his representative Qutb-ud-din-Aibak became a Sultan, He declared an independent Muslim state in 1206 C.E , with Delhi as its capital. Dr.A.L.Srivastava says that "***the real founder of Turkish domination in India* 'and "*First Defacto Sultan of the almost entire Hindustan***". The view of Habibullah is that "***Aibak was responsible for the detailed planning and initiation of the Delhi State***." This is a historical event. From 1206 AD, Muslim rule continued until the Sepoy Mutiny of 1857. Historians divide this long reign into two parts.

1. The Age of Delhi Sultans (1206-1526 C.E .)
2. The Mughal Era (1526-1857 C.E .).

During the Delhi Sultanate era, various dynasties ruled, made many invasions, and established a vast empire. Considering the welfare of the people as the highest priority, they achieved significant development in the fields of social, economic, religious, art, architecture, and literature. They did a lot of service for the spread of Islam. A diverse culture due to different Muslim ethnic groups ruling India formed this memory, which left an indelible mark on Indian culture. All the rulers who ruled Delhi were called "Delhi Sultans" because they ruled with the title "Sultan." From Delhi, India was ruled by five dynasties.

1. Slave (Ilbari) Dynasty (1206-1290 C.E .).-(Ruled 84 Years)
2. Khilji Dynasty (1290-1320 C.E )-(Ruled 30 Years)
3. Tughlaq Dynasty (1320-1414 C.E )-(Ruled 94 Years)
4. Sayyid Dynasty (1414-1451 C.E )-(Ruled 37 Years)
5. Lodi Dynasty (1451-1526 C.E )-(Ruled 75 Years)

These dynasties ruled for about 320 years. During the reign of the Arabs, Ghazni and Ghoris Muslim power was limited to some parts of North India, but during the era of the Delhi Sultans, their power spread to South India. The era of the Delhi Sultans, which started with the slave dynasty, came under the control of the Mughals after the fall of the Lodi dynasty. During this period, many selfish politics, conspiracies, and political changes took place. Arabs, Patans, Mongols, Iranis, Turanis, etc. settled in India and spread their culture and traditions. Due to this, many changes have taken place in Indian culture as well.

జాన్‌పూర్, లాహెూర్ తదితర నగరాలలో ప్రజా సాన్నశాలలు, మార్కెట్‌లు, దుకాణాలుండేవి. నగరంలో ఇళ్లను రాయి, ఇటుకలతో కట్టి, పైకప్పును కర్రతో వేసేవారు. అనేక అంతస్తులు గల భవనాలు చాలా కొద్దిగా ఉండేవి. కొన్ని సందర్భాలలో రాజఅంత:పుర భవనాలు ఒక అంతస్తు కంటె ఎక్కువగా ఉండేవి. సుల్తాన్, ప్రభువర్గం విలాసాలపై డబ్బు ఖర్చుచేసేవారు. మేధావి వర్గానికి చెందిన ప్రభువర్గం, న్యాయాధికారులు, సన్యాసులు, పండితులు, వేదాంతులు, ఉలేమాలు, షేకులు, సూఫీలు, యోగులు మొదలైనవారిని ప్రజలు ఆదరాభిమానాలతో చూసేవారు. హక్కులు అనుభవించే వర్గంలో రాజ అంత:పురవాసులు, ఆస్థాన సభ్యులు, ప్రభువులు, ఉలేమాలు, ఇస్లాంమత విద్వాంసులకు ఎక్కువ సదుపాయాలు కల్పించబడ్డాయి. ఇబన్‌బటూట, అబ్దుల్ రజాక్‌లు హక్కులుగల వర్గానికి, హక్కులులేని వర్గానికి మధ్య తీవ్ర ఆపరాధముండేదని తెలిపారు. ఆనాడు భారతదేశంలోని ముస్లింలలో ఎక్కువమంది హిందూమతం నుండి వచ్చినవారే. జిజియా పన్ను నుండి మినహాయింపు పొందటానికి ముస్లింలకున్న ప్రత్యేకసదుపాయాలను అనుభవించటానికి, ముస్లింల దగ్గర బానిసలుగా ఉండటానికి ఇష్టపడక, ఉద్యోగ ఆపేక్షతో, అధికారకాంక్షతో, ప్రాణభీతితో ఆనాడు హిందువులు ఇస్లాంను స్వీకరించారు. దేశీయ, విదేశీయ ముస్లింల మధ్య అధికారం కొరకు సంఘర్షణ ప్రారంభమయింది. నాటి హిందువులు అనేక తెగలుగా, ఉపతెగలుగా విభజింపబడ్డారు. బ్రాహ్మణులకు, క్షత్రియులకు సంఘంలో మంచి గౌరవం ఉండేది. వైశ్యులు, శూద్రులు వర్తక వాణిజ్యాలు, వ్యవసాయం చేసేవారు. వడ్రంగులు, కంసాలి, కమ్మరి, దర్జీ (మేర) వంటివారు తక్కువ కులాలకు చెందినవారు. హిందువులలో స్త్రీలకు హెూదా లేనప్పటికి, వారిని గౌరవంగా చేసేవారు. నాడు సతీ జౌహార్, పరదా, స్త్రీ శిశుహత్య (ఆడశిశువుల హత్య), బాల్య వివాహాలు హిందువులలో ఆచారాలుగా ఉండేవి. ఆనాడు స్త్రీలలో గొప్ప కవులు, కళాకారులు కూడా ఉండేవారు. దసరా, హెూళి, మొహర్రం, షబ్-ఇ-బరాత్ రోజుల్లో ముస్లింలు టపాకాయలు కాల్చేవారు. మొహర్రం నెలలో పీరులను (తజియాలు) మోయటం బహుశ హిందువులు దేవాలయ ఉత్సవాల ప్రభావమని తెలుస్తుంది.

ముస్లింల రాకతో భారతీయ సాంఘిక చరిత్రలో అనేక విప్లవాత్మకమైన మార్పులు జరిగాయి. ముస్లింలు తమ నాగరికతా సంస్కృతులను ప్రత్యేకంగా నిలుపుకొని, వాటిని భారతదేశంలో వ్యాప్తి చేయటానికి కృషి చేశాడు. వీరు మత విస్తరణకు పూనుకొని హిందువులను 'కాపరులు' అని నిందించారు. హిందువులు ముస్లింలను 'మ్లేచ్ఛు'లుగా వ్యవహరించేవారు. కొన్ని సందర్భాలలో హిందూ, ముస్లింల మధ్య సంఘర్షణ ఉండేది. భారతదేశంలోని ముస్లింలు సున్నీలని, షియాలని రెండు వర్గాలుగా చీలిపోయారు. ఢిల్లీ సుల్తానులు సున్నీ శాఖను అనుసరించటం వలన షియాలు సున్నీలకు బద్ధవిరోధులు అయ్యారు. సున్నీల ఆధిక్యతను సవాలు చేయటానికి సూఫీలు ప్రయత్నించారు. హిందూ, ముస్లిం సమాజాలలో మూఢాచారాలు బాగా కన్పిస్తాయి. పురుషుని ఆధిక్యత పెరిగింది. బహుభార్యత్వం రెండు మతాల్లో కనిపిస్తుంది. రసపుత్రుల జౌహార్ విధానం లాగానే, ముస్లిం సర్దారులు యుద్ధ సమయంలో వారి స్త్రీలను (జనానా) శత్రువుల అత్యాచారానికి గురికాకుండా విధించేవారు. ముస్లింలు సహగమనానికి ప్రభుత్వ అనుమతి పొందవలసి ఉండేది. ఉభయవర్గాలకు శకునాలు, జాతకాలు, తాయత్తులో విపరీతమైన విశ్వాసం ఉండేది. హిందువులలో వర్గ వ్యత్యాసాలు పెరిగాయి. ముస్లింలో కూడా సున్నీ, షియా, సూఫి, జోహరా, ఖోజా తదితర తెగలు ఏర్పడ్డాయి. రెండు వర్గాలలో యోగులకు, మత గురువులకు గౌరవస్థానం ఉండేది. సామాన్యంగా ఉన్నత పదవులను హిందువులకిచ్చేవారు కాదు. చిన్న పదవులకు మాత్రమే హిందువులను అర్హులుగా పరిగణించేవారు. అల్లాఉద్దీన్ ఖిల్జీ హిందువుల పట్ల కొంత కఠిన విధానాన్ని పాటించాడు. కాని ఢిల్లీ, సుల్తాన్‌లందరూ అటువంటి విధానాన్ని పాటించలేదు. మొత్తం మీద, ఢిల్లీ సుల్తాన్‌ల రాజ్యంలో అసమానతలు ఉండేవి.

**i) స్త్రీల పరిస్థితి :** హిందువుల్లో, మహమ్మదీయుల్లో పురుష సంతానానికే ప్రాముఖ్యత ఉండేది. దాన్ని బట్టి, ఆ రోజుల్లో స్త్రీలకు సమాజంలో పురుషులతో సమానమైన స్థానం లేదని చెప్పవచ్చు. స్వేచ్ఛ లేకుండా, స్త్రీలు గృహజీవితాలకు అంకితమైనారు. బురఖా వేసుకొనే ఆచారం మహమ్మదీయ స్త్రీలల్లోనే కాకుండా, హిందూ స్త్రీలల్లో కూడా ప్రారంభమైంది. 'జనానా' అనే ప్రత్యేకమైన గదుల్లో స్త్రీలను వుంచి, వాటి నుండి వారిని బయటికి రానిచ్చేవారుకారు. అమీర్‌ఖుస్రూ, తన కుమార్తెను ఎప్పుడూ రాట్నాన్ని విడవవద్దని, తనను ఎవరూ చూడటానికి వీలులేకుండా, ముఖం తలుపువైపు కాకుండా, గోడవైపు వుంచి కూర్చోమని సలహా ఇచ్చాడు. మహమ్మదీయ స్త్రీలను, తమ నివాస స్థలాలకు దూరంగా ఉన్న మత గురువుల మసీదులను సందర్శించటానికి అనుమతినిచ్చేవారుకాదు. సతీసహగమనాన్ని 'జౌహర్' అనే రాజపుత్ర స్త్రీలు సామూహికంగా జరిపే ఆత్మార్పణ ఆచారాన్ని, స్త్రీలు ఆ రోజుల్లో ఎక్కువగా పాటించారు. ఇబన్‌బతూతా, తను స్వయంగా చూసిన అనేక సతీసహగమన సంఘటనలను వర్ణించాడు. ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో హిందూ సమాజం క్షీణదశలో వుండిందని, ఈశ్వరీ ప్రసాద్, తదితర చరిత్రకారులు వ్యాఖ్యానించారు.

**ii) ప్రజల జీవన విధానం:-** గుజరాత్‌లోని ప్రజల సంపన్న జీవన విధానాన్ని బార్బోస అనే సమకాలిన విదేశీ యాత్రికుడు వర్ణించాడు. ప్రజల ఇండ్లలో చక్కని వసతులుండేవి. వారు పట్టువస్త్రాలను, విలువైన ఆభరణాలను ధరించేవారని బర్బోసా వర్ణించాడు. మాళ్వా కూడా సంపదలతో తుల తూగుతూ ఉండేదని అతను రాశాడు. ఒరిస్సాకు ఇతర దేశాల నుంచి వచ్చిన వ్యాపారస్తులు. 10 మందిలో 9 మంది

# Slave Dynasty (1206-1290 AD):

## 2.2 Qutb-ud-din-Aibak: (1206-1210 AD)

The real founder of the slave dynasty was Qutb-ud-din-Aibak. He started life as a slave and eventually became a "Sultan" with powerful abilities. A total of 10 of these clans ruled. But among them, only Aibak, Aramsha, and Illtutmish started life as slaves and later became sultans. They are of Turkish descent. He was born of Turkish parents in Turkestan. When he was merely a boy, he was taken to Nishapur in Persia by a merchant, where he was purchased by the local Qazi as a slave. The Qazi provided for his religious and military training, along with that of his own sons. He learned archery and horseback riding, among other skills. When the Qazi died, he was sold by his sons to a merchant, who took him to Ghazni, where he was purchased by Muhammad Ghori. He became a slave of Muhammad Ghori.

Qutb-ud-din-Aibak

He proved himself to be so loyal to his master that he was given command of a section of his master's army. He attracted the attention of his master by his courage, manly bearing, and generosity. During the Khwarazmian-Ghurid wars, he was captured by the scouts of Sultan Shah; after the Ghurid victory, he was released and highly favoured by Muhammad Ghori. He was appointed "Amir-i-Akhur," which means master of the royal stables. He rendered such voluble services to his master during his Indian expeditions that he was placed in charge of his Indian conquests after the second battle of Tarain in 1192 C.E .

After the Ghurid victory in the Second Battle of Tarain, Muhammad Ghori put Aibak in charge of his Indian territories. Aibak expanded the Ghurid power in northern India by conquering and raiding several places in the Chahamana, Gahadavala, Chaulukya, Chandela, and other kingdoms. Aibak was appointed as the regent of the parts of India he had conquered. Aibak belonged to the "Ilbari" tribe in the slave clan. Aibak means "Lord of the Moon." Qutb-ud-din divides the reign of Aibak into two parts. One is known as the regent, and the other as the Sultan of Delhi.

### 2.2.1 As Royal Representative: (1192-1206 C.E.)

అక్కడే స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకునేవారని, 14వ శతాబ్దంలో మన దేశాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు వాంగ్‌తయువాన్ వ్యాఖ్యానించాడు.

15వ శతాబ్దపు ప్రారంభంలో బెంగాల్ ప్రాంతం సుసంపన్నంగా ఉందని, బెంగాల్‌లో ధరలు, తను సందర్శించిన ఇతర దేశాలన్నింటిలో కంటే తక్కువగా ఉన్నవని ఇబన్‌బతూతా రాశాడు. అయితే, దేశంలో సంపదతో పాటు పేదరికం కూడా ఉండింది. విదేశీ యాత్రికులు వర్ణించిన సంపద ఎక్కువగా, సమాజంలోని ఉన్నత వర్గాలకు చెందింది. తక్కువ వర్గాలకు చెందిన కార్మికులు, కూలీలు, ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురైనారు. వారికి, ధనిక వర్గాల వారికి ఆర్థికంగా చాలా వ్యత్యాసం వుండింది. సమాజంలో ధనవంతులు, బీదవారు అనే రెండు వర్గాలు ఉండినాయి. మధ్య తరగతి లేదనే చెప్పాలి. భోగభాగ్యాలతో తులతూగుతున్న ధనవంతుల జీవితానికి, ఆర్థిక అగచాట్లలో క్రుంగిపోతున్న బీదవారి జీవితానికి మధ్య ఉన్న తేడాను స్వదేశీ, విదేశీ రచయితలైన షమ్స్-ఇ-షిరాజ్, ఇబన్‌బతూతా, అథ్నానిసియస్ నికిటిన్ మొదలుగువారు వర్ణించారు.

సమాజంలో హిందువులు, మహమ్మదీయులు రెండు విభిన్న వర్గాలుగా ఏర్పడ్డారు. ప్రాచీన కాలంలో మన దేశంపై దండెత్తి వచ్చిన విదేశీయులందరూ భారతీయ సమాజంలో పూర్తిగా విలీనమైనవారు. మహమ్మదీయుల మత విశ్వాసాలు, ఆచారవ్యవహారాలు, హిందువుల సంస్కృతికి పూర్తిగా విభిన్నంగా వుండడంవల్ల హిందువులు, మహమ్మదీయులు విరివిగా వుండవలసొచ్చింది. హిందువులను మహమ్మదీయులుగా మార్చడానికి ప్రయత్నాలు జరిగినాయి కానీ, అధిక సంఖ్యాకులు హిందువులుగానే వుండినారు.

హిదువులు, మహమ్మదీయులు విభిన్న వర్గాలుగా ఉన్నప్పటికీ, పట్టణాల్లో, గ్రామాల్లో కలిసి జీవించడం వల్ల, ఇరువురి మధ్య సఖ్యత, సహనం ఏర్పడ్డాయి. మహమ్మదీయులు స్థానిక ఆచార వ్యవహారాలను పాటించడం వల్ల హిందువులు మహమ్మదీయుల పండగల్లో పాల్గనడం వల్ల హిందూ-మహమ్మదీయ సఖ్యత ఏర్పడింది.

**2. ఆర్థిక పరిస్థితులు :** ఢిల్లీ సుల్తానుల యుగంలో భారతదేశం ఆర్థికంగా పటిష్టంగా ఉండేది. పరిశ్రమలు నెలకొల్పి ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డారు. మార్కోపోలో (వెనీస్) అనే విదేశీ యాత్రికుడు పారిశ్రామికాభివృద్ధి బాగా జరిగిందని వ్యాఖ్యానించాడు. గుజరాత్, బెంగాల్ వస్త్రపరిశ్రమకు ప్రసిద్ధి. బెంగాల్ నుండి సిల్కుచేతి రుమాళ్ళు, నగిషీ పాత్రలు, బంగారు జరీతో తయారైన టోపీలు, తుపాకులు, కత్తులు, కత్తెరలు సిరియా, అరేబియా, పర్షియాకు ఎగుమతి అయ్యేవి. ఐరోపావాసులకు కావలసిన దుస్తులు బెంగాలులో తయారయేయ్యవి. శిరస్సును అలంకరించే వస్త్రాన్ని 'సరబంద్' అని అంటారు. దీనికి యూరప్‌లో చాలా గిరాకీ ఉండేది. వజ్రాలతో, విలువైన రాళ్ళలో అభరణాలు తయారుచేయటంలో భారతీయ చేతిపనివారు, వృత్తికళాకారులు సుప్రసిద్ధులు. ఈ కళ వారసత్వంగా రావడం వలన క్రమంగా అభివృద్ధి చెందింది. రహదారి సౌకర్యాలు, ఆనాటి పరిశ్రమలు వాణిజ్య అవసరాలకు సరిపోతుండేవి. ఉత్పత్తి కేంద్రాల నుండి వస్తువులను సుదూర ప్రాంతాలైన నగరాలకు, ఓడరేవులకు పంపబడుతుండేవి. జిటాల్ అనే రాగినాణెం, టంకా అనే వెండి నాణెం చలామణిలో ఉండేవి. దినార్ అనే బంగారు నాణెం కూడా ఉండేది. ఆనాటి వర్తకులలో హిందువులే ఎక్కువ సంఖ్యలో ఉండేవారు. సింధు ప్రాంతం వారు వ్యాపారదక్షతలో ప్రసిద్ధులు. షమ్స్-ఇ-సిరాజ్ వారి పరిస్థితి అభివృద్ధి దశలో ఉందని పేర్కొన్నాడు. భారతీయ విదేశీ వాణిజ్యం భూమి, సముద్రమార్గం ద్వారా జరుగుతుండేది. అరబ్బు వర్తకులు విదేశీ వాణిజ్యం చేసేవారు. భారతీయ వాణిజ్య రంగంలోకి ఇరాన్, ఈజిప్టులు కూడా ప్రవేశించాయి. తూర్పు, పశ్చిమ, దక్షిణ ఆసియా రాజ్యాలతో భారత వ్యాపారం జరిగేది. విదేశీయుల నుండి ఓడరేవుల వద్ద సుంకాలను భారతదేశం వసూలు చేసేది. సింధులోని దేబాల్, గుజరాత్‌లోని బ్రోచ్, కాంబే, మహారాష్ట్రలోని ఠాణా, మలబార్‌లోని కాలికట్, కేఫ్ కామెరిన్‌లు నాటి భారతీయ ఓడరేవులలో ముఖ్యమైనవి. నాటి ఎగుమతులలో వజ్రాలు, ముత్యాలు, ఏనుగుకోరలు, గంధపు చెక్కలు, ఊలు, లవణం, మిరియాలు, హారతి కర్పూరం, జరీచీరలు, పట్టుచీరలు, కొబ్బరికాయలు, పత్తి, జనుము ముఖ్యమైనవి. దిగుమతులలో యుద్ధ అశ్వాలు, విలాసవస్తువులు ప్రధానమైనవి. విదేశీ వాణిజ్యంలో భారతదేశానికే ఎక్కువ లాభం ఉండేది. ఎగుమతులు ఎక్కువ. దిగుమతులు తక్కువగా ఉండటం వలన బంగారం, వెండి భారతదేశానికి విదేశాల నుండి చెల్లింపుల కొరకై వచ్చేవి. నాటి భారతీయ వర్తకులు నీతినిజాయితీలకు పేరుపొందారు. వారిని అన్ని ప్రాంతాలకు ఆహ్వానించేవారు. భారతీయులు ఓడలను నిర్మించి, విదేశీ వాణిజ్యం చేశారు. ఈ వాణిజ్యం ద్వారా బాగా ధనం సంపాదించారు. ఢిల్లీ సుల్తానుల కాలంలో ఆర్థికంగా అభివృద్ధి చెందినా, దేశసంపద అల్ప సంఖ్యాకులైన ప్రభువర్గం చేతులలో ఉండేది. ధనికులకు, పేదవారికి మధ్య చాలా అంతరం ఉండేది. సామాన్యులు జీవితాన్ని భారంతో గడిపారు. కాని ఈ ధనరాశుల వలన ఢిల్లీ సుల్తానులు, ప్రభువులు కళలను, సారస్వతాన్ని పోషించారు. చక్కని భవన నిర్మాతలుగా ప్రసిద్ధి పొందారు.

**3. వాస్తు, శిల్ప కళాభివృద్ధి :** ఢిల్లీ సుల్తానుల యుగంలో వాస్తు శిల్పకళ బాగా అభివృద్ధి చెందాయి. ఈ యుగంలో నగరాలు, స్థల, గిరి, దుర్గ నిర్మాణాలు విరివిగా జరిగాయి. ఈ కాలంలోని నిర్మాణాలలో మీనారులు, ప్రసాదాలు, మసీదులు, సమాధులు ముఖ్యమైనవి. వృత్త ఖండాలతో కూడిన ద్వారాలు, కమానులు, గుమ్మాలు, ఖోడకశీర్షాలు ముస్లిం భవనాల్లో విశిష్ట లక్షణాలు. రంగు రంగుల పెంకులను, ఇటుకలను వాడటం ఈ కాలం నాటి వాస్తు శిల్పంలోని ముఖ్యలక్షణాలు. ఈ యుగం నాటి వాస్తు శిల్పం గురించి భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి.

1. In 1192, he first suppressed a rebellion in Ajmer and Meerut. Hariraja was appointed as the ruler of Ajmer.

2. He conquered Meerut in 1193. Later, he defeated Rajput kingdoms in Aligarh and Delhi.

3. Ghori defeat Jayachandra in 1193 and win the battle of Chandwara. With this, he occupied Kanauj and Benares.

4. In 1194 AD, he crushed a second rebellion in Ajmer.

5. Attacked Gwalior, defeated Shaktipala, and captured the fort.

6. In 1197, he punished the Anhilvad ruler Bhima II of Gujarath. He destroyed the confederacy, looted Anhilvad, and came back to Delhi by way of Hansi.

7. In 1202 AD, he besieged the fortress of Kalinjar in Bundelkhand and captured it; he got a lot of booty, and thousands of people were made prisoners. He marched to the city of Mahoba and took possession of it. He captured Badaun, which was one of the richest cities.

8. One of his lieutenants, Iktiyar ud-din, conquered Bihar and a part of Bengal. He was assisted in these wars by Muhammad Bin Bakhtiar Khilji. In this context, the universities of Vikramsila, Nalanda, and Uddantapuri were destroyed. Later, Bakhtiar attacked Nadia. On hearing this news, Lakshmana Sena ran away and occupied them as well. Qutb-ud-din-Aibak conquered Delhi, Ajmer, Bengal, and Bihar for his master and established a stable power. With this, it can be said that the establishment of the Empire of the Sultans began with him. Thus, before his accession to the throne in 1206 AD, Qutb-ud-din-Aibak was already in possession of almost the whole of northern India as a representative of Ghori.

### 2.2.2 Qutb-ud-din-Aibak as Sultan: (1206-1210 C.E.)

After Ghori's death in 1206, Aibak declared himself Sultan of India. He got the support of Amirs, Turks, officers, and generals. As Sultan, Aibak did not undertake any new invasions. He resorted to matrimonial ties to stabilise his situation. To strengthen his position, Qutb ud-din-Aibak formed matrimonial alliances with prominent figures.He himself married the daughter of Taj-ud-Din-Yildoz, Governor of Kirman. He married his sister to Nasir ud-Din Qabacha. He married his daughter to Iltutmish. After the death of Ghori, the citizens of Lahore invited Qutb-ud-din-Aibak to assume sovereign powers. He travelled to Lahore and assumed control of the government. However, his formal accession took place on June 24, 1206.

ఫెర్గూసన్ ఈ వాస్తు శిల్పాన్ని పఠాన్‌శైలిగా పేర్కొన్నాడు. కాని హవేల్ భారతీయ శిల్పశైలి అని తెలిపాడు. కాని వాస్తవంగా ఇది భారతీయ ఇస్లాం రీతుల సమ్మేళనం ద్వారా రూపొందింది. దీనిని 'హిందూస్థానీ శైలి' అన్నారు. వాస్తు, శిల్పాల నిర్మాణంలో ముస్లింలు భారతీయ చేతిపనివారిని, శిల్పులను నియమించారు. ఈ కారణంగా భారతీయ వాస్తు శిల్ప సంప్రదాయాల ప్రభావం ముస్లిం భవన నిర్మాణాలపై పడింది. హిందూ, ముస్లిం భవన నిర్మాణాల్లో కొన్ని సారూప్యాలు ఉన్నాయి. అందుచేతనే ముస్లింలు హిందూ దేవాలయాలను మసీదులుగా మార్చగలిగారు. హిందూ దేవాలయంలోని విశాలమైన కప్పును తొలగించి ఖోడక శీర్షాలు, మీనారులు నిర్మించారు. దేవాలయానికి, మసీదుకు ఖాళీ స్థలముండేది. హిందూ, ఇస్లాం శిల్ప సంప్రదాయాలు సహజంగా అలంకరణకు ప్రాధాన్యం ఇస్తాయి. భవన నిర్మాణాలకై సుల్తానులు విదేశాల నుండి ఇంజనీరులను ఆహ్వానించి వారిని నియమించినప్పటికీ, దేశీయ చేతిపనివారు, శిల్పులు వారికి సహాయపడ్డారు. అందచేత హిందుస్థానీ శైలి రూపొందింది.

**కువ్వత్-ఉల్-ఇస్లాం మసీదు :** ఢిల్లీలోని ముస్లిం నిర్మాణాలలో ముఖ్యమైనది ఈ మసీదు. దీనిని సా.శ. 1195లో కుతుబుద్దీన్ ఐబక్ నిర్మించాడు. ఢిల్లీని ఆక్రమణకు గుర్తుగా ఐబక్ నిర్మించాడు. హిందూ దేవాలయ పునాదుల గోడలపైన ఈ మసీదును విస్తృత పరిచాడు. అల్లాఉద్దీన్ ఖిల్జీ కూడా ఈ మసీదును విస్తృతపరిచాడు.ఈ మసీదు చుట్టూ ఖురాన్ సూక్తులు లభించాయి.

**కుతుబ్ మీనార్ :** కుతుబ్‌మీనార్ ఎత్తు 225 అడుగులు. ఇది నాలుగు అంతస్తులతో కూడుకొన్నది. కాని కుతుబుద్దీన్ ఐబక్ దీనిని ప్రారంభించి, మొదటి అంతస్తులోని కొంతభాగాన్ని మాత్రమే పూర్తిచేశాడు. మిగతా భాగాలను, అంతస్తులను ఇల్‌టుట్‌మిష్ పూర్తిగావించాడు. ఫిరోజ్‌షా తుగ్లక్ కాలంలో పిడుగుపాటు వలన నాలుగవ అంతస్తులోని మీనార్ ధ్వంసమయింది. నాలుగవ అంతస్తు ధ్వంసం చేసి, దాని స్థానంలో రెండు చిన్న అంతస్తులు నిర్మించారు. దాని ఎత్తు కూడా 234 అడుగుల వరకు చేరింది. సా.శ. 1503లో మీనార్‌ను పునర్నిర్మించి, పై అంతస్తులు మరమ్మత్తు చేశారు. లోపలి సర్ జాన్‌మార్షల్ ఇస్లాం శైలిననుసరించి కట్టినదని పేర్కొన్నాడు.

**ఇల్టుట్‌మిష్ :** సమాధి చుట్టూ ఉన్న లోపలి గోడల భాగంలో ఖురాన్ సూక్తులు రాశారు.

**అర్హదిన్‌కాజోంప్రా :** కుతుబుద్దీన్ ఐబక్ దీనిని సా.శ. 1200లో అజ్మీరులో కట్టించాడు. తరువాత ఇల్‌టుట్‌మిస్ దీనిని సుందరంగా తీర్చిదిద్దాడు. ఇది ఢిల్లీలోని కువ్వత్-ఉల్-ఇస్లాం మసీదును పోలి ఉంది.

**బాల్బన్ సమాధి :** ఇది చతురస్రాకారంగా నిర్మించబడింది.

**జమాత్‌ఖానా మసీదు :** దీనిని అల్లాఉద్దీన్ ఖిల్జీ నిర్మించాడు. ముస్లిం అభిప్రాయాలకనుగుణంగా భారతదేశంలో కట్టిన మసీదు. ఇది పూర్తిగా ఇస్లాం శైలిని పోలి ఉంది.

**అలాయ్ దర్వాజా :** ఇది సా.శ. 1311లో అల్లాఉద్దీన్ నిర్మించాడు. ఇస్లాం వాస్తు శిల్పశైలి ప్రకారం కట్టబడింది. ఇది ఢిల్లీలో ఉంది. ఢిల్లీలో అల్లాఉద్దీన్ నిర్మించిన సిరినగరం, హౌజ్-ఇ-అలాయ్ అనే తటాకం ఢిల్లీ పరిసరాల ప్రజల ఆవాసానికై సా.శ. 1303లో నిర్మించాడు.

**తుగ్లకాబాద్:** తుగ్లక్‌ల కాలంలో వాస్తు శిల్పంలో మార్పు వచ్చింది. అలంకరణకు బదులుగా నిరాడంబరత చోటుచేసుకుంది. ఘియాజుద్దీన్ 'తుగ్లకాబాద్' అనే నగరాన్ని నిర్మించాడు.

ఫిరోజ్‌షా తుగ్లక్ జాన్‌పూర్, ఫతేబాద్, హిస్సార్, ఫిరోజ్‌బాద్ అనే నగరాలను నిర్మించాడు. ఢిల్లీలో ఫిరోజాబాద్ ప్రసాదం, కోటను నిర్మించాడు. ముస్లిం ప్రయాణికులకు 120 విశ్రాంతి గృహాలను (సరాయిలు) ఏర్పాటు చేశాడు. నగరాలకు నీటిసరఫరాకై కాలువలను త్రవ్వించాడు. ఫిరోజ్‌షా అనే పట్టణం ఏర్పరచి, అక్కడ ఎనిమిది మసీదులను, మూడు రాజభవనాలను (ప్రాసాదాలు) నిర్మించాడు. ఇతడు హౌజ్-ఇ-ఖాన్ వద్ద ఒక కళాశాలను కట్టించాడు.

**లాల్‌గుంబజ్ :** తుగ్లక్ వంశకాలానికి చెందినది. ఇది కబీర్-ఉద్-దిన్ ఔలియా సన్యాసి సమాధి. దీనిని స్థానికంగా 'లాల్‌గుంబజ్' అంటారు. ఇది తుగ్లక్ సమాధిని పోలివుంది. నాసిర్‌ఉద్దీన్ మహమూద్‌షా (సా.శ. 1389-92) కాలంలో నిర్మించినట్లు తెలుస్తుంది. సయ్యద్ లోడీల వంశాలకు చెందిన సుల్తానుల సమాధులలో ముబారక్‌షా సయ్యద్, మహమ్మద్‌సా, సికిందర్‌లోడీవి ప్రధానమైనవి.

**ముల్తాన్ :** మహమ్మదీయులు ఆక్రమించిన తొలినగరాలలో ఒకటి. ఇక్కడ మహమ్మద్‌బిన్ కాశీం ఒక మసీదును కట్టించాడు. ముల్తాన్‌లో ఇదే మొదటి మసీదు. రుక్నాఇఆలమ్ సమాధిని ఘియాజుద్దీన్ తుగ్లక్ సా.శ. 1320-1324 మధ్య నిర్మించాడు. పర్షియా వాస్తుశైలి ననుసరించి కట్టబడింది.

**బెంగాల్ :** బెంగాలు పాలకుల నిర్మాణాలు పాండువా, గౌర్ నగరాలలో ఉన్నాయి. వాటినన్నింటిలో పాండువాలోని సికిందర్‌సా నిర్మించిన అదీనా మసీదులో 400 గుమ్మాలు ఉన్నాయి. డమాస్కస్‌లో ఉన్న మసీదు వైశాల్యమంత దాదాపుగా ఉంది. పాండువాలోని జలాలుద్దీన్ మహమ్మద్‌షా సమాధి కూడా చాలా సుందరమైనది. శతగుంబద్ మసీదు సా.శ. 15వ శతాబ్దిలో నిర్మించబడింది. గౌర్‌లో కట్టబడిన

Aibak, who assumed the position of Sultan, was left without peace. Rajputs occupied Kalanjar. Harishchandra, the leader of the Gahadwals, occupied Luden and Farooqabad. The Parthians occupied Gwalior. Alivardi Khan declared independence in Bengal. Eventually, cousins Yaldoz and Kabacha also tried to occupy Delhi. Aibak invaded Bengal and had his sovereignty acknowledged by Alivardi Khan. Later, he attacked the northwest. He defeated Yaldoz and occupied Ghazni. But Yaldoz later recaptured it. But on the way back, Aibak died in 1210 when he fell from his horse while playing polo in Lahore. Qutbuddin Aibak is credited with establishing the Muslim state in India. He was a great patron of learning, and he patronised writers like Hasan Nizami and Fakhr-ud-Din. He has the title "Lakhbakhsh" (Giver of Lakhs). All contemporary chroniclers praise Aibak as a loyal, generous, courageous, and just man. According to Minhaj-us-Siraj, his generosity earned him the epithet *lakh-bakhsh*, literally "giver of lakhs of copper coins or *jitals*."

He started construction of the Qutub Minar at Delhi to mark the establishment of Muslim rule in India. He built the Quwwat-ul-Islam mosque in Delhi and the Adhai-Din-Ka-Jhonpra mosque in Ajmer. Aibak was also a patron of literature. Fakhri Mudabbir, who wrote *Adab al-Harb:* The Etiquette of War, dedicated his book of genealogies to Aibak. The composition of Hasan Nizami's *Tajul-Ma'asir*, which was completed during the reign of Iltutmish, probably began during Aibak's reign. According to Eswari Prasad, Aibak was the greatest of India's conquerors. K.A. Nizami says that Qutb-ud-din-Aibak was a military leader par excellence. Abul Fazal is all praise for him and sums up his estimate of Aibak in these words: "He achieved things, good and great."

## 2.3 Aram Shah (1210-1211C.E.):

Aibak, who died unexpectedly, had not appointed or declared any ruler in Delhi. After Aibak's death, the Turkic officers (*maliks* and *amirs*) stationed at Lahore appointed Aram Shah as his successor. No details about Aram Shah's life were available before his ascension to the throne. According to one theory, he was a son of Aibak, but this is unlikely. According to Minhaj-us-Siraj, Qutub-ud-din had only three daughters and no son. Abal Fazal says that Aram Shah was the brother of Qutb-ud-din-Aibak. Aram Shah ruled for no more than eight months, during which various provincial governors started asserting independence. Aram Shah was a weak and worthless young man. No wonder the people of Delhi refused to accept him as their ruler. The governors, like Qabacha of Multan and Ali Mardan of Bengal, refused to recognise the suzerainty of Aram

తంతిపర మసీదు బెంగాలు వాస్తు శిల్పశైలిలో సర్వోన్నతమైనదిగా కన్నింగ్‌హామ్ పేర్కొన్నాడు. ఐదు అంతస్తులతో సుమారు 84 అడుగుల ఎత్తుగల ఫిరోజ్‌మీనార్ గౌర్‌లో ఉంది.

**గుజరాత్ :** గుజరాత్ వాస్తు శిల్పం ఉన్నతమైనదిగా భావించవచ్చు. సా.శ. 15వ శతాబ్ది మొదటి అర్ధభాగంలో అహమద్‌షా నగరం కట్టించాడు. అక్కడ అతడు రాజప్రాసాదాలు, మసీదులను నిర్మించాడు. గుజరాత్‌లో కెల్ల సుప్రసిద్ధమైన జామామసీదును చంపానీర్‌లో మహమూద్ బెగర్‌హ నిర్మించాడు. రాణి సిపారి మసీదు సా.శ. 1514లో కట్టబడింది. దీనిని ఫెర్‌గూస్సన్ ప్రపంచంలో చాలా అందమైన నిర్మాణాలలో ఒకటిగా భావించాడు.

**మాళ్వా :** మాండునగరం మాళ్వాశైలికి కేంద్రం. మాండులోని జామి మసీదును హుశంగ ప్రారంభించాడు, కాని ఇది మహమూద్ ఖిల్జీచే పూర్తిచేయబడింది. మహమూద్ ఖిల్జీ హిందోల మహల్ (ఊయల మందిరం)ను నిర్మించాడు. ఈ మందిరం గోడలు అధికంగా ఉన్నందువలన మందిరం ఊగుతున్నట్లు కనిపిస్తుంది. హుశంగ సమాధి భారతదేశంలో తెల్లనిపాలరాతితో కట్టిన సమాధులలో కెల్ల మొదటిది. మహమూద్ ఖిల్జీ జహాజ్‌మహలును కూడా కట్టించాడు.

**జౌన్‌పూర్:** ఆటలదేవి దేవాలయం ధ్వంసమైన తరువాత, ఆ స్థలంలో 'ఆటల మసీదు' అనే పేరుతో సా.శ. 1377లో ఒక మసీదు నిర్మాణం ప్రారంభమయింది. ఇది సా.శ. 1340 ఇబ్రహీం షా షర్కీ కాలంలో పూర్తి అయింది. ఇబ్రహీం ఝాంజ్రీ మసీదును కూడా నిర్మించాడు. ఇది ఆటల మసీదును పోలి చిన్నగా ఉండేది. హుస్సేన్ కాలంలో జామీ మసీదు కట్టబడింది. ఇల్‌టుట్‌మిస్ బదయూన్‌లో హౌజ్-ఇ-షమ్సీ, షమ్సి ఈద్‌గా, జామి మసీదును కట్టించాడు. భారతదేశంలో విశాలమైన మసీదులలో జామీ మసీదు ఒకటి. ఉత్తరప్రదేశ్‌లో రాప్రి గ్రామంలో ఒక ఈద్గా సా.శ. 1311లో అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో కట్టబడింది.

**కాశ్మీర్ :** ముస్లిం పరిపాలకులు హిందూ దేవాలయాలను మసీదులుగా, సమాధులుగా మార్చివేశారు. మందాని సమాధి జైన్-ఉల్-అబిదిన్ (సా.శ. 1420-1470) సమాధిగా మార్చబడింది. కాశ్మీర్ వాస్తుకళకు ఇది ఒక మచ్చుతునక వంటిది. శ్రీనగర్‌లో సికిందర్ జామీ మసీదును నిర్మించాడు. కాని జైన్-ఉల్-ఆబిదీన్ దీనిని విస్తృత పరిచాడు. ఇదే నగరంలో షాహమాదన్ మసీదు పూర్తిగా కర్రలతో కట్టబడింది.

**4. విద్య-సారస్వతం :** ఢిల్లీ సుల్తానులు నిరంకుశంగా పరిపాలించినా కళలను, సారస్వతాన్ని ఆదరించి పోషించారు. వారి ఆస్థానానికి కవులు, పండితులు, వేదాంతులు, చరిత్రకారులు ఆఫ్ఘనిస్తాన్, పర్షియా, ఈజిప్టు, ఖోరసాన్, టర్కీ మొదలైన దూరదేశాల నుంచి వచ్చారు. ఢిల్లీ, లాహోర్ నగరాలు పారశీక విద్యాకేంద్రాలుగా రూపొందాయి. ఢిల్లీ సుల్తానులు ఇస్లాం మతవిద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి, దానిని బాగా పోషించారు.

**8.బెంగాల్ ఆకమ్రణ 1576-80 :** బెంగాల్ పాలకుడు దావూద్‌ఖాన్ మొఘలులతో నాలుగేళ్లు దీర్ఘపోరాటం చేశాడు. మొఘల్ సేనానులు ఖాన్‌ఇ, ఖానూన్ మరియు రాజాతోడర్మల్‌లు బెంగాల్‌ను సుధీర్ఘపోరాటం తర్వాత ఆక్రమించుకోవడం జరిగింది.

**9.కాబుల్ ఆక్రమణ :** కాబుల్‌ను హాకిం మీర్జా పరిపాలిస్తూ ఉన్నాడు. ఇతడు పంజాబ్‌లో తిరుగుబాటు చేసి దానిని ఆక్రమించుకోవాలని ప్రణాళిక రచించాడు. ఇది తెలుసుకున్న అక్బర్ అతడిని ఓడించి కాబుల్‌ను మొఘల్ సామ్రాజ్యంలో కలిపేశాడు.

**10.కాశ్మీర్, సింధూల ఆక్రమణ :** కాశ్మీర్ పాలకుడు యూసుఫ్‌ఖాన్, మొఘల్ సేనాని రాజాభగవాన్ దాస్ చేతిలో ఓడిపోయాడు. యూసుఫ్ ఖాన్ కుమారుడు యాకుబ్ అక్బర్‌పై తిరుగుబాటు చేశాడు. చివరకు ఖాసిం ఖాన్ యాకూబ్‌ను అణచివేసి కాశ్మీర్‌ను పూర్తిగ ఆక్రమించారు. సింధూపాలకుడు జానీబేగ్ మొఘల్ అధికారాన్ని గుర్తించకపోవడం వల్ల అక్బర్ అబ్దుల్ రహీం నాయకత్వంలో సైన్యాన్ని పంపడం జరిగింది. ఇతక్కడ జరిగిన బీకర పోరటంలో తోడర్‌మల్ కుమారడు దారు కూడా యుద్ధరంగంలో చనిపోయాడు. చివరకు జానీ బేగ్ అక్బర్‌కు లంగిపోయాడు.

**11.కాందహార్ ఆక్రమణ :** పశ్చిమోత్తర ప్రాంతంలో కీలకమైనది కాందహార్. దీనిని మొగల్ సేనాని మీర్‌మాసూం ఆధ్వర్యంలో ఆఫ్ఘన్‌లోని సిరి ప్రాంతాన్ని, మర్కాన్ వరకు గెలుచుకున్నాడు. చివరకు కాందహార్ మొత్తం మొగులుల వశమైంది. పర్షియా పాలకుడు షా, ఉజ్బేగ్‌లతో యుద్ధాలలో నిమగ్నుడై ఉండడం వల్ల కాందహార్‌ను కాపాడుకోలేకపోయాడు.

**12.దక్కన్ ప్రాంతాలపై దండయాత్ర :** సా.శ 1595లో యువరాజు మురాద్ మరియు అబ్దుల్ రహీం సైన్యాలు అహ్మద్ నగర్ రాజ్యంపై దండెత్తాయి. కానీ, చాంద్‌బీబీ నాయకత్వంలో అహ్మద్ నగర్ సైన్యాలు వీరోచితంగా పో రాడాయి. అయినా ఫలితం లేకుండా పోయింది. ఓడిపోయిన చాంద్‌బీబీ మొగలులతో సంధీ చేసుకొని బీరార్‌ను ఇచ్చివేసింది. కానీ, కొద్ది కాలంలోనే అహ్మద్ నగర్ తిరిగి బీరార్‌ను పున:ఆక్రమించేందుకు ప్రయత్నాలు ఆరంభించారు. దీంతో అక్బర్ స్వయంగా దక్కన్ బయలుదేరి అహ్మద్ నగర్‌పై యుద్ధాన్ని ప్రకటించాడు. ఈ యుద్ధంలో చాంద్‌బీబీ వీరమరణం పొందింది. అహ్మద్‌నగర్ అక్బర్‌కు లంగిపోయింది.

**13.అసీర్‌ఘర్ అక్రమణ 1599 :** ఖాందేశ్ రాజు ముబారక్ అక్బర్ సార్వభౌమాధికారాన్ని అంగీకరించలేదు. అంతట మొగల్ సైన్యాలు ఖాందేశ్‌లోని ముఖ్యమైన కోట అసీర్‌ఘర్‌ను అతికష్టం మీద ఆక్రమించాయి. ఆ తర్వాత దక్కన్ రాజ్యాలపై దండయాత్రకు మొగలు సైన్యం సిద్ధమైనప్పటికీ అక్బర్ కుమారుడు సలీం తిరుగుబాటు వార్త విని అక్బర్ దక్కన్ నుంచి ఆగ్రాకు చేరుకున్నాడు. దీంతో దక్షిణ భారతదేశంలోని మిగతా రాజ్యాలను జయించలేకపోయాడు. ఈ విధంగా 1602 నాటికి ఉత్తర భారతదేశం మొత్తాన్ని, దక్షిణ భారతంలోని కొంత భాగాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. అక్బర్ సామ్రాజ్యం ఉత్తరాన హిమాలయాల నుంచి దక్షిణాన గోదావరి వరకు, తూర్పున బెంగాల్ పశ్చిమాన కాబూల్, కాందహార్ వరకు విస్తరించాయి.

## అక్బర్ రాజపుత్ర విధానం

అక్బర్ గొప్ప రాజనీతి పరుడు. భారతదేశంపై సార్వభౌమాధికారాన్ని పటిష్టం చేయాలంటే రాజపుత్రుల సహకారం అవసరమని గ్రహించాడు. రాజపుత్రులతో తప్పనిసరైతేనే యుద్ధం చేయాలనుకున్నాడు. వారితో వివాహ సంబంధాలు లేదా వారికి ఉద్యోగాల కల్పన, మైత్రి ద్వారా వారిని లంగదీసుకోవాలని భావించాడు. సా.శ 1562లో అంబర్ రాజు బీహారి మల్ తన కుమార్తెను అక్బర్‌కు ఇచ్చి వివాహం చేశాడు. ఆ తర్వాత బికినీర్, జైసాల్‌మీర్ రాజులు కూడా తమ కుమార్తెలను అక్బర్‌కు ఇచ్చి వివాహం చేశాడు. ఈ విధమైన సంబంధ బాంధవ్యాల వల్ల అక్బర్‌కు ఎంతో మేలు జరిగింది. రాజపుత్రులు అక్బర్‌కు నమ్మిన బంట్లుగా పనిచేశారు. మొగల్ చక్రవర్తికి అన్ని విధాల సహకారం అందించారు. రాజాతోడర్‌మల్, రాజామాన్‌సింగ్, రాజా భగవాన్‌దాసులు అక్బర్‌కు సహకరించి ఆస్థానంలో ఉన్నత పదవులు అలంకరించారు. వందలాది మంది రాజపుత్రులు అక్బర్ సైన్యంలో చేరి మొగల్ సామ్రాజ్య విస్తరణకు సహకరించారు.

అక్బర్ రాజపుత్రులకు మత స్వేచ్ఛ కల్పించాడు. వారిపై ఉన్న జిజియా మరియు తీర్థయాత్రికుల పన్నును రద్దుచేశాడు. కొద్దిమంది రాజపుత్రులు మాత్రమే అక్బర్‌తో ప్రత్యక్ష యుద్ధానికి దిగారు. వారిలో మేవాడ్ రాజు రాణా ఉదయ్‌సింగ్ ఆతర్వాత రాణా ప్రతాప సింహుడు అక్బర్‌తో ఎడతెగని యుద్ధాలు కొనసాగించారు.

### 3.3.3 Hindu Kingdoms

It consisted of Hindu states in Rajaputana headed by Mewara and Vijyanagara rulers in the south. The noteworthy point to discuss here is the existence of Rajaputana states in North India. Wedged between the northern and southern belts of the Muslim states was Rajputana, the principal Hindu dominion and indomitable after centuries of warfare. Its most famous kingdom, comprised of Mewar, was being ruled by Ranasanga, a hero of hundred battles, who failed in estimating Babur's greediness of power, who first coveted the wealth of India and later changed his mind towards the establishment of an empire in India. He thought of establishing "Hind Pad Padushahi" after the departure of Babur and joined hands with Alam Khan Lodi and Daulat Khan Lodi, who were determined to dethrone Ibrahim Lodi with the support of Babur. But it did not happen; Babur decided to retain me here after the historical Panipat result. The other Hindu kingdom, which was established in 1336, was at the peak of its glory under the most powerful and capable ruler, Sri Krishna Devaraya of the Tuluva dynasty. But Raya could not concentrate on north Indian politics; it may be due to a lack of nationalism. Raya was also involved in the incessant wars with his archrival, the Bahamian sultan.

Besides these above-mentioned kingdoms, there are a number of petty Rise and Rajas settled on the borders and in hilly areas. Thus, the country was a conglomeration of states and a reminder of Rajput India during the $8^{th}$ to $12^{th}$ centuries. It was constantly embroiled in internecine warfare, and the rulers turned a deaf ear to the danger of a foreign invasion. The people, too, devoid of any nationalistic feeling toward the rulers, were equally indifferent to the fate of the country.

The immediate cause of Babar's invasion was the invitation extended to him by Daulat Khan, the Punjab ruler, Alam Khan, the uncle of Ibrahim Lodi, and Rana Sangram Singh, the ruler and head of the Rajput confederacy, who all mistook Babar for a raider and designed to secure the imperial throne of Delhi for themselves with Babur's assistance.

## 3.4 Babur1526-1530 C.E

Early Career: Babar was born in 1483 C.E. at Andizon to a Turko-Mongo wedlock between Umer Shaik Mirza and QutulgugNighr Khan. He was descended from Timur on his father's side and from Chengiz Khan on his mother's side. Thus, Babur combined in himself the ferocity of the Mongols and the courage and capacity of the Turks. To these, when the refinement of the Persian culture was added, a personality emerged that could wield the pen and the sword with equal dexterity.

## అక్బర్ మత విధానం

భారతదేశాన్ని పరిపాలించిన ముస్లిం పాలకుల్లో అక్బర్ గొప్ప ఉదారవాది. మత సహనాన్ని ప్రదర్శించినవాడు. చిన్న తనం నుంచి అక్బర్‌కు మతం పట్ల ఉదారమైన భావాలున్నాయి. అక్బర్ సంరక్షకుడు భైరాన్‌ఖాన్ షియా ముస్లిం. అక్బర్ తల్లి ఇరాన్ దేశానికి చెందినది. విద్యా, బుద్ధులు నేర్పిన అబ్దుల్ లతీఫ్ విశ్వశాంతిని బోధించాడు. సూఫీ మత ప్రవక్తల బోధనలు కూడా అక్బర్‌ను ప్రభావితం చేశాయి. అక్బర్ హిందువులను వివాహం చేసుకోవడంతో వారి భావాలు కూడా అక్బర్‌పై ప్రభావాన్ని కనబర్చాయి. అక్బర్ జీవితంపై షేక్‌ముబారక్ కుమారులు ఫైజీ, అబుల్ ఫజల్‌ల ప్రభావం అత్యధికంగా ఉంది. అక్బర్ ఫతేపూర్ సిక్రీలో "ఇబాదత్ ఖానా" అనే ప్రార్థనా మందిరాన్ని నిర్మించాడు. ఇక్కడ మొదట్లో ఇస్లాం మతానికి చెందిన మత గురువులు చర్చలు జరిపేవారు. ఆ తర్వాత అక్బర్ ఇతర మతాల వారిని కూడా చర్చలకు ఆహ్వానించాడు. వారిలో పురుషోత్తమ లాంటి హిందూ తాత్వికులు, జైనమతానికి చెందిన హరివిజయ సూరి, భానుచంద్ర ఉపాధ్యాయ, జొరాస్టర్ మరియు క్రిస్టియన్ మతాల వారు చర్చల్లో పాలు పంచుకున్నారు. ఇబాదత్ ఖానాలో జరిగిన మత చర్చలు అక్బర్‌లో అనేకక మార్పులు తెచ్చాయి. అక్బర్ పతేపూర్ సిక్రీలోని జుమ్మా మసీదులోని ముఖ్య పూజారిని తొలగించాడు. తానే స్వయంగా మజీదులో కుద్బా చదివాడు. దీనిని ఫైజీ రచించాడు.

**అమోఘుత్వ ప్రకటన సా.శ. 1579 :** సెప్టెంబర్ 2న అమోఘుత్వ ప్రకటన చేశాడు. దీని ప్రకారం ముస్లిం మత గురువులు అక్బర్‌ను రాజ్యాధికారితోపాటు మతాధికారిగా కూడా గుర్తించాలి. ఇస్లాం మత విషయాలలో అక్బర్ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తారు. మత విషయాలలో అక్బర్‌ను ఇంగ్లాండ్‌ను పాలించిన 8వ హెన్రీతో పోల్చారు.

**దీన్-ఇ-ఇలాహి (సా.శ 1582) :** అక్బర్ 1582లో దీన్‌ఇఇలాహి అనే నూతన మతాన్ని స్థాపించాడు. " అక్బర్ తన పాలనలో నాణ్యాల ముద్రణ నుంచి అన్ని విషయాలలో చివరకు మత విషయంలో కూడా ప్రయోగాలు చేశాడని" డాక్టర్ హెూల్డన్ అభిప్రాయపడ్డాడు. అబుల్ ఫజల్ రచించిన అయినే-ఇ- అక్బర్‌లో దీన్-ఇ-ఇలాహి సూత్రాలు, నియమ నిబంధనలు ఉన్నాయి. దీని ముఖ్య పూజారి అబుల్ ఫజల్. ఆర్.ఎస్. శర్మ పేర్కొన్నట్లు " దీన్-ఇ-ఇలాహి మతానికి ఒక పవిత్ర పుస్తకం, ఒక పూజారి, సాంప్రదాయాలు ఏమీ లేవని, ఇదో పద్ధతి మాత్రమేనని, మతం మాత్రం కాదని" అన్నాడు.

## అక్బర్ గొప్పతనం

అక్బర్ గొప్ప సైనిక యోధుడు మరియు పరిపాలకుడు. జహంగీర్ రాసుకున్న తుజుకేయి జహంగీర్‌లో తన తండ్రిని గూర్చి చెబుతూ అక్బర్ దైవ కార్యాలు నెరవేర్చిన వ్యక్తిగా పొగిడాడు. యుద్ధ నిర్వహణలో పరిపాలనా యంత్ర నిర్మాణంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు. అలెక్జాండర్ లాగా గొప్ప విజయాలను సాధించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడు.

# జహంగీర్ (సా.శ. 1605-1627)

అక్బర్ మరణం తర్వాత సలీం 36 సంవత్సరాల వయస్సులో మొగల్ సింహాసనాన్ని అధీష్టించాడు. సలీం, నూరుద్దీన్ మొహ్మద్ జహంగీర్ పాదుషాగాజీ అనే బిరుదు వహించాడు. తన జీవితకాల ఆశయం ట్రాన్స్‌క్షియాను జయించాలని కలలు గన్నాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల హృదయాలు గెలుచుకోవడానికి అనేక కార్యక్రమాలు చేపట్టాడు. శత్రువులకు క్షమాభిక్ష ప్రసాదించాడు. ఖైదీలను జైలు నుంచి విడుదల చేశాడు. అంతేగాక సత్వర న్యాయం కోసం యమునా నది ఒడ్డున ఆగ్రాలో షా బురుజుపై ఒక పెద్ద బంగారు గంట కట్టించాడు. ప్రజాధరణను పొందడానికి 12 ప్రకరణాల సంస్కరణలు ప్రకటించాడు. వాటిలో కొన్ని 1. అధిక పన్నులు వసూలు చేయరాదు. 2. రహదారులపై భద్రతా చర్యలు ఏర్పాటు చేసి దోపిడీలను అరికట్టుట. 3. చనిపోయిన వారి ఆస్తులను జప్తు చేయక వారి సంతానానికి హక్కులు కల్పించుట. 4. మత్తుపదార్థాలు తయారు చేయడం, అమ్మడం నిషేధించడం. 5. బీద ప్రజల కోసం ఆసుపత్రులను ఏర్పాటు చేయడం. 6. చిత్ర హింసలు, అంగ ఛేదం లాంటి కఠిన శిక్షలు నిషేధించుట. 7. కొన్ని ప్రత్యేక రోజుల్లో జంతు వధలను నిషేధించడం మొదలైనవి. ఈ ప్రకరణలు ప్రజాజీవితంలో ఎటువంటి మార్పులు తీసుకురాలేదు. కానీ, తన అనుచర వర్గాన్ని తయారు చేసుకోవడానికి ఉపయోగపడ్డాయి. అబుల్‌ఫజల్‌ను చంపిన బీర్‌సింగ్ బుందేలాకు 3వేల మున్సబ్‌దారుగా నియమించబడ్డాడు. నూర్జహాన్ సోదరుడు అసఫ్‌ఖాన్‌కు 15వందల మున్సబ్‌దారు పదవి లభించింది. ఇతనికి ఇతిమత్-ఉద్-దౌలా అనే బిరుదును కూడా ఇచ్చాడు.

ఖుస్రూ తిరుగుబాటు : **జహంగీర్ కుమారుడు ఖుస్రూకు తండ్రితో మంచి సంబంధాలు లేవు. ఖుస్రూకు మొగలు ఆస్థానంలో మంచి** పలుకుబడి ఉండేది. ఖుస్రూ రాజా మాన్‌సింగ్ మేనల్లుడు. జహంగీర్ సింహాసనాన్ని అధీష్టించిన ఐదు నెలల తర్వాత ఖుస్రూ ఆగ్రా వదలి

He ascended the throne of the tiny principality of Farghana when he was barely twelve years old. After the consolidation of his empire, he tried to occupy Samarkand, the capital of Timur, as an heir but could not succeed. He was even driven out of Farghana as well. He left his native land for Kabul, where he carved out a small province for himself in 1504 C.E. Babar, however, refused to confine himself to Kabul. Having failed on the western front, he turned the ten years from 1519 to 1525 C. E. witnessed the diversion of all energies to India, which ultimately secured him "a permanent place in history."

## 3.4.1 The Battle of Panipat, 21st April, 1526 C.E.

As we know, Babur made up his mind to conquer India, whose wealth he had heard much about. He made several attempts between 1517 and 1526. Babar's supreme opportunity came when he made his fifth and last invasion of India on the invitation of Daulat Khan Lodi and Alam Khan Lodi and occupied Punjab and adjoining areas. But when both Daulat Khan Lodi and Alam Khan turned treacherous, Babar marched to Delhi. Meanwhile, Lodi also alerted himself and advanced from his capital to give a fitting reply to Babar. The two forces met near Delhi at historical Panipat on April 21, 1526. Apparently, Babar's army, estimated at 18000 soldiers, seemed hopelessly outnumbered by the Lodi troops of over one lakh. Nevertheless, of strength of the army, Babar attacked simultaneously employing artillery force. Once the wide front of the enemy collapsed in confusion, the Mughals surrounded the Indians on all sides. As corroborated by Babar, "by the grace and merry of Almighty God, this difficult affair was made easy to me, and that mighty army, in the course of half a day, was laid in the dust."

Sultan Ibrahim Lodi died on the battle field along with 1500 of his brave men. Delhi was occupied. Immediately, Humayun occupied Agra, where he got a vast treasure, including the "Koh-i-Noor diamond." Babur made Agra his headquarters. Thus, the battle of Panipat made Babar king of Delhi. It marked the end of the second state in Babur's conquest of Hindustan. It was decisive not only militarily but politically too; it sealed "The magnitude of Babur's task, therefore, began with panipat." The defeat of Ibrahim's army was but the beginning of Babur's task. The fate of the Lodis is sealed forever. Babar was master of Delhi and Agra, but of little more". -W. Heig.

పంజాబుకు వెళ్లి తండ్రిపై తిరుగుబాటు చేశాడు. జహంగీర్ వెంటనే ఒక పెద్ద సైన్యంతో పంజాబ్‌కు చేరుకొని ఖుస్రూను ఓడించి ఖైదీ చేశాడు. ఖుస్రూ అనుచరులైన ఉసేన్‌బేగ్, అబ్దుల్ అజీజ్‌లకు మరణ శిక్ష విధించాడు. చివరకు ఖుస్రూ చెరసాలలోనే 1622లో హత్య గావించబడ్డాడు.

**అర్జున్‌సింగ్ ఉరితీత :** సిక్కుల గురువు అర్జున్ సింగ్ ఖుస్రూకు సహకరించాడని భావించి అతని ఆస్తిని స్వాధీనం చేసుకొని మరణశిక్ష విధించాడు. ఇది కేవలం మతపరంగాకాక దీనిని రాజకీయ హత్యగా పరిగణించవచ్చు.

**నూర్జహాన్‌తో వివాహం (సా.శ 1611) :** జహంగీర్ చరిత్రలో నూర్జహాన్ పాత్ర చాలా ముఖ్యమైనది. ఈమె అసలు పేరు మెహరున్నీసా పర్షియాకు చెందిన ఘియాజ్‌బేగ్ కుమార్తె. జీవనోపాధి కోసం పర్షియా నుంచి భారత దేశానికి వస్తున్న సందర్భంలో కాందహార్ ప్రాంతంలో జన్మించింది. ఘియాజ్‌బేగ్ అక్బర్ కొలువులో చేరి ఉన్నత స్థానాలు అధిరోహించాడు. మెహరున్నీసా సౌందర్య రాశి. 17 సంవత్సరాల వయస్సులోనే మెహరున్నీసాను షేర్‌ఆఫ్ఘన్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి లాడ్లీబేగం అనే కుమార్తె కలదు. షేర్‌ఆఫ్ఘన్ బుర్ద్వాన్‌కు ఫౌజుదారుగా ఉండేవాడు. ఇతడు ద్రోహ చింతనతో ఉన్నాడని తెలుసుకొని జహంగీర్ బెంగాల్ గవర్నర్ కుతుబుద్దీన్‌ను విచారించమని పంపాడు. విచారించే సందర్భంలో షేర్‌ఆఫ్ఘన్ ఘర్షణ పడి కుతూబుద్దీన్‌ను హత్యచేశాడు. వెంటనే మొగల్ సైన్యాలు షేర్‌ఆఫ్ఘన్‌ను చంపి అతని భార్య మెహరున్నీసా, కుమార్తెను ఖైదీలుగా చేసుకొని ఆగ్రాకు తీసుకొచ్చాడు. నాలుగేళ్ల తర్వాత జహంగీర్ మెహరున్నీసాను వివాహం చేసుకున్నాడు. ఈమెకు నూర్‌మహల్ (అంత:పుర సుందరి), నూర్జహాన్ (ప్రపంచ సుందరి) అనే బిరుదులు ఇచ్చి తన పట్టపు రాణిగా చేసుకున్నాడు. జహంగీర్, నూర్జహాన్ వివాహ విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు జహంగీర్ యుక్త వయస్సులోనే నూర్జహాన్‌ను ప్రేమించాడని, తండ్రి అక్బర్ దానికి అంగీకరించకపోవడం వల్ల వివాహం చేసుకోలేదని, చక్రవర్తి అయిన తర్వాత జహంగీర్ నూర్జహాన్ భర్త షేర్‌ఆఫ్ఘన్‌ను హత్య చేయించి వివాహం చేసుకున్నాడని భావిస్తున్నారు. అయితే, ఈ ప్రేమ గాథను సమర్థించే ఆధారాలు ఏవీ లభ్యం కాలేదు.

నూర్జహాన్ అపురూప సౌందర్యవతియేగాక అసాధారణ మేధాశక్తి, చురుకుదనము కలిగిన వనిత. అయితే, అధికార కాంక్ష అధికంగాఉండం వల్ల, పరిపాలనాధికారం చేపట్టాలనే కోరికతో కుట్రలు, కుతంత్రాలు చేసింది. జహంగీర్‌తో వివాహం తర్వాత పరిపాలనలో విపరీతమైన జోక్యం చేసుకుంది. తండ్రి ఇతిమద్ ఉద్దౌల, సోదరు అసఫ్‌ఖాన్‌లకు మొగల్ ఆస్థానంలో గొప్ప పదవులను కట్టబెట్టింది. అలాగే తన కుమార్తె లాడ్లీ బేగంను జహంగీర్ కుమారుడు షహరియార్‌కు ఇచ్చి పెళ్లి చేసింది. ఈ విధంగా 1611-1627 మధ్య అసలైన అధికారాలన్నీ తానే చెలాయించింది. దీని వల్ల ఆస్థానంలో కుట్రలు, కుతంత్రాలు జరిగి మహబత్‌ఖాన్ తిరుగుబాటు చేయడం, కాందహార్‌ను కోల్పోవడం జరిగింది.

**మేవాడ్ తిరుగుబాటు (సా.శ. 1614) :** సిసోడియా వంశానికి చెందిన రాణా అమర్‌సింగ్‌పై జహంగీర్ దండయాత్ర చేశాడు. మొదట మహబత్‌ఖాన్, ఆ తర్వాత ఖుర్రం (షాజహాన్)ను పంపాడు. మొగలులు సాగిస్తున్న విధ్వంసక చర్యల నుంచి ప్రజలను రక్షించుకోవడానికి అమర్ సింగ్ మొగలులతో సంధీ చేసుకున్నాడు. ఈ సంధిలో జహంగీర్ మేవాడ్ రాజు అమర్‌సింగ్ పట్ల చాలా ఉదారతను కనబర్చాడు. అమర్‌సింగ్ మొగలుల సార్వభౌమత్వాన్ని అంగీకరించడమేగాక తన కుమారుడు రాణా కరణ్ ఐదువేల మున్సబ్‌దారునిగా ఉండడానికి అంగీకరించాడు. అమర్‌సింగ్ వ్యక్తిగతంగా దర్బార్‌కు హాజరుకాకుండా అనుమతివ్వడం, రాణా వంశం నుంచి విధిగా వివాహ సంబంధం ఏర్పాటు చేసుకోకుండా ఉండడానికి కూడా జహంగీర్ ఒప్పుకున్నాడు. మేవాడ్ పట్ల అత్యంత ఔదార్యంతో ప్రవర్తించిన జహంగీర్ రాజనీతిని చరిత్రకారులు ప్రశంసించారు.

**దక్కన్‌పై దండయాత్ర (సా.శ 1608-17) :** అక్బర్ కాలంలో అహ్మద్‌నగర్, అసీర్‌ఘర్ ప్రాంతాలను ఆక్రమించడం జరిగింది. జహంగీర్ కాలం నాటికి దక్కన్ స్వతంత్ర రాజ్యాలుగా ప్రకటించుకున్నాయి. అహ్మద్ నగర్‌లో మాలిక్ అంబర్ మంత్రిగా అన్ని అధికారాలు చే జిక్కించుకొని రాజ్యాన్ని బలోపేతం చేశాడు. శక్తివంతమైన సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జహంగీర్, అబ్దుల్ రహీం ఖాన్ ఆధ్వర్యంలో జరిపిన దండయాత్రను మాలిక్ అంబర్ తిప్పికొట్టాడు. చివరకు ఖుర్రం రాకుమారుడు అహ్మద్ నగర్‌ను ఓడించాడు. మాలిక్ అంబర్ సంధీకి అంగీకరించి నష్టపరిహారంగా 15 లక్షలు ఇవ్వడానికి అంగీకరించాడు. ఖుర్రంకు మొగల్ ఆస్థానంలో మంచిపేరు ప్రఖ్యాతలు వచ్చాయి. ఖుర్రంకు షాజహాన్ అనే బిరుదు ఇచ్చారు. అయితే, ఈ యుద్ధం వల్ల మొగలులకు ఎటువంటి లాభం చేకూరలేదు. 1620లో మాలిక్ అంబర్ తాను కోల్పోయిన ప్రాంతాలన్నింటినీ తిరిగి పునరాక్రమించాడు.

**కాందాహార్‌ను కోల్పోవుట (సా.శ 1622) :** పర్షియా పాలకుడు అకస్మాత్తుగా కాందాహార్‌ను ఆక్రమించాడు. కాందాహార్‌ను పునరాక్రమించాలని జహంగీర్ అనేక ప్రయత్నాలు చేశాడు. కానీ, ఆస్థానంలో ముఠా తగాదాల వల్ల ఇది సాధ్యపడలేదు. ఖుర్రం కాందాహార్‌పై దండయాత్ర చేయడానికి నిరాకరించాడు. నూర్జహాన్‌పై వ్యతిరేకత వల్ల ఖుర్రం కాందాహార్‌కు వెళ్లలేదు.

### 3.4.2 The battle of Khanua, 17 March, 1527 C.E.

Babur's decision to stay on in India provided a clash with the political interests of Rana Sanga of Mewar, who coveted the throne of Delhi for himself. He would have preferred the feeble Lodis to the ferocious and ambitious Mughals. Since the battle of Panipat, Rajputs under Rana started preparations for the final fight with Mughals for supremacy, which had been Rana Sanga's lone cherished ideal, "Hind pad Padshahi." On the other hand, Babar also made elaborate arrangements to meet the bravery and courage of the Rajputs, though they were disputed at the outset. Babar not only encouraged his men with a stirring and impressive speech but also impressed upon them that it is "much better to die with honour than to live with infamy" and made them swear on God that they would not turn their faces from the warfare. Consequently, conflict became inevitable between the Babar and the Raputs, leading to a battle at Kanua near Skiri in 1527, where Rana Sangram Singh was defeated and Babar scored another brilliant victory.

The battle of Khanua proved far more decisive than the battle of Panipat for the defeat of the Hindu confederacy, and the Muslim chiefs established Babar as the unquestionable victory of Hindustan. The defeat of the Rajputs broke the myth of Rajput supremacy, which in the past had posed a constant nightmare for the Muslim states of Northern India. The war made Babar shift his centre of gravity from Kabul to Hindustan.

### 3.4.3Chanderi War, 1528 C.E.

Another Rajput state that came under the control of Babar was Chanderi. Its ruler was Medini Rai, who prepared to check the advance of Babar. Apparently, Babar proceeded to Malwa, defeated Medini Rai in 1528, and occupied the fort of Chanderi.

### 3.4.4 Gogra War, 6 May, 1529 C.E.

After Chanderi's conquest, Babar concentrated his attention on the Afghan decedents of Ibrahim Lodi under the leadership of Mohammad Lodi, the brother of Ibrahim Lodi. Mohammad Lodi, with the support of Bengal's ruler, Nusrat Shah, who married Ibrahim Lodi's daughter and considered himself a logical claimant to the Delhi throne, threatened the Babar. An ultimate confrontation with the Afghan troops was a foregone conclusion. Consequently, on May 6, 1529 C.E., at Gogra, Babar met the combined Afghan forces of Bihar and Bengal at the banks of Gogra and inflicted a crushing defeat on them. This was the third and last in a series of brilliant victories that made Babar the master of northern India.

**షాజాహాన్ తిరుగుబాటు (సా.శ 1622) :** షాజాహాన్ ప్రాభాల్యాన్ని అదుపులో పెట్టడానికి నూర్జాహాన్ వేసిన ఎత్తుగడలు తిరుగుబాటుకు ప్రేరణ కలిగించాయి. జహంగీర్ తర్వాత తనకు సింహాసనం రాకుండా నూర్జాహాన్ ప్రయత్నిస్తున్నదని గ్రహించాడు. అందుచేత కాందాహార్ దండయాత్రకు వెళ్లకుండా తండ్రిపై తిరుగుబాటు చేశాడు. షాజాహాన్ తండ్రి జహంగీర్ చేతిలో ఓడిపోయి లొంగిపోయాడు. తన స్వాధీనంలో గల రోహిటాస్, అసిర్‌ఘర్ కోటలను చక్రవర్తికి దత్తం చేశాడు.

**మహబత్ ఖాన్ తిరుగుబాటు (సా.శ 1626) :** జహంగీర్ ఆస్థానంలో జరుగుతున్న కుట్రల ఫలితంగా మహబత్‌ఖాన్ తిరుగుబాటు జరిగిందని చెప్పవచ్చు. మహబత్‌ఖాన్‌కు నూర్జాహాన్‌పై ద్వేషం కలదు. అలాగే జహంగీర్ మూడవ కుమారుడు పర్వేజ్‌ను అభిమానించేవాడు. అందువల్ల నూర్జాహాన్ మహబత్‌ఖాన్‌ను కాబూల్‌కు బదిలీ చేసింది. అతనిపై అవినీతి ఆరోపణలు కూడా మోపారు. దీంతో కోపోద్రిక్తుడైన మహబత్‌ఖాన్ లాహోర్ నుంచి కాబుల్‌కు బయలుదేరుతున్న జహంగీర్‌ను జీలం నదీదాటే సమయంలో బంధించాడు. మహబత్‌ఖాన్ వంద రోజులు పరిపాలన చేశాడు. నూర్జాహాన్ కూడా చక్రవర్తితోపాటు బందీ అయింది. నూర్జాహాన్ తన రాజకీయ చతురతతో మహబత్‌ఖాన్ బందీఖానా నుంచి తన భర్త జహంగీర్‌తోపాటు బయటపడ్డారు. మహబత్‌ఖాన్ లొంగిపోయి క్షమాపణలు వేడుకున్నాడు. ఈ తిరుగుబాటు మొగల్ సామ్రాజ్య ప్రతిష్టను దిగజార్చింది.

**జహంగీర్ మరణం (సా.శ 1627) :** జహంగీర్ విశ్రాంతికై కాబూల్ నుంచి కాశ్మీర్‌కు బయలుదేరాడు. కానీ, అక్కడ జహంగీర్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. అక్కడి నుంచి లాహోర్‌కు వెళ్లాలని బయలేదేరి మార్గ మధ్యలో భీంబర్ అనే చోట అక్టోబర్ 28, 1627లో చనిపోయాడు. జహంగీర్‌ను లాహోర్‌లోని షహ్‌ద్రాలో సమాధి చేశారు.

**జహంగీర్ వ్యక్తిత్వం :** జహంగీర్ వ్యక్తిత్వాన్ని గూర్చి తుజుకే-ఇ-జహంగీర్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇతడు ప్రకృతి ప్రేమికుడు. సూక్ష్మ గ్రాహి, చిత్రకారుడు మరియు ఉదారవాది. మత విషయాల్లో లౌకిక దృష్టిని కనబర్చాడు. దేశ వ్యాప్తంగా వందలాది విశ్రాంతి గృహాలను, ఆసుపత్రులను నిర్మించాడు. కానీ, వ్యక్తిగతంగా మద్యపానానికి బానిసై అధికారాన్నంతా తన భార్య నూర్జాహాన్‌కు అప్పగించాడు. జహంగీర్ దయార్థ హృదయుడు. ఖుర్రం తిరుగుబాటు చేసినప్పుడు అతనిని శిక్షించక క్షమాభిక్ష ప్రసాదించాడు. అయితే, మరికొందరు జహంగీర్‌ను అక్బర్‌తో పోల్చలేమని, ఎందుకంటే జహంగీర్ కాంగ్రాను జయించినప్పుడు అక్కడి కోటలో ఎద్దును బలి ఇచ్చి మసీదు నిర్మించాడని, సిక్కుల గురువైన అర్జున్ సింగ్‌ను హతమార్చుట మొదలైనవి జహంగీర్‌లో గల మత విద్వేషాలను కనబరుస్తున్నాయని కొందరు చరిత్ర కారుల అభిప్రాయం. అయితే, జహహంగీర్ చర్యలు రాజకీయ ప్రేరణతో చేసినవేగానీ, మత దృష్టితో చూడకూడాదని మరికొందరు అభిప్రాయం.

జహంగీర్ గొప్ప యోధుడైనప్పటికీ అతనికిగల మద్యపాన వ్యసనం వల్ల తన ప్రతిష్టను కోల్పోయాడు. పరిపాలనా అధికారాన్నంతా నూర్జాహాన్‌కు అప్పగించడం వల్ల ఆస్థానంలోకుట్రలు కుతంత్రాలకు దారితీసి అనేక తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఏమైనప్పటికీ అక్బర్ స్థాపించిన సామ్రాజ్యాన్ని పరిపాలనా విధానాన్ని కొనసాగిస్తూ మత సహనాన్ని పాటించిన మొగల్ చక్రవర్తిగా చరిత్రలో నిలిచిపోయాడు.

# షాజహాన్ (సా.శ.1627 - 1658)

మొగల్ వంశ చక్రవర్తులలో షాజహాన్ పాలనా కాలానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇతని కాలంలో దేశ ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో పురోభివృద్ధి సాధించి స్వర్ణయుగంగా పేరుగాంచింది. షాజాహాన్ 1592లో లాహోర్‌లో జహంగీర్- జగత్‌గోసాయిన్ లేదా జోద్‌బాయ్‌లకు జన్మించాడు. ఇతని అసలు పేరు ఖుర్రం. తల్లి మార్వార్ రాజపుత్ర రాజు ఉదయ్‌సింగ్ కుమార్తె. అక్బర్ భార్యల్లో ఒకరైన రుకియా బేగం ఖుర్రంను పెంచి పెద్ద చేసింది. షాజాహాన్ విద్యాభ్యసం పట్ల అక్బర్ ఎంతో శ్రద్ధ వహించాడు. షాజాహాన్ తుర్కి,పారశిక భాషలను నేర్పడంతోపాటు చరిత్ర, రాజనీతి శాస్త్రం, మత శాస్త్రం, భూగోళ శాస్త్రం మొదలైన శాస్త్రాలను అభ్యసించాడు. యుద్ధ నైపుణ్యంలో అసమాన ప్రతిభను కనబర్చాడు.

**వారసత్వ యుద్ధం :** జహంగీర్ సా.శ. 1627లో చనిపోగ అతని పట్టపురాణి నూర్జాహాన్ తన అల్లుడైన షహరియార్‌ను మొగల్ చక్రవర్తిగా చేయాలని సంకల్పించింది. అయితే, నూర్జాహాన్ సోదరుడు అసఫ్‌ఖాన్ తన అల్లుడైన షాజాహాన్‌ను చక్రవర్తిగా చేయాలని సంకల్పించాడు. షహరియార్ లాహోర్‌లో పట్టాభిషేకం చేసుకున్నాడు. ఇటువంటి పరిస్థితుల్లో దక్కన్‌లో ఉన్న షాజాహాన్ రాజధానికి చేరుకున్నాడు. అంతలోపే అసఫ్‌ఖాన్ షహరియార్‌పై దండెత్తి ఓడించి బందీ చేశాడు. ఆ తర్వాత షహరియార్, ఖుస్రు కుమారుడైన దావర్ బక్షులను వధించడం జరిగింది.

Babar's empire extended from Badakshan to Bengal, from Bihar in the west, from the Himalayas in the north, and from Chanderi in the south.

## 3.5 Estimate

It is clear, therefore, that he had no time to exercise his administrative skills. He was a firm believer in the Divine Right Theory; he wanted to elevate the monarchy above all other nobles. He was a staunch Sunni Muslim and had full faith in God, but he was not a bigot. He was rarely ferocious but generally kind and generous.

Babar's contribution to Indian history, therefore, is largely based on his conquests. For the first time, he inaugurated a political empire that did not apply for religious sanction to the Khalifa, and no Mughal king looked up to Turkey for spiritual guidance. Babar also set forth the guidelines of a future Rajput policy by marrying Humayun and Kamran to the daughters of Medini Raji based on diplomatic alliances. Babur's rule also had certain cultural repercussions. On the cultural front, Bar's literary achievements were truly momentous. His autobiography is described as "a most remarkable piece of statistics." Babur invented a style of verse called "Mutai-yan." and also penned a useful treatise on jurisprudence. He excelled equally in music and other arts.

To conclude, while Babar cannot be described as an "empire builder," nevertheless, none can deny him the guidelines of an enlightened despotism that were so vigorously carried out by his successors. And also, one has to accept that he was its founder and that only Mughal genealogy was developed.

# 3.6 Humayun 1530–1555 C.E.

"Of the less fortunate sultans with whom mediaeval history abounds, Humayun ranks the foremost." Dealt unkindly by fate as well as by posterity, he is the recipient of the maximum number of epigrams: an opium addict; a lotus eater, who dreamt away his most precious hours in the opium eater's paradise. "If there was a possibility of falling, Humayun was not the man to miss it." "He tumbled through life, and he tumbled out of it." —Lane Pool

**షాజాహాన్ పట్టాభిషేకం :** శత్రువులందరినీ వధించిన తర్వాత ఫిబ్రవరి 14న 1628లో కుర్రం, అబ్దుల్ ముజఫర్ షహాబుద్దీన్ మహ్మద్ సాహెబ్ కిర్మాని షాజాహాన్ పాదుషాఘాజీ అనే బిరుదుతో సింహాసనం అధిష్టించాడు. ఈ సందర్భంగా కోట్ల రూపాయలు ఖర్చు చేసి మహావైభవంగా పట్టాభిషేకం జరుపుకున్నాడు. అసఫ్‌ఖాన్‌ను 8వేల ఆశ్విక దళానికి మున్సబ్ దారునిగా నియమిస్తూ సామ్రాజ్యానికి వజీర్‌గా నియమించబడ్డాడు. మహబత్ ఖాన్ హోదాను పెంచి అతని మున్సబ్‌ను 7వేల జత్ 7వేల సవర్లకు పెంచాడు. అతనికి ఖాన్– ఇఖానా అనే బిరుదు ఇచ్చాడు. నూర్జాహాన్‌కు సాలుకు రెండు లక్షల రూపాయల మనోవర్తి కల్పించి ఆమెను మరణించే వరకు పోషించాడు. షాజాహాన్ మద్దతుదారులు విలువైన బహుమానాలను ఉన్నత పదవులను పొందారు.

**జుజుర్‌సింగ్ తిరుగుబాటు :** బీర్‌సింగ్ బుందేలా కుమారుడు జుజుసింగ్ షాజాహాన్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించాడు.కానీ, మహబత్‌ఖాన్ చేతిలో ఓడిపోయి ఐదేళ్లు మొగల్ సేవలో పనిచేసి ఆ తర్వాత మరోసారి తిరుగుబాటు చేశాడు. గోండ్వానాను ఆక్రమించి రాజా ప్రేమ్‌నారాయణ్‌ను హత్య చేశాడు. అంతట షాజాహాన్ కుమారుడు ఔరంగజేబు జుజూర్‌సింగ్ చేసిన తిరుగుబాటును అణచివేశాడు.

**ఖాన్‌జహాన్‌లోడి తిరుగుబాటు :** షాజాహాన్ కాలంలో దక్కన్ గవర్నర్ ఖాన్ జహాన్‌లోడి చేసిన తిరుగుబాటు ముఖ్యమైనది. ఇతడు షాజాహాన్‌ను గుర్తించక మల్వాలోని మాండును ఆక్రమించడానికి ప్రయత్నించాడు. ఈ తిరుగుబాటును అణచివేయడానికి మహ్మద్‌ఖాన్‌ను దక్కన్ గవర్నర్‌గా నియమించాడు. ఖాన్ జహాన్‌లోడీ ఆగ్రా నుంచి తప్పించుకొని గోండ్వానాకు చేరుకున్నాడు. అంతటా షాజాహాన్ ఆజంఖాన్ నాయకత్వంలో పెద్ద సైన్యాన్ని ఏర్పాటు చేసి ఖాన్‌జహాన్‌పైకి పంపాడు. శివాజీ తండ్రి షాజీ బోంస్లే కూడా మొగల్ సైన్యాలతో సహకరించాడు. చివరకు ఖాన్‌జహాన్‌లోడీ తిరుగుబాటును సమర్థవంతంగా అణచివేసి దక్కన్‌లో శాంతిభద్రతలను కాపాడాడు.

**షాజాహాన్ కాలం నాటి విశేషాలు :** మొగల్ సామ్రాజ్యాన్ని పరిపాలించిన వారిలో అక్బర్ మరియు షాజాహాన్‌లు గొప్ప పరిపాలకులు. వీరి పరిపాలనలో మొగల్ సామ్రాజ్యం శాంతిభద్రతలకు నిలయమై సిరిసంపదలతో తులతూగుతూ అత్యున్నత శిఖరాలను అందుకుంది. విదేశీ యాత్రికులైన బెర్నియర్, ట్రావెర్నియర్, మానుషిలు షాజాహాన్ కాలాన్ని గొప్పగా వర్ణించారు. షాజాహాన్‌ను గురించి చరిత్రకారుల్లో భిన్నమైన అభిప్రాయాలున్నాయి. వి.ఏ.స్మిత్ పేర్కొన్నట్లు "షాజాహాన్ పరిపాలకుడుగా పూర్తిగా విఫలం చెందాడని అందుకే ఇతని కాలం స్వర్ణయుగం కాదని" తెలిపాడు. కానీ సమకాలీన చరిత్రకారులైన కాఫిఖాన్ మరియు రాయ్‌వర్మలు షాజాహాన్ కాలం నాటి ఉన్నతిని ప్రశంసించారు. అలాగే ఐరోపా యాత్రికులైన లేనేపూల్, ఎల్ఫిన్‌స్టోన్‌లు షాజాహాన్ కాలాన్ని స్వర్ణయుగంగా పరిగణించారు. హంటర్ పేర్కొన్నట్లు "షాజాహాన్ కాలంలోనే మొగల్ సామ్రాజ్యం గొప్ప ఐక్యతను పొందడమేగాక అద్భుతమైన ప్రగతిని పొందిందని ప్రశంసించాడు."

## పరిపాలనా విజయాలు

**శాంతిభద్రతలు :** మొగల్ సామ్రాజ్యంలో దొంగతనాలు, దారిదోపిడీలు అత్యధికంగా ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. కానీ, షాజాహాన్ కాలంలో సమర్థవంతమైన శాంతిభద్రతలను ఏర్పాటు చేశాడు. దీని వల్ల ప్రజజలు సుఖశాంతులతో జీవించి ఐశ్వర్య వంతంగా ఎటువంటి బాదలు లేకుండా జీవించారు. షాజాహాన్ తండ్రి నుంచి ఓ పెద్ద సామ్రాజ్యాన్ని వారసత్వంగా పొందడం వల్ల వారసత్వ యుద్ధాలు పరిపాలనా లోపాలు కొన్ని ఉన్నప్పటికీ నిరంతర శాంతిభద్రతలను కల్పించడంలో షాజాహాన్ శ్రద్ధ కనబర్చాడని తెలుస్తుంది. ట్రావెర్నియర్ పేర్కొన్నట్లు షాజాహాన్ తన సామ్రాజ్యంలోని ప్రజలను తన సంతానంగా భావించి పరిపాలించాడని ప్రశంసించాడు.

**సైనిక విజయాలు :** షాజాహాన్ గొప్ప సైనిక యోధుడు, యుద్ధ వీరుడు ఇతడు క్షత్రియులపై అనేక విజయాలు సాధించిన సైనిక యోధుడు తన సామ్రాజ్యంలో మొగల్ సైన్యాన్ని బలోపేతం చేసి గొప్ప సైనిక వ్యవస్థగా తీర్చిదిద్దాడు. తన కాలంలో జరిగిన జుజూర్‌సింగ్ మరియు ఖాన్ జహాన్‌లోడీ తిరుగుబాటును అణచివేశాడు. దక్కన్‌లో కూడా అహ్మద్ నగర్, బీజాపూర్, గోల్కండ సుల్తానులను మొగల్ సామ్రాజ్య పరిధిలోకి తీసుకొచ్చాడు.

**రెవెన్యూ విధానం :** షాజాహాన్ కాలంలో రెవెన్యూ విధానంలో మౌలిక మార్పులు గోచరిస్తాయి. షాజహాన్ తలపెట్టిన బృహత్ నిర్మాణాల కొరకు రెవెన్యూ విధానాన్ని అమలు పర్చాడు. పండిన పంటలో 1/2వ వంతు రెవెన్యూగా వసూలు చేశాడు. మోర్‌ల్యాండ్ పండితుడు పేర్కొన్నట్లు "షాజాహాజన్ రాజ్య ఆదాయాన్ని" వృద్ధి చేశాడు. వ్యాపార పారిశ్రామిక రంగం బాగా అభివృద్ధి చెందింది. కాఫీఖాన్ పేర్కొన్నట్లు "అక్బర్ గొప్పయోధుడు మరియు న్యాయాధ్యక్షుడు అయితే షాజాహాన్ కాలంలో ప్రతి రంగం సంస్కరించబడి గొప్ప పరిపాలనా విధానానికి నాందీ పలికింది. వెలకట్టలేనంత సంపద ఖజానాలో ఉండేదని" చరిత్ర కారుల అభిప్రాయం.

**ప్రజా ఉపయోగ నిర్మాణాలు :** షాజాహాన్ కాలంలో ప్రజా సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకున్నారు. వ్యవసాయానికి నీటి పారుదల సౌకర్యాలు కల్పించి కాలువలు తవ్వించాడు. అనేక విద్యాలయాలను, కళాశాలలను, మసీదులను, విశ్రాంతి గృహాలను, ఉద్యానవనాలను

Humayun was born on March 6, 1508, and as the eldest born son of Babar, was brought up amidst all the affection and pampering due to being an heir. He was equally well trained in letters and the art of kingship. He was fondly named Humayun, which means "fortunate," but it is an irony of fate that Humayun proved to be a very unlucky ruler. His full name was Nasir ud-din Humayun.

### 3.6.1 Accession of Humayun

Humayun was enthroned on December 29, 1530 C.E, three days after the death of his father. Thus, the reason for the three-day delay was the conspiracy that was concocted during the life of Babar but ended in failure due to the instability of Khalifa Nizamuddin Ali.

### 3.6.2 Humayun's Early Difficulties

As Babur had bequeathed to Humayun "a congeries of territories uncemented," his son Humayun had to face various difficulties just after his coronation. His brothers and relatives proved to be his great enemies, and the Afghans were his worst antagonists. They still cherished hopes to regain their lost empire and wanted to capture the throne that Babur had occupied with his efficient victories.

Babar's last words, "behave kindly with our brothers even if they do not deserve it," proved fatal for Humayun. He, being a true son, endeavoured to follow the verdict of his father in true spirit, but all three brothers of Humayun did not prove faithful and loyal to their elder brother. As the Mughal Empire was not properly consolidated at the time of the accession of Humayun, cooperation among the brothers was very much required for the stability of the empire, but the selfish and ambitious brothers, instead of establishing harmony, put hurdles in the way of their brother and weakened his position. Kamran Mirza was the most dangerous of Humayun's brothers, whereas Askari and Hindal were "dangerous only as tools for ambitious men to play upon," but they continued to create difficulties for Humayun from time to time.

Babur had lavishly distributed jagirs to his relatives. It added to their power and prestige, and they began to aspire for the throne. As soon as Babar breathed his last, they began to raise their heads in order to capture the throne. Mahdi Khwaja, the brother-in-law of Humayun, and Muhammad Sultan Mirza, a cousin of Humayun, also aspired for thethrone and revolted again and again to achieve their goal. Thus, the brothers and the relatives of Humayun also increased his miseries and added to his difficulties.

ఏర్పాటు చేసి ప్రజాభిమానాన్ని చూరగొన్నాడు. ఇతడు కొంత వరకు మత చాందసవాది అయినప్పటికీ ప్రజాపయోగకరమైన పనులు చేసి ప్రజాభిమానాన్ని సంపాధించాడు. సా.శ.1630–1646 మధ్య వచ్చిన కరువు కాటకాలను ఎదుర్కొని ప్రజలకు సుఖశాంతులు అందించాడు.

విద్యా, సాహిత్యాభివృద్ధి : ఇతర మొగల్ చక్రవర్తులలాగే షాజాహాన్ కూడా విద్యా, సాహిత్యాభివృద్ధి కోసం గణనీయమైన కృషి చేశాడు. అక్బర్ చక్రవర్తిలాగే ఇతడు కూడా అరబిక్, పర్షియన్, సంస్కృత భాషాభివృద్ధికి ఎనలేని సేవ చేశాడు. ఇతని కాలంలో అనేక విద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఢిల్లీలో జామా మసీదు దగ్గర ఓ కళాశాలను స్థాపించాడు. షాజాహాన్ మరియు అతని కుమారుడు దారాషికో హిందీ భాషను మాట్లాడడమేగాక హిందీ పాటలను ఆస్వాధించేవాడు. నాటి గొప్ప హిందీ కవులైన సుందరదాసు, చింతామణి మరియు కవీంద్రాచార్యులు షాజాహాన్ ఆస్థానంలో గొప్ప స్థానాలు అలంకరించారు. జగన్నాథ పండితుడు గొప్ప సంగీత విధ్వాంసుడు. ఇతడు మహాకవిరాయ్ అనే బిరుదు పొందాడు. అనేక సంస్కృత పుస్తకాలు పరిషియా భాషలోకి అనువదించబడ్డాయి. అబ్దుల్ హమీద్ లహరి మరియు కాఫిఖాన్‌లాంటి చరిత్రకారులు షాజాహాన్ అభిమానాన్ని సంపాదించారు. సైన్స్, టెక్నాలజీ, ఖగోళ శాస్త్రాలు కూడా గననీయంగా అభివృద్ధి చెందాయి.

భవన నిర్మాణ, వాస్తు, శిల్ప కళారంగాలు : షాజహాన్ కాలం భవన నిర్మాణాలకు,వాస్తు, శిల్ప కళలకు స్వర్ణయుగమని చెప్పవచ్చు. ఇతడు గొప్ప యోధుడేగాక గొప్ప భవన నిర్మాత భవన నిర్మాణాలలో ఢిల్లీలోని ఎర్రకోట, ఆగ్రాలోని తాజ్‌మహాల్, మోతీమసీద్, దివానీ -ఇ-ఆమ్, దివానీ–ఇ–ఖాస్ మరియు ముసల్మాన్‌కోట చెప్పుకోదగినవి. షాజహాన్ నిర్మాణాలన్నింటిలో తలమానికమైనది తాజ్‌మహాల్. షాజహాన్ తన భార్య ముంతాజ్ మహాల్ జ్ఞాపకార్థం యమునా నది తీరంలో తాజ్‌మహాల్‌ను నిర్మించాడు. ముంతాజ్ బేగం క్రీ.శ 1631లో చనిపోయింది. తాజ్‌మహాల్ కట్టడాన్ని అద్భుతమైన కట్టడంగా చరిత్రకారులు పేర్కొన్నారు. ఎల్ఫిన్ స్టోన్ రాసినట్లు తాజ్‌మహల్‌లాంటి కట్టడం ఐరోపా లేదా ఆసియాలో లేదన్నారు. అలాగే డాక్టర్ బి.పి. సక్సేనా పేర్కొన్నట్లు “తాజ్‌మహల్‌లో సజీవ కళ ఉట్టిపడుతుందని, అద్భుతమైన ఇంజినీరింగ్ నైపుణ్యమని” పేర్కొన్నాడు. ఈ విధంగా షాజహాన్ కాలం సాంస్కృతిక కళారంగాలకు పేరుగాంచి స్వర్ణయుగంగా కీర్తించబడింది.

షాజహాన్ స్వభావం : షాజహాన్ పరిపాలనపై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. షాజహాన్ పరిపాలనా రంగంలో అనేక మార్పులు చేర్పులు చేశాడు. దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పాడు. అద్భుతమైన కట్టడాలను నిర్మింపజేశాడు. అయితే, అదే సమయంలో యువరాజుగా ఉన్నప్పుడే జహంగీర్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి తన వ్యతిరేకులందరినీ దయాదాక్షిణ్యాలు లేకుండా హతమార్చాడు. తన కుమారుల్లో ఎద్ద కుమారుడు దారాషికోపై ప్రేమను కనబర్చడంతో మూడవ కుమారుడు ఔరంగజేబు తండ్రికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. అలాగే కట్టడాల కోసం ప్రభుత్వ ఖజానాను విపరీతంగా ఖర్చు చేసి రైతుల, కార్మికుల, కళాకారుల ధనాన్ని కట్టడాల కో సం వృథా చేశాడు. ఈ విధంగా షాజహాన్ పాలనలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ ఇతని కాలంలో మొగల్ సామ్రాజ్యం అత్యున్నత శిఖరాలను అందుకుంది.

# ఔరంగజేబు (సా.శ. 1658 – 1707)



https://upload.wikimedia.org/wikipedia/commons/thumb/e/e6/Aurangzeb_in_old_age_2.jpg/255px-Aurangzeb_in_old_age_2.jpg

ఔరంగజేబు సా.శ. 1658లో మొగల్ సింహాసనాన్ని అధీష్టించి ఏకదాటిగా 50 సంవత్సరాలు (1707) వరకు భారతదేశాన్ని పరిపాలించాడు. తన పరిపాలనలో దేశంలోని ప్రతి విభాగాన్ని సంస్కరించడమో, మార్చడమో చేశాడు. ఇతడు గొప్ప విద్యావేత్త. పర్షియన్, అరబిక్ భాషల్లో దిట్ట. ఇస్లామిక్ తత్వాన్ని ఆకలింపు చేసుకున్నాడు. అంతేగాక గొప్ప యోధుడు. ఇతర మొగలాయి చక్రవర్తుల మాదిరి గాక మద్యానికి, వ్యభిచారానికి దూరంగా ఉన్నాడు. అయితే, దేశంలో కఠినమైన విధానాలు అనుసరించి సంగీత, సాహిత్యాలను సైతం నిషేధించి ప్రజాఆగ్రహానికి గురయ్యాడు. ఔరంగజేబు క్రీ.శ 1618 అక్టోబర్ 24న ఉజ్జయిని దగ్గర దౌడ్‌లో జన్మించాడు. తండ్రి షాజాహాన్ తల్లి ముంతాజ్‌మహల్. తండ్రి షాజహాన్ యువరాజుగా ఉన్నప్పుడు తన తండ్రి జహంగీర్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడంతో బాలుడైన ఔరంగజేబును, దారాషికోను బందీలుగా లాహోర్‌కు పంపబడ్డారు. ఆ తర్వాత షాజహాన్

లొంగిపోవడంతో ఇద్దరు సోదరులు మీర్‌మహ్మద్ అసీం దగ్గర విద్యాభ్యాసం చేశారు. పిన్న వయస్సులోనే ఖురాన్ వల్లె వేయడం, హదీస్‌లపై పట్టు సంపాదించాడు. యుద్ధ విద్యల్లో ఆరితేరాడు.

ఔరంగజేబు 15 ఏళ్ల వయస్సులో గతి తప్పిన ఏనుగును లంగదీసుకొని తన సాహసాన్ని

ప్రదర్శించి ప్రశంసలు పొందాడు.

### 3.6.3 Humayun's Military Weakness

In such a critical situation, the personal character of the ruler was a matter of vital significance, but Humayun, though he possessed all the Humayun virtues of his great father, lacked "the decision and spirit of command, without which no prince can secure the respect and confidence of his subjects." He was too gentle and good to be successful at such an age and under such circumstances. Humayun failed due to his "beautiful but unwise" clemency. He did not indulge in war against his enemies one by one, like a true statesman and shrewd politician, but rather he divided his forces and fought on all fronts simultaneously. It weakened the army and shattered the power of the Mughals. They were the same forces that had defeated the advance guards of Rana Sanga and won laurels for Babar. In fact, Humayun, owing to his own incapability, had weakened their valour and marred their confidence, which resulted in a series of failures against the enemy and brought a bad name to the army and its commander as well.

### 3.7 Division of Empire

Humayun treated his brothers very kindly and divided his empire among them. He granted Kabul and Kandhar to Mirza Kamran; Sambhal was given to Askari; and Mewar to Hindal. According to Akbarnama, Mirza Suleiman was confirmed in Badakshan, and every one of the Amirs also received an increment of his Jagisr. DR. A. Srivastava condemned this foolhardy policy of Humayun as it had weakened the strength of the kingdom. But Dr. R.P. Tripathi feels that Mongols and Turks It was the only way to save the country from civil war, but it was definitely wrong on the part of Humayun to grant Punjab to Kamran later on. It exalted the prince to the possession of dominion and power nearly equal to his own.

Kamran, being a great flatterer, also succeeded in getting the district of Hissar Firoza from Humayun. It further put hurdles in the recruitment of soldiers for the Mughal army. Dr. Ishwari Prasad has aptly remarked in this connection that "it was a mistake on Humayun's part to make these concessions, because they created a barrier between him and the lands beyond the Afghan hills."

## 3.8 Humayun's conquests

### 3.8.1 Expedition of Kalinjar, 1531 C.E.

The first expedition of Hujmayun as emperor of India was on Kalinjar. It became all the more imperative for the Mughals to secure the possession of the fort since Bahdur Shah had annexed Malwa. Taking advantage

## ఔరంగజేబు తొలి జీవితం

1.యువరాజుగా బుందేల నాయకుడైన జుజుర్ సింగ్ తిరుగుబాటును అణచివేసి అక్కడ అనేక మంది హిందువులను ఇస్లాంలోకి మార్చాడు.

2. సా.శ. 1636-1644 మధ్య దక్కన్ గవర్నర్‌గా సామ్రాజ్య విస్తరణ గావించి పటిష్టమైన పరిపాలన ప్రవేశపెట్టాడు.

3.సా.శ. 1645-1647 మధ్య గుజరాత్ గవర్నర్‌గా పనిచేశాడు.

4.సా.శ. 1647-1648లలో బాల్క్ మరియు బుకారాలపై దండెత్తి గొప్ప ధైర్య సాహసాలను ప్రదర్శించాడు.

5.సా.శ.1648-1652 మధ్య ముల్తాన్, సింధూ ప్రాంతాలకు గవర్నర్‌గా పనిచేశాడు. ఈ కాలంలో కోల్పోయిన కాందాహార్‌ను పున: ఆక్రమించడానికి ప్రయత్నించి విఫలమయ్యాడు.

6.సా.శ. 1652-1657 మధ్య రెండోసారి దక్కన్ గవర్నర్‌గా పనిచేసి గోల్కొండ, బీజాపూర్‌లను లొంగదీసుకున్నాడు.

## చక్రవర్తిగా ఔరంగజేబు

1658 జూలై 21న 'అలంఘీర్' అనే బిరుదుతో మొగల్ సింహాసనాన్ని అధిష్టించాడు. అలంఘీర్ అనగా ప్రపంచాన్ని జయించు వాడు అని అర్థం. అలాగే 'పాదుషా '(చక్రవర్తి) మరియు ఘాజీ (పవిత్ర యుద్ధ వీరుడు) అనే బిరుదులను ధరించాడు. సింహాసనం అధిష్టించిన తర్వాత అనేక దండయాత్రలు చేశాడు.

## ఔరంగజేబు మత విధానం

ఔరంగజేబు గొప్ప విద్యావేత్త అయినప్పటికీ మత విషయంలో ప్రతివిషయాన్ని సున్నీ ముస్లిం దృష్టితోనే చూశాడు. మతం రాజనీతిని అధిగమించింది. భారత దేశాన్ని ఇస్లాం మత రాజ్యంగా రూపొందించాలని హిందువులపై జీహాద్ అనే పవిత్ర యుద్ధాన్ని కొనసాగించాడు. అందులో భాగంగా అనేక పవిత్ర శాసనాలు ప్రవేశపెట్టాడు.

1. దేశ వ్యాప్తంగా మద్య పానం, గంజాయి అమ్మకాన్ని సేవించడాన్ని నిషేదించాడు.

2. దేశంలో అనేక దేవాలయాలను నేల మట్టం చేశాడు. అందులో మధుర, బెనారస్ మరియు కథియవాడ్ ఆలయాలు ప్రముఖమైనవి. 3. హిందూవులపై అధిక పన్నులు విధించాడు.

4. రాజస్థానంలో సంగీత నాట్యాలను నిషేధించడమేగాక తాను కూడా వాటికి దూరంగా ఉన్నాడు.

5. సతీ సహగమనాన్ని రద్దు చేయడానికి ప్రయత్నించాడు.

6. ఇస్లామేతరులపై జిజియా పన్నును పున:రుద్ధరించాడు.

7. రాజపుత్రులు తప్ప ఇతరులు ఎవ్వరూ గుర్రాలపై కానీ, అంబారీ లపై కానీ, పల్లకీలపై వెళ్లరాదని శాసించాడు.

ఔరంగజేబు చేసిన ఈ చర్యల వల్ల అత్యధిక హిందువులలో అసహనం కలిగింది. ఈ వ్యతిరేకతలు తిరుగుబాట్లు రూపం దాల్చడంతో వాటిని అణచివేయడానికి తన పరిపాలనా కాలాన్ని వెచ్చించాల్సి వచ్చింది.

**1 జాట్, బుందేలు మరియు సత్నామీలు తిరుగుబాటు :** మధుర ప్రాంతంలో నివశించే జాట్లను అక్కడి ఫౌజ్‌దార్ అబ్దున్ నబీ హింసించడం వల్ల జాట్‌లు తిరుగుబాటు లేవదీశారు. గోక్లా, రాజారామ్, చుర్‌మన్ నాయకత్వంలో గొప్ప తిరుగుబాటును లేవదీశారు. రాజారామ్ సికంద్రాలోని అక్బర్ సమాధిని కూడా దోచుకున్నాడు. చివరకు జాట్‌ల తిరుగుబాటును అత్యంత కఠినంగా అణచివేయడం జరిగింది.

బుందేలుల నాయకుడు చత్రసాల్ తిరుగుబాటు చేసి తూర్పుమాల్వా ప్రాంతం పన్నాలో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాడు. సంతాలులు కూడా ఔరంగజేబుకు వ్యతిరేకంగా తిరుబుటు చేసి ఓడిపోయాడు. .

**సిక్కుల తిరుగుబాటు :** సిక్కుల తొమ్మిదో గురువు గురుతేజ్ బహదూర్‌ను ఉరితీయడంతో 'సిక్కులు' ఔరంగజేబుకు వ్యతిరేకంగా తిరుగుబాటు లేవదీశారు. సిక్కులు ఒక సైనిక వ్యవస్థగా ఏర్పడి మొగలులపై ప్రతీకారం తీర్చుకోవడానికి పెద్దఎత్తున ప్రయత్నాలు ప్రారంభించారు.

of the threat against Kalpi by Raja, Humayun was determined to seize Kalinjar fort and led the expedition in March 1531 C.E. The Raja barely signed a truce when Humayun received the news of Afghan turbulence in the east and their seizure of Jaunpur.

After the Kalinjar expedition, Humayun targeted the seizure of the fort of Chunar, "the gateway to eastern India," and a centre of enormous wealth that was held by Shersha, the rising star of the east. Humayun defeated Shersha and occupied Chunar in 1532, but Sherkhan cleverly delayed complying with the imperial order. Meanwhile, Humayun left Chunar in a hurry while accepting peace proposals instead of crushing his power completely. It was indeed the greatest blunder committed by Humayun, for which he was later deprived of his throne.

### 3.8.2Against Bahadur Shah of Gujarat, 1535–36 C.E.

Gujarat, as the largest production centre of textiles, metalwork, and semi-precious stones, not only serves as the pivot for all economic activity and wealth but also strategically and financially has always proved a "cynosure" for the Indian rulers. Humayun showed no inclination to conquer it due to his involvement in eastern India. But, the occupation of Rajput kingdoms by Bahadur Shah and the appeal of Rani Karnavati for help led to the change in Humayun's action against Bahadur Shah. Besides expanding territories, Bahadur Shah stressed Humayun's enemies like Alam Khan, Mohammed Zaman Mirza, and the Governor of Kalpi. Provoked by all these, Humayun declared war on Bahadru Shah on April 20, 1535 C.E., scored an easy victory, and appointed his brother Askari as its governor. Again, without consolidating these conquests, he indulged in pleasures. Meanwhile, Bahadur Shah expelled Askari from Gujarat and reoccupied. Thus, Humayun's conquest of Gujarat did not yield any outstanding benefits to him.

### 3.8.3 Wars and encounters with Sher Shah

Another important tragedy in the life of Humayun was that he had Sher Sha as the contemporary ruler. On the one hand, Sher Shah was a shrewd politician, cunning, and a man of commitment who had the tendency to rise to the occasion even in remote circumstances. On the other hand, he had the potential to defeat the opponent on a couple of occasions, but due to a lack of indecisiveness to discern the greater devil, lamentably lacked the shrewdness to take decisions and a spirit of command, was prone to introspection over the course of action, and had the tendency to procrastinate, which earned him the reputation of dreaming away his precious hours.

## రాజపుత్ర విధానం

అక్బర్ రాజపుత్రులతో స్నేహ సంబంధాలు కొనసాగించగా ఔరంగజేబు రాజపుత్రులపట్ల వ్యతిరేకతను కనబర్చాడు. రాజుపుత్రులను లంగదీసుకోడానికి, ధనాన్ని కాలాన్ని వెచ్చించడం వల్ల మొగల్ సామ్రాజ్యంలో అస్థిరత చోటుచేసుకుంది. అందువల్లే దక్కన్ దండయాత్రలో పశ్చిమోత్తర దండయాత్రల్లో రాజపుత్రుల సహకారాన్ని ఔరంగజేబు పొందలేకపోయాడు.

మార్వార్ రాజు జశ్వంత్‌సింగ్ మరణం తర్వాత ఔరంగజేబు మార్వార్‌ను ఆక్రమించి అక్కడ అనేక దేవాలయాలను నేలమట్టం చేశాడుజశ్వంతసింగ్ కుమారుడు అజీత్ సింగ్‌ను మార్వార్ రాజుగా గుర్తించక మొగల్ రాజప్రసాదంలో ఉంచాడు. అంతట మార్వార్ చేరుకొని తిరుగుబాటు లేవదీశాడు. మేవాడ్ రాజు రాణా రాజ్‌సింగ్ మార్వార్‌కు సహాయంగా యుద్ధరంగంలోకి దిగాడు. మొదట్లో ఔరంగజేబు రాజపుత్రులను ఓడించినప్పటికీ వారు మొగల్ రాకుమారుడు రెండో అక్బర్‌ను ఓడించి తరిమివేశాడు. ఔరంగజేబు మేవాడ్‌ను ఓడించేందుకు ఆజం మరియు ముఅజ్జంలను పంపాడు. ఈ కాలంలోనే రెండో అక్బర్ రాజపుత్రుల సహకారంతో తండ్రి ఔరంగజేబుపై తిరుగుబాటు చేశాడు. ఔరంగజేబు చాలా తెలివిగా రెండో అక్బర్‌కు – రాజపుత్రులకు మధ్య విభేదాలు సృష్టించి రెండవ అక్బర్‌ను ఓడించాడు. అయితే మార్వార్ రాజు ఔరంగజేబు మరణం వరకు కూడా యుద్ధాలు కొనసాగించాడు. రాజపుత్రులతో చేసిన నిరంతర యుద్ధాల వల్ల మొగల్ సామ్రాజ్యంలో శాంతి భద్రతలు లోపించిడం ఆర్థిక వ్యవస్థ క్షీణించడం అలాగే మొగలులు గౌరవ మర్యాదలను కోల్పోవడమేగాక సామ్రాజ్య పతనానికి కారణమయ్యింది.

## దక్కన్ విధానం

ఔరంగజేబు ఆశయం అఖిల భారత సామ్రాజ్య స్థాపన. కేవలం ఉత్తర భారత దేశ దిగ్విజయ యాత్రలతో సరిపెట్టుకోక దక్షిణ భారత దేశంపై కూడా తన దృష్టిని కేంద్రీకరించాడు.

**బీజాపూర్ ఆక్రమణ :** సా.శ. 1675లో ఔరంగజేబు ఓ పెద్ద సైన్యాన్ని జైసింగ్ ఆధ్వర్యంలో బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షాపై పంపాడు. మొగల్ సైన్యాలు పెద్ద ఎత్తున నష్టపోయి బీజాపూర్‌ను ఆక్రమించలేకపోయాయి.. అంతట మహ్మద్ ఆజం యువరాజు నాయకత్వంలో బీజాపూర్‌పై తీవ్ర దాడిని కొనసాగించాడు. అయితే ఇతడు కూడా విఫలం చెందాడు. అంతటా ఔరంగజేబు స్వయంగా బీజాపూర్‌పై దండెత్తి సుల్తాన్ సికందర్ అలీషాను నిర్బంధించి బీజాపూర్‌ను ఆక్రమించి (1686) మొగల్ సామ్రాజ్యంలో కలిపివేశాడు.

**గోల్కొండ ఆక్రమణ క్రీ.శ 1687 :** బీజాపూర్‌పై మొగల్ సైన్యాలు దాడిచేస్తున్నప్పడే మొగల్ రాకుమారుడు మోఅజ్జం 1685లో గోల్కొండపై దాడిచేశాడు. హైదరాబాద్‌ను ఆక్రమించుకొని నగరాన్ని దోచుకోవడం జరిగింది. గోల్కొండ సుల్తాన్ అబ్దుల్ హసన్ తానీష ఓడిపోయి సందీచేసుకున్నాడు. కానీ, ఔరంగజేబు దీనికి సంతృప్తి చెందలేదు. అందుకై 1687లో ఎనిమిది నెలలపాటు గోల్కండపై ముట్టడిచేశాడు. మొగల్ సైన్యాలు విపరీతంగా నష్టపోయాయి. చివరకు ఔరంగజేబు కపటోపాయంతో తానీషా కొలువులోని అబ్దుల్ ఘని అనే విశ్వాస ఘాతకుడికి లంచం ఇచ్చి కోట తలుపులు తెరిపించాడు. ఈ యుద్ధంలో తానీషా కొలువులోని అబ్దుల్ రజాక్ లహరి అనే సేనాని అత్యంత ధైర్య సాహసాలతో శత్రువులను ఎదుర్కొన్నాడు. ఇతని ధైర్యసాహసాలు ఔరంగజేబును ఆశ్చర్యచకితుని చేశాయి. అబ్దుల్ హసన్‌ను బందించి దౌలతాబాద్ కోటలో ఖైదీగా ఉంచారు. ఈ విధంగా గోల్కండ మొగల్ సామ్రాజ్యంలో విలీనమయ్యింది.

మహారాష్ట్రులతో యుద్ధం బీజాపూర్ , గోల్కండ ఆక్రమణల తర్వాత ఔరంగజేబు తన దృష్టిని మహారాష్ట్ర రాజ్యంపై కేంద్రీకరించాడు. శివాజీ కుమారుడు శంభూజీ మహరాష్ట్ర రాజ్యానికి నాయకత్వం వహించాడు. కానీ, ఇతడు అత్యంత బలహీనుడు మరియు విషయలోలుడు. మొగలుల చేతిలో ఓడిపోయి హత్య గావించబడ్డాడు. అయితే మహారాష్ట్రులు రాజారాం మరియు తారాబాయి నాయకత్వంలో స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగించాడు. చివరకు 1707 నాటికి కోల్పోయిన ప్రాంతాలన్ని పునరాక్రమించారు.

## ఫలితాలు

1. ఔరంగజేబు దక్కన్ విధానం అత్యంత లోపభూయిష్టమైంది. మరియు అతిపెద్ద తప్పిదం. 2. దక్కన్ రాజ్యాలైన గోల్కొండ, బీజాపూర్‌లను మొగల్ సామ్రాజ్యంతో కలపడం వల్ల మహారాష్ట్రుల వల్ల ప్రమాదం కలిగింది. ఇంతకు ముందు ఆ రాజ్యాలు రక్షిత రాజ్యాలుగా పనిచేశాయి. 3. నిరంతర యుద్ధాల వల్ల రాజ్య ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి మొగల్ సామ్రాజ్య పతనానికి కారణమైంది. జె.ఎన్.సర్కార్ పేర్కొన్నట్లు "దక్కన్ విధానం ద్వారా ఔరంగజేబు లాభం పొందకపోగా వాస్తవంగా అతడు అన్నింటినీ కోల్పోయాడు".

It was in the year 1532 that Sherkhan made a submission to him after Humayun defeated him. Ironically, Sherkhanutilised this occasionally to build a vast reservoir of resources for himself. Quietly and wisely, he built a large, powerful army and strengthened his position by occupying Bengal and Bihar. Misled by Hindu Beg, Humayun delayed focusing his attention on Sher Shah. But finally, when Mohammed Shah, the ruler of Bengal, came to his rescue, Humayun marched against Sherkhan in 1537. This time, both were involved in three wars. They were the Chunar War in 1537, the Chousa War in 1539, and the Battle of Kanauz in 1540.

In the first war of Chunar, in July 1537, Humayun easily defeated Sherkhan, but Sher Shah left for Ghor, the capital of Bengal. where he not only captured Ghor but also its immense treasure. Though Humayun got even the Ghor, meanwhile, Sher Sha collected all the Afghans and, with the help of his large army, captured Chunar, Banares, Jaunpur, Kanauz, and Patna. His extended territories naturally gave a fillip to the morale of his soldiers, and Afghan rallies rallied between Delhi and Bengal so that no provisions could reach Humayun. So Humayun had to retreat, but Sherkhan finally routed the Mughal forces in a surprise attack at Chousa, near Baxar, on the bank of the Ganga (1539). The Humyun army suffered heavy losses, and Humayun himself narrowly escaped to Agra. The battle of Chausa gave a tremendous morale gift to Sherkhan, and with this, he assumed the insignia of royalty as well as the title of "Sher Shah Alam Sultan-ul-Adil."

As soon as Humayun reached Agra via Kalpi, he tried to motivate his brothers but failed. Humayun, mistrustful of Kamran and Hindal, wanted to avenge his defeat at the hands of Sher Sha himself. Kamran left for Lahore, leaving only three hundred soldiers for Humayun's help. Thus, two armies met near Bilgram, where Humayun was once again defeated by Shersha, fled to Agra, and persisted until they reached Lahore. Nasir Khan established supremacy at Delhi and Sambhal. Gwalior was conquered after almost a year. Sher Sha entered Agra on June 18, 1540 C.E., to begin the Second Afghan Rule in India.

## 3.9 Humayun in Exile, 1540–1555 C.E.

So long as Shersha Suri reigned, the Mughals dared not stage a comeback. But his sudden death in 1545, followed by those of his seven successors, heartened the disintegration of the empire, which ultimately suited or much awaited Humayun. Humayun, who was pursued by Shersha till Lahore and also refused by his brothers to give him asylum, The homeless wonderer, first in Sindh, then in Marwar, and finally in Sindh again In the midst of his misery, Akbar was born at Amarkot on November 23, 1542. It was here that Bairam Khan, who later became famous as Akbar's guardian, re-joined him.

## ఔరంగజేబు మరణం

